ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రెడిటేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికీ కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

బుధవారం 23 సెప్టెంబర్ 2026 | Wednesday 23 Septembar 2026 | హైదరాబాద్ Hyderabad
సంపుటి: 28 సంచిక: 160 | Vol.No 28 Issue No .160
పేజీలు: 12+12 | వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in





# దళితులు, గిరిజనులకు భరోసా

- ప్రభుత్వ పథకాలు.. కార్యక్రమాల్లో పెద్దపీట
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ బాధితులకు సత్వర న్యాయం
- హైలెవెల్ కమిటీ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, ఎస్సీ ఎస్టీలపై అణిచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి సమీక్షించారు. కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుతో పాటు చట్టంపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళీ నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ ఎస్సీ కమిషన్ మిగతా2లో..

## హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం..

- అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షం
- వాయుగుండం ప్రభావంతో తెలంగాణకు రెండు రోజుల వర్ష సూచన
- ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 20 జిల్లాలకు భారీ వర్ష హెచ్చరిక
- అధికారులను అప్రమత్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మిగతా2లో..

## జూరాలకు నీళ్లివ్వండి..

*కర్ణాటక సీఎంకు రేవంత్ ఫోన్*

- జూరాలకు 5 టీఎంసీల నీరు ఇవ్వాలని కోరిన రేవంత్
- నీటి విడుదలకు శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం
- బెంగళూరులో శివకుమార్‌తో మంత్రులు, ఎమ్మెల్యేల భేటీ
- విడతల వారీగా నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి
- జూరాల నీటి కోసం రైతుల ఆందోళన

హైదరాబాద్ సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి సమస్యపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. జూరాల ప్రాజెక్టుకు ఐదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌ను కోరారు. మంగళవారం ఫోన్‌లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. జిల్లాలో నెలకొన్న మిగతా2లో..

## ఏపీలో రైతుల కేరింతలు.. తెలంగాణలో రైతుల ఆక్రందనలు

### - హరీశ్ రావు



హైదరాబాద్ సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : గులాబీ చొక్కాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పొంగులేటి అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి సీతక్క తల్లిదండ్రులకు పోడు పట్టాలు ఇచ్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు గుర్తు చేశారు..విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో ప్రభుత్వం ఫెయిల్ అయిందని.. యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తి సామర్థ్యం 4 వేల మెగావాట్లకు 400 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ విజన్ తో దేశంలో ఎక్కడా లేని విధంగా యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్ ను నిర్మించారు.ప్రపంచ పటాలు పరిశీలించండి యాదాద్రికి జీ10, జీ11 మిగతా2లో..

## ఖేలో తెలంగాణ
## నిరంతర క్రీడా ఉద్యమానికి శ్రీకారం



హైదరాబాద్ సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : తెలంగాణలో క్రీడా సంస్కృతిని మరింత విస్తృతం చేయడంతో పాటు, శారీరక చైతన్యాన్ని ప్రజల దైనందిన జీవితంలో భాగం చేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణ క్రీడా శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో "ఖేలో తెలంగాణ" పేరుతో నిరంతర కార్యక్రమాలు రూపొందిస్తుంది. ఈ మేరకు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారి చేతుల మీదుగాఖేలో తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. సచివాలయంలో జరిగినఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జేయేసి రంజన్ స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి మరియు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు. నిరంతర ప్రక్రియ లాగా సాగే ఖేలో తెలంగాణ కార్యక్రమం లో భాగంగా "ఖేలో తెలంగాణ బంధన్" ద్వారా ప్రతి మిగతా2లో..

## చిన్న పిల్లల మరణాలకు సీఎం రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలి - కేటీఆర్



హైదరాబాద్ సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : అదిలాబాద్ జిల్లా రిమ్స్ హాస్పిటల్‌లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అదిలాబాద్ జిల్లా రిమ్స్ హాస్పిటల్‌లో కరెంట్ మిగతా2లో..



కావేరీ జలాల వివాదంలో

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

*- ప్రైవేటు సంస్థల రిట్ పిటిషన్ కొట్టివేత*

- కర్ణాటకకు అదనంగా 70 టీఎంసీల నీటిని కేటాయించాలంటూ సుప్రీంలో పిటిషన్
- అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో థర్డ్ పార్టీల జోక్యాన్ని అంగీకరించబోమన్న సుప్రీంకోర్టు
- పోరాడే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంటుందని వ్యాఖ్య

మిగతా2లో..

## తిరువూరులో సీడ్ యాక్సిస్ రోడ్ల తరహాలో అభివృద్ధికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన

- తిరువూరులో మధిర ప్రధాన రహదారి ఆధునికీకరణ పనులకు శ్రీకారం
- రూ. 14 కోట్ల పనులకు వర్చువల్ గా శంకుస్థాపన చేసిన చంద్రబాబు
- ప్రత్యక్షంగా భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కొలికపూడి



ఎన్టీఆర్ జిల్లా సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. తిరువూరు పట్టణంలోని మధిర ప్రధాన రహదారి ఆధునీకరణ, విస్తరణ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ మిగతా2లో..

## రిమ్స్ అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర విచారణ

- ఎలక్ట్రికల్, ఫైర్, సివిల్ స్ట్రక్చర్ సేఫ్టీ ఆడిట్‌లు నిర్వహించాలి
- రిమ్స్‌ను 950 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

మిగతా2లో..



## 2026 డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌లో ఉంటా..

- జైలుకెళ్లేందుకు సిద్ధం: షేక్ హసీనా
- ఉరిశిక్ష రాజకీయ ప్రేరేపితమని, జైలుకు వెళ్లేందుకైనా సిద్ధమని స్పష్టం
- అవామీ లీగ్ పార్టీని పునర్నిర్మించి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే లక్ష్యం
- బంగ్లాలో ఉగ్రవాదం ముప్పు తీవ్రంగా ఉందన్న మాజీ ప్రధాని
- తిరిగి వచ్చే విషయంపై ప్రభుత్వాలతో చర్చలు జరపలేదని వెల్లడి



ఢాకా సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కీలక ప్రకటన చేశారు. 2026 డిసెంబర్ నాటికి తాను తప్పకుండా స్వదేశానికి తిరిగి వెళ్తానని ఆమె స్పష్టం చేశారు. తాను ఎప్పుడు వెళతాననే దానికంటే, ఏ మిగతా2లో..

## డేట్, టైమ్ ఫిక్స్ చేసుకొని మాట్లాడుకుందాం..

### - వైసీపీకి మంత్రి నారా లోకేశ్ సవాల్

- ఎక్కడున్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరిక
- తనపై కోపం ఉంటే నేరుగా తేల్చుకోవాలని సవాల్
- డీఎస్సీ, ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై చర్చకు సిద్ధమని వెల్లడి
- 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్న లోకేశ్
- కార్యకర్తల కోసం ప్రమాద బీమా, రూ.175 కోట్ల సాయం



విజయవాడ సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏపీలోనే కాదు.. అండమాన్, ఆస్ట్రేలియాలో ఉన్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరించారు. తనపై కోపం ఉంటే నేరుగా తనతో తేల్చుకోవాలని అన్నారు. డేట్, టైమ్ ఫిక్స్ చేసుకుని మాట్లాడుకుందామని చెప్పారు. మిగతా2లో..

## నేను జగన్‌ను కలిసేది అప్పుడే..

*కూతురి పెళ్లిని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేసే ఖర్మ నాకు లేదు*

- సోషల్ మీడియాలో తనపై జరుగుతున్నది దుష్ప్రచారమేనన్న ఏపీసీసీ చీఫ్
- సోదరుడు జగన్‌ను కలిసేది కుమార్తె వివాహానికి ఆహ్వానించడానికేనని స్పష్టీకరణ
- కుమార్తె అంజలి రెడ్డి వివాహ వేడుకల తేదీలను అధికారికంగా ప్రకటించిన షర్మిల
- ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద తొలి వివాహ పత్రిక ఉంచి నివాళులు

మిగతా2లో..



## పిఠాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ

### - నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామన్న పవన్

- చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకున్న పవన్ కల్యాణ్
- కొత్తగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను పరిశీలించిన పవన్
- నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం



పిఠాపురం సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుతో పాటు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రూ. 1,500 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి, సంక్షేమ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని శ్రీ మిగతా2లో..

## పిఠాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ

సీతారామస్వామి వారిని దర్శించుకుని, ఏకాదశి వ్రతాచరణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధికి కేటాయించిన రూ.90 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం యు.కొత్తపల్లి మండలంలో రూ.9.59 కోట్లతో పునరుద్ధరించిన నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించి, 52 ఆవాసాలలోని సుమారు 97 వేల మంది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. కొండెవారంలో ఇంటింటి కుళాయి కనెక్షన్లను స్వయంగా పరిశీలించారు. ఆర్‌ఆర్ బీహెచ్‌ఆర్ మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్, స్వయం సహాయక సంఘాలకు రూ.120 కోట్ల రుణాల చెక్కులు, లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ ఇళ్ల పట్టాలు, మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, పదో తరగతి ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. పిఠాపురం పట్టణంలో శాశ్వత డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం, రూ.225 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, రూ.34 కోట్లతో దేవాలయాల పునరుద్ధరణ, రూ.323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులు పవన్ కల్యాణ్‌కు నాగలిని కానుకగా ఇచ్చి తమ కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్న పిల్లల మరణాలకు సీఎం రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలి - కేటీఆర్

షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ దుర్ఘటనలో ఇంకా 23 మంది పసిపిల్లలు గాయపడిన నేపథ్యంలో వెంటనే మెరుగైన చికిత్స అందించి వారి ప్రాణాలు కాపాడాలన్నారు. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్లే ఇంత పెద్ద ప్రమాదం జరిగి, అభంశుభం తెలియని పిల్లలు అన్యాయంగా బలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ప్రభుత్వ వైద్య రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేసిన సీఎం రేవంత్ రెడ్డే ఈ సంఘటనకు పూర్తి బాధ్యత వహించాలన్నారు. రిమ్స్ హాస్పిటల్‌లో నెలకొన్న దుస్థితులపై అనేకసార్లు బీఆర్ఎస్ జిల్లా నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించినా మొద్దునిద్ర పోయిన రేవంత్ సర్కారులో కనీస చలనం కనిపించలేదు. అత్యంత పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన పిల్లల వార్డులో ప్రభుత్వ పర్యవేక్షణ పూర్తిగా లోపించడం, కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందన్నారు. ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ దవాఖానల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను నిపుణులతో తనిఖీ చేయించి ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రేవంత్ సర్కారు చేతకానితనం వల్ల తమ పసిపిల్లలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కావేరీ జలాల వివాదంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న కావేరీ నదీ జలాల వివాదంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన ఉత్తర్వులను వెలువరించింది. కర్ణాటక రాష్ట్రానికి అదనంగా 70 టీఎంసీల నీటిని కేటాయించాలంటూ ఒక ప్రైవేటు సంస్థ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం... దానిని తీవ్రంగా పరిగణిస్తూ కొట్టివేసింది. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో ఏ విధమైన థర్డ్ పార్టీలు లేదా ప్రైవేటు సొసైటీలు, వ్యక్తులు జోక్యం చేసుకోవడాన్ని అంగీకరించబోమని స్పష్టం చేసింది. కేవలం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకే మాట్లాడే, పోరాడే హక్కు ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇటువంటి థర్డ్ పార్టీ పిటిషన్లను విచారిస్తూ పోతే వివాదాలు ఎప్పటికీ ముగియవని అభిప్రాయపడింది. తమిళనాడుకు 15 రోజుల పాటు ప్రతిరోజూ 3,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరీ నదీజలాల నిర్వహణ అథారిటీ జులై 28న కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. మరోవైపు, కర్ణాటకలో కరవు పరిస్థితుల కారణంగా ఈ నీటి విడుదలను వ్యతిరేకిస్తూ అక్కడి రైతులు, కన్నడ సంఘాలు నిరసనలు కొనసాగిస్తున్నాయి. ఇంకోవైపు, ఈ వ్యవహారంలో తమిళనాడుకు చెందిన విజయ్ సర్కార్ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## తిరువూరులో సీడ్ యాక్సిస్ రోడ్ల తరహాలో అభివృద్ధికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన

విధానంలో శంకుస్థాపన చేశారు. ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే 'హైబ్రిడ్ యాన్యుటీ మోడల్' విధానంలో రూ.14 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. సచివాలయం నుంచి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయగా, స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు మధిర రోడ్డు వద్ద ప్రత్యక్షంగా భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ... హైదరాబాద్‌లోని ప్రపంచ స్థాయి ఐఎస్‌బీ రోడ్డు, రాజధాని అమరావతిలోని సీడ్ యాక్సిస్ రోడ్ల నమూనాలో తిరువూరు మధిర రహదారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ రూ.14 కోట్ల ప్రాజెక్టు పూర్తయితే తిరువూరు పట్టణ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని... ప్రయాణికులు, స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి స్వయంగా డప్పు కొట్టి, నృత్యం చేస్తూ కూటమి నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఏ. కుమార్, మున్సిపల్ కమిషనర్ కె. మనోజ్, టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రిమ్స్ అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర విచారణ

ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) ఆస్పత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగంలో సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాద ఘటనపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం రిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన మంత్రి, అగ్నిప్రమాదం జరిగిన నవజాత శిశు వార్డును పరిశీలించారు. ప్రమాద సమయంలో చేపట్టిన సహాయక చర్యలు, చిన్నారుల ప్రస్తుత వైద్య పరిస్థితి, చికిత్స అందుతున్న విధానం, తీసుకున్న తక్షణ చర్యలపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా, రిమ్స్ అధికారులు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిమ్స్ డైరెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, రిమ్స్ వైద్యులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, సోమవారం రాత్రి సుమారు 11.40 గంటల సమయంలో రిమ్స్‌లోని నవజాత శిశు వార్డులో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. ప్రాథమిక విచారణలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఏసీ యూనిట్‌లో మంటలు చెలరేగి, ఏసీకి సంబంధించిన ప్లాస్టిక్ భాగాలు కాలిపోవడంతో దట్టమైన పొగ వ్యాపించినట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. అయితే ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు, భద్రతా ప్రమాణాల అమలులో ఏమైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలపై సమగ్ర విచారణ అనంతరం పూర్తి స్పష్టత వస్తుందని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే రిమ్స్ సిబ్బంది, జిల్లా యంత్రాంగం, అగ్నిమాపక, పోలీసు శాఖలు సమన్వయంతో స్పందించి, చికిత్స పొందుతున్న నవజాత శిశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తక్షణ చర్యలు చేపట్టాయని మంత్రి తెలిపారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి, ప్రభావిత చిన్నారులకు అత్యవసర వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ముగ్గురు నవజాత శిశువులు మృతి చెందడం బాధాకరమని మంత్రి తెలిపారు. ప్రభావిత చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అవసరమైన చోట స్థానిక ప్రైవేట్ ఆస్పత్రుల సహకారాన్ని కూడా తీసుకున్నట్లు వెల్లడించారు. రిమ్స్‌లో మాతా, శిశు సంరక్షణ సేవలను మరింత బలోపేతం చేసేందుకు 150 పడకల మదర్ అండ్ చైల్డ్ హెల్త్ భవనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. దీనివల్ల ప్రసూతి సేవలు, తల్లుల సంరక్షణ, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అదనపు సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ప్రస్తుతం రిమ్స్‌లో సుమారు 800 పడకలు ఉన్నాయని, అదనంగా 150 పడకల ఎం సి ఎచ్ భవనం ఏర్పాటు చేయడం ద్వారా రిమ్స్‌ను సుమారు 950 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రిమ్స్‌లో పలు కొత్త విభాగాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. థలసేమియా, సికిల్‌సెల్ అనీమియా, హిమోఫీలియా వంటి వ్యాధులకు మెరుగైన వైద్యం అందించేందుకు హెమటాలజీ విభాగం, రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవల కోసం ఎమర్జెన్సీ విభాగం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రిమ్స్‌లో పీజీ వైద్య విద్యార్థుల సంఖ్య, ఓపీ, ఐపీ సేవలను పెంచడంతో పాటు పీడియాట్రిక్స్, గైనకాలజీ, రేడియాలజీ తదితర విభాగాల్లో పీజీ సీట్ల పెంపునకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర విచారణ కోసం నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, భద్రతా లోపాలు, నిర్వహణలో లోపాలు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలను కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు. రిమ్స్‌లో కింది మూడు కీలక సేఫ్టీ ఆడిట్‌లను నిర్వహించాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆడిట్, ఫైర్ సేఫ్టీ ఆడిట్, సివిల్ స్ట్రక్చర్ సేఫ్టీ ఆడిట్ నిపుణుల కమిటీ నివేదిక, సేఫ్టీ ఆడిట్‌ల ఆధారంగా రిమ్స్‌లో అవసరమైన మరమ్మతులు, అదనపు మౌలిక వసతులు, పునరుద్ధరణ పనులు, కొత్త భవనాల నిర్మాణం, అదనపు సిబ్బంది నియామకం తదితర అంశాలపై సమగ్ర అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పిస్తామని మంత్రి తెలిపారు. రిమ్స్‌లో మెయింటెనెన్స్, మానిటరింగ్, భద్రతా ప్రమాణాల అమలులో ఏమైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలను అన్ని కోణాల్లో పరిశీలిస్తామని చెప్పారు. విచారణలో ఎవరి నిర్లక్ష్యం లేదా బాధ్యతారాహిత్యం బయటపడినా, నిబంధనల ప్రకారం తగిన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రిమ్స్‌లో మౌలిక వసతులను బలోపేతం చేయడం, అవసరమైన మానవ వనరులను సమకూర్చడం, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆస్పత్రిలో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చాంగ్తూ, డీఎంఏ వాణి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో మంద మకరంద్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో సాధన, వైద్యులు, అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డేట్, టైమ్ ఫిక్స్ చేసుకొని మాట్లాడుకుందాం..

డీఎస్సీతో పాటు ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై కూడా చర్చిద్దామని సవాల్ చేశారు.

**చంద్రబాబుపై ఒక్క కేసైనా నిరూపించారా?**

తమది నీతి, నిజాయతీలతో బతికిన కుటుంబమని లోకేశ్ అన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు జైలులో పెట్టారని చెప్పారు. ఆయనపై పెట్టిన ఒక్క కేసు కూడా నిలబడలేదని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదని, ఇప్పుడు ఎందుకు భయపడతామని ప్రశ్నించారు. జగన్‌పై విమర్శలు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

**డీఎస్సీపై వైసీపీ 300 కేసులు**

ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ప్రకటించలేదని, ఒక్క జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని లోకేశ్ విమర్శించారు. బాబు తొలి సంతకం డీఎస్సీపైనే చేశారని తెలిపారు. దాన్ని ముందుకు సాగనీయకుండా వైసీపీ నాయకులు 300 కేసులు వేశారని చెప్పారు. 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని పేర్కొన్నారు. వారికి అమరావతిలో అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని అన్నారు.

**జగన్‌పై లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు**

అబద్ధానికి ప్యాంటు, షర్టు వేస్తే వచ్చే రూపమే జగన్ అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు. నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం ఆయనకు ఉందంటూ విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు వచ్చి డీఎస్సీలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని చెప్పారు.

**టీడీపీకి సేవే లక్ష్యం**

టీడీపీలో తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి వంటి అనుబంధ విభాగాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తమ నాయకత్వ లక్ష్యమని చెప్పారు. పరిటాల శ్రీరామ్ లాంటి యువ నాయకత్వం పార్టీలో ఉందన్నారు. వైసీపీ నాయకత్వానికి, టీడీపీ నాయకత్వానికి తేడాను ప్రజలు గమనించాలని కోరారు. ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణతోనే పార్టీ ముందుకు సాగుతోందన్నారు.

**పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం**

కార్యకర్తే అధినేత నినాదాన్ని ఆచరణలో అమలు చేస్తున్నామని లోకేశ్ చెప్పారు. కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు మరువరని అన్నారు. కార్యకర్తల కోసం ప్రమాద బీమా తీసుకొచ్చామని తెలిపారు. రూ.175 కోట్లు కార్యకర్తలకు అందించి ఆదుకున్నామని చెప్పారు. కార్యకర్తల ఆరోగ్యాన్ని చూసుకునే బాధ్యత తనదేనని పేర్కొన్నారు.

**పనిచేస్తే పదవులు వస్తాయి**

పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తిస్తామని లోకేశ్ తెలిపారు. కార్యకర్తలు తాము చేస్తున్న కార్యక్రమాలను మై టీడీపీ యాప్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. ప్రజల చుట్టూ తిరిగితే పదవులు వెదుక్కుంటూ వస్తాయని అన్నారు. పనిచేయకుండా పదవులు రావాలంటే కుదరదని స్పష్టం చేశారు. పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

**అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం**

కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ వెళ్తోందని లోకేశ్ చెప్పారు. అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం అందజేస్తామని తెలిపారు. ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి నిధులు కేటాయిస్తామని అన్నారు. రాప్తాడు ప్రాంతానికి పరిశ్రమలు, ఉద్యోగాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. పెట్టుబడులు తీసుకురావడంలో స్థానిక నాయకత్వానికి కూడా బాధ్యత ఉందని చెప్పారు.

**అనంతపురంలో సేవాభావం**

అనంతపురం జిల్లాలో సేవాభావం ఉందని లోకేశ్ అన్నారు. లేపాక్షి, నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం, ప్రశాంతి నిలయం ఉన్న నేలగా అనంతపురాన్ని ప్రస్తావించారు. ఆర్‌డీటీ దశాబ్దాలుగా ప్రజలకు సేవలు అందిస్తోందన్నారు. సేవ చేయాలనే భావన తమలో ఉందని చెప్పారు. అందుకే ఎన్టీఆర్ అనంతపురం జిల్లాను సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు.

**పరిటాల కుటుంబంతో అనుబంధం**

పరిటాల కుటుంబంతో తమ కుటుంబానికి దశాబ్దాల అనుబంధం ఉందని లోకేశ్ తెలిపారు. అన్యాయం జరిగిన చోట ఎదురొడ్డి నిలబడటం ఇరు కుటుంబాల ధ్యేయమని చెప్పారు. భూస్వాములతో పోరాడి నిరుపేదలకు భూమి పంచారని పరిటాల శ్రీరాములయ్యను గుర్తుచేశారు. పరిటాల రవీంద్ర ఫ్యాక్షన్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారని అన్నారు. ఉమ్మడి అనంతపురంలో పలువురు కార్యకర్తలను కోల్పోయామని తెలిపారు.

**రాప్తాడులో కార్యకర్తలకు అండగా**

2019 నుంచి 2024 వరకు రాప్తాడులో టీడీపీ కేడర్‌ను ఇబ్బంది పెట్టారని లోకేశ్ ఆరోపించారు. తప్పుడు కేసులు బనాయించారని చెప్పారు. తనపై 23 కేసులు పెట్టారని తెలిపారు. పార్టీ కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులను తొలగించే బాధ్యత తనదేనన్నారు. ఇప్పటికే 80 శాతం తప్పుడు కేసులు తొలగించామని చెప్పారు.

# దళితులు, గిరిజనులకు భరోసా

డైరెక్టర్ సునీల్ బాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రమంగా అయిదేండ్లలో ఎస్సీ ఎస్టీలపై అట్రాసిటీ కేసులు తగ్గుముఖం పట్టాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని నివేదించారు. అక్కడ పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరముందని తెలిపారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీల మీటింగ్‌లు క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం కింద బాధితులకు చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలన్నారు. అట్రాసిటీ ఘటనల్లో బాధితుల పట్ల ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించాలని, వారికి సకాలంలో నష్టపరిహారం, సహాయం, పునరావాసం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఇటీవల షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడలో నర్సుపై హత్యాచారం కేసులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించి, బాధిత కుటుబాలకు సత్వర న్యాయం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంలో వారికి తగినంత ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటినుంచో సొంత బిడ్డల్లా ఆదరించిందని, అందుకే పల్లెపల్లెనా ఇప్పటికీ ఇందిరమ్మను తలుచుకుంటున్నారని చెప్పారు. పేదలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు పట్టాలు అందించిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీదని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ జనాభా దాదాపు 16 శాతం ఉంటే.. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో 31 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీలే ఉన్నారన్నారు. ఎస్టీల జనాభా 10 శాతం ఉంటే, వారికి 17 శాతం ఇండ్లను మంజూరు చేశామని వివరించారు. రాష్ట్రంలోని 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల దళితులు, గిరిజనులు, ఆదివాసీలు సహా పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనం అందుతోందన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందన్నారు. చదువు ఒక్కటే జీవితాలను మారుస్తుందని.. విద్యతోనే సమాజంలో అసమానతలకు, అణిచివేత రుగ్మతలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పిల్లలను చదువుతో పాటు క్రీడలవైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం మీది. మీ సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి: X @SCRailwayindia
ద.మ. రైల్వే టెండర్ నోటీసుల వివరాలకు
వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in

**టెండర్ నోటీసు నెం.: 14-సి.డబ్ల్యూ.ఎం.ఎల్.జి.డి.ఎస్.-ఇ.టి.-2026-27, తేది: 17-09-2026**

PUB/664

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి తరపున పనిచేస్తూ, లాలాగూడ ప్రధాన వర్క్‌షాప్ మేనేజర్ కింది టెండర్ నెం. 14-సి.డబ్ల్యూ.ఎం.ఎల్.జి.డి.ఎస్.-ఇ.టి.-2026-27కు సంబంధించి ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండర్ ముగింపు తేది 09-10-2026 ఉదయం 11:00 గంటలు. టెండర్ ముగింపు తేది మరియు సమయం వరకు బిడ్డర్లు తమ అసలు / సవరించిన బిడ్లను మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. అందిన అటువంటి మాన్యువల్ ఆఫర్లను పరిగణనలోకి తీసుకోరు. టెండర్ పత్రాల ఖరీదు మరియు ఎర్నెస్ట్ మనీకి సంబంధించిన చెల్లింపులను ఐ.ఆర్.ఇ.పి.ఎస్. పోర్టల్‌లో అందుబాటులో ఉన్న **నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మొదలైన ఆన్‌లైన్ చెల్లింపు విధానాల** ద్వారా మాత్రమే కాంట్రాక్టర్లు చేయవచ్చు. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రసీదులు, ఎఫ్.డి.ఆర్. మొదలైన మాన్యువల్ చెల్లింపులు అనుమతించబడవు.

**క్ర.సం.:** 1
**టెండర్ నంబర్:** 14-సి.డబ్ల్యూ.ఎం.ఎల్.జి.డి.ఎస్.-ఇ.టి.-2026-27, **తేది:** 17-09-2026
**పని పేరు మరియు ప్రదేశం:** తెలంగాణ పి.సి.బి. ప్రమాణాల ప్రకారం గాలి, నీరు మరియు శబ్ద కాలుష్య స్థాయిల పర్యవేక్షణ, వార్షిక ఆడిట్ నివేదిక సమర్పణతో సహా, లాలాగూడ క్యారేజ్ వర్క్‌షాప్ మరియు సికింద్రాబాద్ లూబ్ ఆయిల్ ఫిల్టర్ ప్లాంట్ వద్ద.
**సుమారు విలువ (రూ.పై.):** 6,95,728.00 పై. (ఆరు లక్షల తొంభై ఐదు వేల ఏడు వందల ఇరవై ఎనిమిది మాత్రమే).
**ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ.):** 13,900.00 (పదమూడు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే).
**పూర్తి కాలవ్యవధి:** 24 నెలలు.
**ముగింపు తేది:** 09-10-2026 11:00 గంటలు.

**1. వెబ్‌సైట్ వివరాలు:** www.ireps.gov.in

**2. టెండర్ పూర్తి వివరాలు చూడగల నోటీసు బోర్డు ప్రదేశం:** ప్రధాన వర్క్‌షాప్ మేనేజర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్ - 500017.

పూర్తి టెండర్ నిబంధనలు / వివరాలు (టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి), టెండర్ పత్రాలు మరియు సవరణలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in/ ను సందర్శించండి.

**ప్రధాన వర్క్‌షాప్ మేనేజర్, సి.డబ్ల్యూ.ఎస్., A770 లాలాగూడ, సికింద్రాబాద్.**

**మరిన్ని టెండర్ నిబంధనలు / వివరాలు మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in**

## జూరాలకు నీళ్లివ్వండి..

వర్షాభావ పరిస్థితులను ఆయనకు వివరించారు. జూరాల నుంచి సాగునీరు అందక ఇప్పటికే సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని తెలిపారు. రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఐదు టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీహరి, ఎమ్మెల్యే లు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మేఘా రెడ్డి, జి. మధుసూ దన్‌రెడ్డి మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిశారు. కర్ణాటక సీఎంతో చర్చించాల్సిన అంశాలపై వారితో మాట్లాడారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు బెంగళూరుకు బయలుదేరారు. మంగళవారం రాత్రి 8 గంటలకు శివకుమార్‌తో భేటీ కానున్నారు. జూరాలకు నీరు ఇచ్చేందుకు సానుకూలంగా స్పందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పనున్నారు. ఐదు టీఎంసీల నీటిని ఒకేసారి కాకుండా విడతల వారీగా విడుదల చేయాలని కోరనున్నారు. జూరాలకు సాగునీరు విడుదల చేయాలని కోరుతూ రైతులు ఇప్పటికే ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలకు బీఆర్ఎస్ మద్దతు ప్రకటించింది. బీజేపీ కూడా ఈ అంశంపై స్పందించింది. దీంతో జూరాల నీటి వ్యవహారం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.

## హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం..

మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రానున్న రెండు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, మల్కాజిగిరి, బోయిన్‌పల్లి, అంబర్‌పేట, కోఠి, లక్డీకాపూల్ వంటి అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై వర్షపు నీరు భారీగా చేరడంతో పలుచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా షేక్‌పేట పరిసర ప్రాంతాల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బంది లు పడ్డారు. వాయుగుండం ప్రభావంతో మంగళ, బుధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం సహా ఎనిమిది జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేయగా, మరో 20 జిల్లాలకు భారీ వర్ష సూచన జారీ చేసింది.

# నేను జగన్‌ను కలిసేది అప్పుడే..

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన సోదరుడు, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో తాను రహస్యంగా సమావేశం అవుతున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారమని, అవి కేవలం కట్టుకథలని కొట్టిపారేశారు. తన కుమార్తె వివాహాన్ని అడ్డుపెట్టుకుని తెర వెనుక రాజకీయాలు చేసుకునే ఖర్మ వైఎస్సార్ బిడ్డగా తనకు లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. కొద్దిరోజులుగా తాను జగన్‌ను కలవబోతున్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు షర్మిల తెలిపారు. తన కుమారుడు రాజారెడ్డి వివాహానికి ఆహ్వానించేందుకు వెళ్లినప్పుడే తాను చివరిసారిగా జగన్‌ను కలిశానని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ కలిస్తే, అది కేవలం తన కుమార్తె అంజిలి రెడ్డి వివాహ మహోత్సవానికి ఆహ్వాన పత్రికను అందించడానికి మాత్రమేనని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీల అధినేతలను ఆహ్వానించినట్లే జగన్‌ను కూడా పిలుస్తానని, ఇందులో వింతేమీ లేదని అన్నారు. "నేను ఎవరినో కలిసినట్లు, ఎక్కడో చేరిపోతున్నట్లు సోషల్ మీడియాలో అల్లుతున్నవి కట్టుకథలు మాత్రమే. ఈ విశ్లేషణలు పూర్తిగా నిరాధారం. శుభకార్యానికి, రాజకీయానికి ముడిపెట్టి నా విశ్వసనీయతను దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదు" అని షర్మిల హెచ్చరించారు.

**వివాహ వేడుకల వివరాలు**

ఈ సందర్భంగా షర్మిల తన కుమార్తె వివాహ వేడుకల వివరాలను అధికారికంగా ప్రకటించారు. తన కుమార్తె వైఎస్ అంజిలి రెడ్డి, సోమల రఘురామ్ రెడ్డిల నిశ్చితార్థం ఈ నెల 24న, వివాహం నవంబర్ 25న, రిసెప్షన్ డిసెంబర్ 5న జరుగుతాయని వెల్లడించారు. ఈ శుభవార్తను తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఘాట్ వద్ద పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. కుటుంబ సభ్యులు, కాబోయే వియ్యంకుల సమక్షంలో ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద తొలి వివాహ పత్రికను ఉంచి, ఆయన ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు. తన తండ్రి దీవెనలు బిడ్డల జీవితాలకు కొండంత అండ అని షర్మిల పేర్కొన్నారు. కాబోయే నవదంపతులను తెలుగు ప్రజలందరూ హృదయపూర్వకంగా ఆశీర్వదించాలని ఆమె కోరారు.

# ఖేలో తెలంగాణ నిరంతర క్రీడా ఉద్యమానికి శ్రీకారం

ఒక్కరూ ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం రోజుకు కనీసం 30 నిమిషాలు కేటాయించేలా ప్రజలను ప్రోత్సహించనున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తమకు అనువైన శారీరక వ్యాయామాన్ని అలవాటుగా మార్చుకునేలా ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దనున్నారు.

**9+9+9 ఫిట్‌నెస్ ఛాలెంజ్**

"ఖేలో తెలంగాణ బంధన్"లో భాగంగా 9+9+9 ఫిట్‌నెస్ ఛాలెంజ్ ను నిర్వహించనున్నారు. వాకింగ్, జాగింగ్, యోగా తదితర కార్యకలాపాల్లో పాల్గొంటూ, వాటికి సంబంధించిన27 సెకండ్ల వీడియోను తమ సోషల్ మీడియా వేదికల్లో పోస్ట్ చేసి, 9 మంది తమ మిత్రులను ట్యాగ్ చేస్తూ,మరో 9 మందిని ఈ ఛాలెంజ్‌కు ఆహ్వానించే విధంగా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు. ఒకరి నుంచి మరొకరికి ఈ ఫిట్‌నెస్ సందేశం విస్తరించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు.

**లీగ్‌ల ద్వారా క్రీడా సంస్కృతికి ప్రోత్సాహం**

"ఖేలో తెలంగాణ"ను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా నిరంతర క్రీడా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లేలా వివిధ క్రీడాంశాల్లో లీగ్ పోటీలను ప్రోత్సహించనున్నారు. పాఠశాల స్థాయి నుంచి అన్ని వయస్సుల వారికి క్రీడల్లో పాల్గొనే అవకాశాలను పెంచుతూ, వివిధ క్రీడాంశాలపై అవగాహన, ఆసక్తి మరియు ప్రేక్షకాదరణను విస్తరించడమే ఈ లీగ్‌ల ప్రధాన ఉద్దేశం. రెజ్లింగ్,బాక్సింగ్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్ జూడో బాస్కెట్‌బాల్ అథ్లెటిక్స్ ఫుట్ బాల్ సైక్లింగ్ యోగాసన తోపాటు మరికొన్ని క్రీడాంశాల్లో ఈ పోటీలను నిర్వహించాలని స్పోర్ట్స్ అథారిటీ భావిస్తుంది

**ఒక నిరంతర కార్యక్రమంలా...**

"ఖేలో తెలంగాణ" ద్వారా ఫిట్‌నెస్‌ను ప్రజల జీవనశైలిలో భాగం చేయడం, క్రీడలను ప్రజలందరికీ చేరువ చేయడం, క్రీడా ప్రతిభకు వేదికలు కల్పించడం, తెలంగాణలో బలమైన క్రీడా సంస్కృతిని నిర్మించడం లక్ష్యంగా దశలవారీగా నిరంతరంకార్యక్రమాలు జరిగేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క్రీడాభిమానులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువత, విద్యాసంస్థలు, క్రీడా సంఘాలు, ఫిట్‌నెస్ ప్రేమికులు, యావత్తు తెలంగాణ క్రీడా సమాజం భాగస్వాములు కావాలని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి క్రీడా సలహాదారులు జితేందర్ రెడ్డి క్రీడల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శ్రీ జయష్ రంజన్ స్పోర్ట్స్ ఎండి సోనీ బాలాదేవిలు విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో రైతుల కేరింతలు.. తెలంగాణలో రైతుల ఆక్రందనలు

క్వాలిటీ కోల్ కావాలి. కానీ జీ13,జీ14 క్వాలిటీ కోల్ వాడుతున్నారు. బొగ్గు వాడకంలో నాణ్యతా లోపం ఉంది. కొత్తగూడెంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగింది. భద్రాద్రిలో 540 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగింది. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉంటే ఈ రోజు బొగ్గు కొరత ఎందుకు ఏర్పడుతుంది. ఈ నిల్వలు ఎక్కడ అని ప్రశ్నించేందుకు నేను క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళితే పోలీసులు అడ్డుకున్నారని మండిపడ్డారు.కొత్త చట్టాలను పరిశీలించండి రాష్ట్ర విభజన సందర్భంగా 1600 మెగావాట్ల విద్యుత్ ఎన్.టి.పి.సి ద్వారా ఇస్తామని చెప్పారు. మేము తొలివిడతగా ఎన్టీపీసీ 800 మెగావాట్ల కేంద్రాన్ని స్థాపించేలా చర్యలు తీసుకుని పవర్ తీసుకున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వద్దు అని ఎందుకు ఖర్చు లేని పనికి ఎందుకు నో చెబుతోంది. మన దగ్గర తయారు అయ్యే సింగరేణి ఉత్పత్తి విద్యుత్ వద్దు అని రాజస్థాన్ ప్రభుత్వంతో పీపీఏ కుదుర్చుకున్నారు. రాజస్థాన్‌కు కరెంటు ఇవ్వాల్సిన అవసరం ఏముంది..? అని ప్రశ్నించారు.

## 2026 డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌లో ఉంటా..

విధంగా వెళతాననేదే అత్యంత ప్రధానమని ఆమె వ్యాఖ్యానించారు. ఒక ఆంగ్ల వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో హసీనా ఈ విషయాలను వెల్లడించారు. తన పునరాగమనం శాంతియుత మార్గంలో, చట్టబద్ధంగానే ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. 2025 నవంబర్‌లో బంగ్లాదేశ్ ట్రిబ్యునల్ తనకు మరణశిక్ష విధించడాన్ని హసీనా తీవ్రంగా ఖండించారు. అది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, అన్యాయమైన తీర్పు అని ఆమె ఆరోపించారు. తన నిష్క్రమణ అనంతరం కొలువుదీరిన ప్రస్తుత ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా, తనపై జరుగుతున్న విచారణను ఒక ప్రహసనంగా ఆమె అభివర్ణించారు. తన రాజకీయ పోరాటంలో భాగంగా జైలుకు వెళ్లేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా ఆమె తేల్చిచెప్పారు. ప్రస్తుతం రాజకీయ కార్యకలాపాలపై నిషేధం ఎదుర్కొంటున్న తన 'అవామీ లీగ్' పార్టీని పునర్నిర్మించడం, పార్టీ శ్రేణులతో సంబంధాలను తిరిగి బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తానని హసీనా వివరించారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద, తీవ్రవాద శక్తుల నుంచి ముప్పు పొంచి ఉందని, ఇది కేవలం ఆ దేశ అంతర్గత సమస్య మాత్రమే కాదని, ఒక తీవ్రమైన ప్రాంతీయ ముప్పు అని ఆమె హెచ్చరించారు. అయితే, తన పునరాగమన ప్రణాళికలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా ఖరారు కాలేదని ఆమె వెల్లడించారు. ఈ విషయంపై బంగ్లాదేశ్ లేదా భారత ప్రభుత్వాలతో తాను ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక లేదా అనధికారిక చర్చలు జరపలేదని హసీనా స్పష్టం చేశారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# ఇమేజ్ దిగజార్చుకుంటున్న రాహుల్...

ఇండియా కూటమి పార్టీల నుంచే పూర్తిస్థాయిలో ప్రధానమంత్రి అభ్యర్థిగా ఆమోదం పొందలేక తంటాలు పడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తన చేష్టల ద్వారా ఇమేజ్‌ను మరింత దిగజార్చుకుంటున్నారు. మధ్యప్రదేశ్‌లో ఛాత్రోంకి గూంజ్ పేరుతో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు తావిచ్చింది.లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్లోని ఇండోర్‌లో నిర్వహించిన ఛాత్రోన్ కీ గూంజ్ యువజన సదస్సులో పాల్గొనడం రాజకీయంగా తీవ్ర దుమారానికి దారితీసింది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీతో పాటు పాల్గొన్న స్టాండప్ కమెడియన్ పుల్కిత్ మాని , ప్రధాని నరేంద్ర మోదీ విదేశాంగ విధానాలు, ఆయన మాట్లాడే శైలిని అనుకరిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యంగ్య ప్రదర్శనలో ప్రధాని మోదీ దివంగత తల్లిని ఉద్దేశించి చేసిన కొన్ని వ్యాఖ్యల పట్ల రాహుల్ గాంధీ స్టేజ్‌పైనే బిగ్గరగా నవ్వుతూ కనిపించడం వివాదానికి అసలు కారణమైంది.ఈ ఘటనపై భారతీయ జనతా పార్టీ తీవ్రస్థాయిలో మండిపడింది. రాజకీయాల్లోకి తల్లులను లాగడం, వయోవృద్ధులైన మహిళలను కించపరిచేలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ దిగజారిన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని బీజేపీ నేతలు విమర్శించారు. కేంద్రమంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పందిస్తూ.. ప్రధాని మోదీ తల్లిపై పరోక్షంగా జోకులు పేలుస్తుంటే రాహుల్ గాంధీ బాధ్యతారహితంగా నవ్వడం ఆయన నైతిక దివాలాకోరుతనానికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు ప్రధాని మోదీ వృద్ధులను గౌరవిస్తూ సంప్రదాయాలను పాటిస్తుంటే, మరోవైపు రాహుల్ గాంధీ మాత్రం అటువంటి అగౌరవాన్ని ప్రోత్సహిస్తున్నారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దేశంలో కుటుంబ రాజకీయాలు, వ్యక్తిగత దూషణలు సాధారణమైపోతున్నాయనే విమర్శల మధ్య, ఈ ఉదంతం మరోసారి అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధాన్ని తారాస్థాయికి చేర్చింది. రాజకీయ విమర్శలు సిద్ధాంతపరంగా ఉండాలి కానీ, ఒక వ్యక్తి కుటుంబ సభ్యులను, ముఖ్యంగా దివంగత తల్లులను లక్ష్యంగా చేసుకుని అగౌరవపరచడం భారతీయ సంస్కృతికి విరుద్ధమని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ తరహా ధోరణి ప్రజాస్వామ్య విలువలను దిగజార్చేలా ఉందని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం క్షమాపణ చెప్పాలని సోషల్ మీడియాలో డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి ఓ స్టాండప్ కమెడియన్‌తో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోదీని, చనిపోయిన ఆయన మాతృమూర్తిని అలాగే వృద్ధులను కించపరిచేలా ఒక వివాదాస్పద స్కిట్‌ను ఆయన ప్రోత్సహించడం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. మిలియన్ల మంది ఈ వీడియోను వీక్షించారు. అది గొప్పగాకాంగ్రెస్ చెప్పుకుంటోంది. కానీ ఒక ప్రధానమంత్రి పదవిని ఆశిస్తున్న జాతీయ స్థాయి నాయకుడు ఈ స్థాయికి దిగజారి ప్రవర్తించడం మాత్రం ప్రజల మనసుల్లో ముద్రపడిపోతుంది.కాంగ్రెస్ శ్రేణులు దీన్ని ఏదో మాస్ అప్పీల్‌గా భావించి రాహుల్ గాంధీని తెగ పొగిడేస్తున్నారు. కానీ, రాజకీయం కోణంలో ఇది పూర్తిగా నిస్సిగ్గుగా సాగే దిగజారుడు ప్రవర్తనే అవుతుంది. ప్రత్యర్థి పార్టీ విధానాలను, పరిపాలనను సైద్ధాంతికంగా లేదా ప్రజా సమస్యల ఆధారంగా ఎండగట్టాల్సింది పోయి, వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ విలువలను పూర్తిగా దిగజార్చడమే. కేవలం చప్పట్లు, ఈలల కోసం దేశ అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిని, కుటుంబ నేపథ్యాన్ని కించపరిచేలా వ్యవహరించడం రాహుల్ రాజకీయ పరిణతిలేమికి అద్దం పడుతోంది. ఈ చౌకబారు ప్రచారం స్వల్పకాలికంగా సోషల్ మీడియాలో హడావుడి చేసినప్పటికీ, దీర్ఘకాలంలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.ప్రతిపక్షాలు చేసే ఇలాంటి వ్యక్తిగత విమర్శలను, దూషణలను భారతీయ జనతా పార్టీ రాజకీయంగా ఎంత సమర్థంగా తనకు అనుకూలంగా మలుచుకుంటుందో గతం అనేకసార్లు నిరూపించింది. తమ అగ్రనేతను, ఆయన కుటుంబాన్ని కించపరిచిన ప్రతి అంశాన్ని బీజేపీ నాయకులు అత్యంత చురుకుగా, వ్యూహాత్మకంగా ప్రజల్లోకి తీసుకెళ్లి భావోద్వేగాలను రగిలిస్తారు. సామాన్యులు, ముఖ్యంగా సంప్రదాయ విలువలకు కట్టుబడే ఓటర్లు ఇలాంటి అగౌరవకరమైన రాజకీయాలను అసహ్యించుకుంటారు. దీన్ని ఆయుధంగా మలచుకునేషావో, కమలనాథులు కాంగ్రెస్ పార్టీ నైతిక దిగజారుడుతనాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి రాజకీయంగా భారీ లబ్ది పొందుతారనడంలో ఏమాత్రం సందేహం లేదు.దేశ ప్రధాని పదవికి పోటీ పడుతున్న రాహుల్ గాంధీ బాధ్యతారహితమైన వైఖరి వల్ల ఆయన ఖాతాలో మరోసారి భారీగా మైనస్ మార్కులు పడినట్లయింది. సమస్యలపై పోరాడటం మానేసి, ఇలాంటి వ్యక్తిగత దాడులు, దిగజారుడు స్కిట్‌లను ఆశ్రయించడం వల్ల ఆయన నాయకత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకం మరింత సడలిపోతోంది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండాల్సిన వ్యక్తి పద్ధతి మార్చుకోకపోతే, భవిష్యత్తులోనూ కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి చర్యలే పెను శాపంగా మారుతాయని ఎన్నో సార్లు నిరూపితమయింది. కానీ పాఠాలు మాత్రం నేర్చుకోవడం లేదు.

## ప్రపంచ వైద్య విధానానికి నాంది మన ఆయుర్వేదం






ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22,( విజన్ ఆంధ్ర) : ప్రపంచ వైద్య విధానానికి నాంది మన ఆయుర్వేదమేనని ప్రభుత్వం ఆయుర్వేద వైద్యులు డా. యు.వెంకటేష్ అన్నారు. 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయుర్వేదమే సంపూర్ణ ఆరోగ్యం అనే నినాదంతో జిల్లాలోని అడ లోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో 3 రోజుల ఉచిత వైద్య శిబిరాలలో 2వ రోజు డా. శిల్పా మోహన్ తో కలిసి హాజరై వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ నెల 21, 22, 23 తేదీలలో ప్రజలకు వివిధ ఆయుష్ వైద్య సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. శిబిరంలో భాగంగా 2వ రోజు అడ లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యోగాసనాలు, ధ్యానం తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆయుష్ వైద్య విధానాలు, యోగా, ధ్యానం, ఆయుష్ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాదవ్ అరవింద్ నాయక్, పాఠశాల సిబ్బంది, ఆయుష్ ఇన్‌స్పెక్టర్లు, ఆయుష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "స్కిల్ ఇండియా పోటీపై ఒక అవగాహన మరియు ఓరియెంటేషన్ సెషన్"విజయవంతంగా నిర్వహణ



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 ( విజన్ ఆంధ్ర ) : కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు ), సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‘ ( సెంటర్ ఫర్ ఐ స్క్వేర్ ఆర్‌ఈ ) ఆధ్వర్యంలో స్కిల్ ఇండియా పోటీపై ఒక అవగాహన మరియు ఓరియెంటేషన్ సెషన్ ను నిర్వహించింది. ఈ పోటీ, దానిలో పాల్గొనడం మరియు ఎంపిక ప్రక్రియ, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు, మరియు ఈ జాతీయ స్థాయి వేదిక ద్వారా లభించే కెరీర్ ఎక్స్‌పోజర్ గురించి విద్యార్థులలో అవగాహన కల్పించడమే ఈ సెషన్ ముఖ్య ఉద్దేశ్యమని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా, హైదరాబాద్‌లోని ప్రభుత్వ కార్యక్రమాల రాష్ట్ర అనుసంధాన అధికారి (స్టేట్ ఎంగేజ్మెంట్ ఆఫీసర్ ) మరియు అతిథి వక్త అయిన ప్రశాంత్ వెలుదండి, ‘స్కిల్ ఇండియా‘ పోటీకి సంబంధించిన సమగ్ర వివరాలను విద్యార్థులకు వివరించారు. ఇందులో పోటీ లక్ష్యాలు, పాల్గొనే విధానం, ఎంపిక దశలు, లభించే అవకాశాలు, ప్రయోజనాలు మరియు కెరీర్ పరమైన అవగాహన వంటి అంశాలు ఉన్నాయి. అలాగే, విద్యార్థులు తమ ఆసక్తి ఉన్న రంగాలను గుర్తించి, తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మరియు జాతీయ స్థాయి నైపుణ్య పోటీలలో చురుకుగా పాల్గొనాలని ఆయన ప్రోత్సహించారు. ప్రయోగాలు చేసి, ఆవిష్కరణ కోసం మీ ఆలోచనలను రూపొందించుకోండి. సరైన కార్యాచరణ ప్రణాళిక మరియు క్రమబద్ధమైన అమలుతో కలిసి, ఒక విజయవంతమైన ఇంజనీర్‌ను తయారు చేస్తాయి అని సగర్వంగా తెలిపి ముగించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి గారి ప్రకారం, ఈ సెషన్ విద్యార్థులకు స్కిల్ ఇండియా పోటీని అర్థం చేసుకోవడానికి, ఈ వేదిక ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను అన్వేషించడానికి, మరియు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వారు ఎలా పాల్గొని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోగలరో స్పష్టత పొందడానికి సహాయపడుతుంది. నిరంతర నైపుణ్యాభివృద్ధి, ఆచరణాత్మక అభ్యాసం, పరిశ్రమ అనుభవం, మరియు పోటీ వేదికలలో పాల్గొనడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ ఈ కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, సెంటర్ ఫర్ ఐ2ఆర్‌ఈ అధిపతి, ప్రొఫెసర్ కె. రాజనరేందర్ రెడ్డి, ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ చంద్ర చిట్టంపల్లి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, డీన్ (ప్లానింగ్ & ఎగ్జిక్యూషన్) ప్రొఫెసర్ ఎల్. సుధీర్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ & పిఆర్‌ఓ, డా. డి.ప్రభాకరా చారి, అధ్యాపకులు మరియు వివిధ విభాగాలకు చెందిన 500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ ఫోరం 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయుడు,సీనియర్ నాయకులు ఆర్ కిషోర్



ఆలంపూర్ సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర బ్యూరో) : దళిత జర్నలిస్ట్ ఫోరం 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అర్. కిషోర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని చల్లా కాంపౌండ్‌లో ఆవిష్కరించారు.దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాసపోగు జాన్, రాష్ట్ర నాయకులు రంగముని, అయిజ మండల ప్రజా దర్బార్ న్యూస్ రిపోర్టర్ ఎం. వీరేష్, బిఆర్ఎస్వి అయిజ మండల అధ్యక్షుడు మత్తలి తదితరులు ఎమ్మెల్యే విజయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల పోస్టర్‌ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాసపోగు జాన్ మాట్లాడుతూ అక్టోబర్ 7వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు సంగారెడ్డిలోని పిఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభలకు ఎమ్మెల్యే విజయుడు హాజరుకావాలని ఆహ్వానించారు.దీనికి ఎమ్మెల్యే విజయుడు సానుకూలంగా స్పందిస్తూ మహాసభలకు తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారని తెలిపారు.

# బిక్షాటన రహిత నగరంగా వరంగల్‌ను తీర్చిదిద్దాలి

**- భీమారంలోని పునరావాస కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్ వెంకన్న**



జిడబ్ల్యూఎంసి , సెప్టెంబర్ 22 ( విజన్ ఆంధ్ర ) : వరంగల్ నగరాన్ని బిక్షాటన రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ చేపట్టాలని బల్దియా కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో బిక్షాటనకు పాల్పడుతున్న వారిని గుర్తించి, వారికి అవసరమైన సంరక్షణతో పాటు గౌరవప్రదమైన జీవనానికి మార్గం చూపాలని సూచించారు.మంగళవారం హన్మకొండ పరిధిలోని భీమారంలో మినిస్ట్రీ ఫర్ సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్, జిడబ్ల్యుఎంసి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ పునరావాస కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో బిక్షాటన నుంచి పునరావాసం పొందుతున్న వారికి కల్పిస్తున్న వసతి, భోజనం, వైద్య సేవలు తదితర సౌకర్యాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూచించిన (సపోర్ట్ ఫర మార్జినలైజ్డ్ ఇండివిజువల్ ఫర్ లైవ్లీ హుడ్ అండ్ ఎంటర్ప్రైజ్) కార్యక్రమంలో భాగంగా బిక్షాటన చేసేవారిని గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందిస్తూ పునరావాసం కల్పించాల్సి ఉందన్నారు. రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో బిక్షాటన చేయకుండా, స్థానిక స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వారిని తరలించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు.పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వారికి వసతి, పోషకాహారం, వైద్య సేవలు, వ్యక్తిగత పరిశుభ్రత, కౌన్సెలింగ్, నైపుణ్యాభివృద్ధి మరియు జీవనోపాధికి అవసరమైన సహకారం అందించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ తెలిపారు. కేవలం బిక్షాటనను నిరోధించడం మాత్రమే కాకుండా, సంబంధిత వ్యక్తుల పరిస్థితులను అర్థం చేసుకుని వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా చేయడం ముఖ్యమని పేర్కొన్నారు..అనంతరం పునరావాస కేంద్రం నిర్వాహకులు నిర్వహిస్తున్న రిజిస్టర్లు, లబ్ధిదారుల వివరాలను కమిషనర్ పరిశీలించారు. కేంద్రంలో ఉన్న వారికి అందుతున్న సౌకర్యాలు, వైద్య సేవలు, భోజనం, వసతి తదితర అంశాలపై ప్రత్యక్షంగా ఆరా తీశారు. కేంద్రం నిర్వహణలో అవసరమైన మౌలిక వసతులు, సేవల విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలో బిక్షాటన చేస్తున్న వారిని గుర్తించడం, వారి వివరాలను నమోదు చేయడం, అవసరమైన వారికి పునరావాసం కల్పించడం వంటి అంశాల్లో బల్దియా అధికారులు, పోలీసు శాఖ, మెప్మా, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. ఈ తనిఖీలో అదనపు కమిషనర్ జోనా, మెప్మా పీడీ రాజేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, డీఎంసీ రజితా రాణి, టీఎంసీలు రమేష్, వెంకట్ రెడ్డి, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అంజలి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో వరంగల్‌కు కొత్త రూపు తీసుకొస్తాం..

**- బీజేపీ , బిఆర్ఎస్ లు రెండు ఒకటే..**
**- దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన గాంధీ కుటుంబంపై వాక్యాలు చేస్తే సహించం..**
**- రామ మందిరంలో చోరీకి పాల్పడిన దొంగలు బీజేపీ నాయకులు..**
**- హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తున్న :ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 ( విజన్ ఆంధ్ర ): వరంగల్ నగరాన్ని హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ డీసీసీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రం రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడారు. సోమవారం రాత్రి 11 గంటల వరకు వరంగల్ అభివృద్ధిపై సమగ్ర సమీక్ష నిర్వహించామని, ప్రతి పనికీ డెడ్‌లైన్ నిర్ణయించి ఎప్పటిలోగా పూర్తి చేయాలో స్పష్టమైన టైమ్‌లైన్ రూపొందించామని తెలిపారు.మామునూరు విమానాశ్రయం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రింగ్‌రోడ్, ఆసుపత్రులు, ఫిల్టర్‌బెడ్, దేవాలయాల అభివృద్ధి తదితర కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. వచ్చే నెల దసరాలోపే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌కు రానున్నారని, కాకతీయ యూనివర్సిటీ 50 ఏళ్ల వేడుకలు, ఆర్ట్స్ కాలేజీ శతాబ్ది ఉత్సవాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.
జీవోలు ఇచ్చి వదిలేయడం తమ ప్రభుత్వ విధానం కాదని, నిధులు విడుదల చేసి టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తున్నామని నాయిని అన్నారు. మామునూరు విమానాశ్రయానికి గతంలో అవసరమైన అనుమతులు కూడా తీసుకురాలేదని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు సుమారు రూ.300 కోట్లు విడుదల చేసి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లిందన్నారు. రాష్ట్రం తన బాధ్యతగా భూమిని సమకూర్చినందున విమానాశ్రయ నిర్మాణం, తదుపరి ప్రక్రియలో కేంద్రం తన బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.విమానాశ్రయానికి ఏ పేరు పెట్టాలన్నది ప్రజల అభిప్రాయాలతో నిర్ణయించుకోవచ్చని నాయిని అన్నారు. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేస్తున్న వ్యాఖ్యలు అనవసరమని విమర్శించారు. గాంధీ కుటుంబంపై ఆయన చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన నాయిని.. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబాన్ని విమర్శించే ముందు తమ చరిత్రను చూసుకోవాలని అన్నారు.వరంగల్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు నాయకులు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని నాయిని ఆరోపించారు. గత పదేళ్లలో వరంగల్‌కు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. స్మార్ట్‌సిటీ నిధులు వచ్చినా పూర్తిస్థాయిలో ఎందుకు వినియోగించలేకపోయారో గత పాలకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ఒడ్డేపల్లి ఫిల్టర్‌బెడ్‌కు సుమారు రూ.550 కోట్ల ప్రాజెక్టు తీసుకొచ్చామని నాయిని తెలిపారు. టెండర్లు పూర్తయ్యాయని, పనులు ప్రారంభమయ్యాయని, మెటీరియల్ కూడా సైట్‌కు చేరుతోందన్నారు. 3040 ఏళ్ల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాగునీటి వ్యవస్థను రూపొందిస్తున్నామని చెప్పారు. చిన్నచిన్న పనులు చేసి ఫొటోలు దిగడం కాకుండా భవిష్యత్ అవసరాలకు సరిపోయే భారీ ప్రాజెక్టులను చేపడుతున్నామని తెలిపారు. గత పదేళ్ల పాలనలో అవినీతి, ఆస్తుల వ్యవహారాలపై పలు ఆరోపణలు చేసిన ఆయన.. వాటిపై సంబంధిత నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధిపై మాట్లాడే ముందు గత పాలనలో జరిగిన పనులపై లెక్కలు చెప్పాలని అన్నారు.సోషల్ మీడియాలో ఒక అబద్ధాన్ని పదిసార్లు ప్రచారం చేసినంత మాత్రాన అది నిజం కాదని నాయిని అన్నారు. ప్రజలు ఎవరు పనిచేస్తున్నారో, ఎవరు కేవలం విమర్శలు చేస్తున్నారో గమనిస్తున్నారని చెప్పారు. వ్యక్తిగత ఆరోపణలు, రాజకీయ డ్రామాల కంటే వరంగల్ అభివృద్ధిపై చర్చకు రావాలని, తాము డేటాతో కూడిన పూర్తి ప్రోగ్రెస్ రిపోర్టును ప్రజల ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.వరంగల్ జిల్లా రూపురేఖలు మార్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని నాయిని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో వరంగల్‌ను కీలక నగరంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. మా సమాధానం మాటల్లో కాదు జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఉంటుంది అని నాయిని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస రావు,అనుమాముల మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక,కమలాపూర్ మార్కెట్ చైర్మన్ రాణి మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,శ్రీమాన్,విజయశ్రీ రజాలి,జక్కుల రవీందర్ యాదవ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ తదితరులు పాల్గొన్నారు.

# పఠనాసక్తి, భాషా నైపుణ్యాల పెంపునకు రీడతాన్ దోహదం

**- జిల్లా కలెక్టర్ కె. హరిత**
**- 45 స్కూల్ కాంప్లెక్స్‌ల విజేతలతో జిల్లాస్థాయి పఠన పోటీలు**
**- విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసిన కలెక్టర్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు చదవడం ద్వారా అవగాహన, భాషా నైపుణ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేబీ రీడతాన్ జిల్లాస్థాయి పఠన పోటీలు మంగళవారం తెలంగాణ మోడల్ స్కూల్, ఆసిఫాబాద్‌లో ఘనంగా జరిగాయి. జిల్లాలోని 45 స్కూల్ కాంప్లెక్స్‌ల స్థాయిలో విజేతలుగా నిలిచిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవడం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత, వ్యక్తీకరణ సామర్థ్యాలు పెరుగుతాయని తెలిపారు. పఠనాన్ని విద్యార్థుల దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆనందంగా చదువుతూ, విషయాలను అర్థం చేసుకుని తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తీకరించేలా పాఠశాలల్లో పఠన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గత నాలుగు సంవత్సరాలుగా ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాల సాధనకు అనుగుణంగా ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు జిల్లా విద్యాశాఖ నిర్వహిస్తున్న కేబీ రీడతాన్ కార్యక్రమాన్ని కలెక్టర్ అభినందించారు. చదవడం అలవాటుగా చేసుకుంటే విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు.

***విజేతలకు బహుమతులు***

జిల్లాస్థాయి కేబీ రీడతాన్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.
ప్రథమ బహుమతి: తుమ్మిడి వశిష్ట, 5వ తరగతి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, దహెగాం.
ద్వితీయ బహుమతి: యు. ఐశ్వర్య, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గొల్లగూడ, రెబ్బెన మండలం.
తృతీయ బహుమతి: రౌతు సాన్వి, 5వ తరగతి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, చిన్నరాస్పల్లి, దహెగాం మండలం.
పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరినీ కలెక్టర్ అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పఠన కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజు మర్మాట్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్టే అనిల్ కుమార్, రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్ట్ స్టేట్ మేనేజర్ చారి, జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, రూమ్ టు రీడ్ జిల్లా ప్రతినిధి మధు, స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ మహేశ్వర్, న్యాయ నిర్ణేతలు శ్రీనివాస్, నాగేందర్, రేవతి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలి.

**- AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్.**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 :(విజన్ ఆంధ్ర) : మిషన్ భగీరట కార్మికులకు పెండింగులో ఉన్న జీతం తోపాటు బోనస్, పెట్రోల్ అలవెన్సు,సాలరీ స్లిప్,ESI, EPF,తోపాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు, ఈరోజు సమస్యలు పరిష్కరించాలని కోరుచు L&T PM సునీల్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ అనేక సార్లు అధికారులను కలిసినప్పటికి రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు భగీరథ కార్మికుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని అన్నారు.కొన్ని ఏజెన్సీలు(evarest agency) గత ఆరు నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదని దీంతో కార్మికులు పస్తులు ఉండవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే అక్టోబర్ 5 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తాము అన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరత జిల్లా అధ్యక్షుడు బాలేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంసద్,ప్రధాన కార్యదర్శి షకీర్, నాయకులు శ్రీకాంత్,బుడ్డయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయ కమ్యూనిటీ హాల్ నిర్మాణముకు భూమి పూజ

- గణేష్ నవరాత్రుల సందర్భంగా వినాయక విగ్రహాల సందర్శన
- రైతులు అధైర్య పడొద్దు..నీటి విడుదలకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు
- ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్



అయిజ సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో వాల్మీకి బోయ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ భూమి పూజ చేశారు. అనంతరం గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏదాది ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండటంతో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో, బీఆర్ఎస్, బీజేపి పార్టీల రాజకీయాలు చేస్తూ రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. కర్ణాటకలో శాసనసభ సమావేశాలు ముగిసిన అనంతరం ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అపాయింట్మెంట్ ఇచ్చారని తెలిపారు. జూరాల ఆయకట్టు రైతులకు, ఆర్డీఎస్ ఆయకట్టు రైతులకు న్యాయం జరిగేటట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న జూరాల ఆయకట్టు కింద నెట్టెంపాడు ప్రాజెక్టును విస్మరించిందన్నారు.కృష్ణ, తుంగభద్ర నది పరివాహ ప్రాంతాల రైతులు పంటలు క్రాప్ హాలిడే ప్రకటించడం జరిగినప్పటికీ కొందరు రైతులు ఆశతో పంటలు సాగు చేసుకోవడం జరిగింది.తుంగభద్ర జలాల్లో ఈ ఏడాది నీటి కేటాయింపులకు అనుగుణంగా 3 టీఎంసీలు విడతల వారీగా విడుదల చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జూరాల ఆయకట్టుకు మరో ఐదు టీఎంసీలు అదనంగా విడుదల చేయించేందుకు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో మాట్లాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ గణనాధుని చెంతన అన్నదానం

- హాజరైన ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు







హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో కొలువుదీరిన ఏకదంతుని చెంతన అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పర్యావరణహితంగా ఏర్పాటు చేసిన గణనాధుని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మాజీ మంత్రి దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఆర్టీఏ జాయింట్ కమిషనర్ వెంకటరమణ, ఆర్టిఐ కృష్ణయ్య, ఖైరతాబాద్ సిఐ వెంకటరెడ్డిలు దర్శించుకుని గౌరీ తనయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, రాజేష్, ట్రెజరర్ రమేష్ వైట్ల, జాయింట్ సెక్రటరీలు హరి ప్రసాద్, బాబూరావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలకమండలి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ లో ఏటా గణేష్ ఉత్సవాలతో పాటు అన్ని రకాల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు. సుమారు 600 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఈసీ సభ్యులు అమిత్ బట్, శ్రీనివాస్ రెడ్డి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పొదుపుతో ఆర్థిక మదుపు

- విద్యుత్ బిల్లు తగ్గుదల ,డబ్బు ఆదా.
- అనవసర వినియోగం తగ్గితే పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు.



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(విజన్ ఆంధ్ర) : విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం వల్ల కేవలం విద్యుత్ బిల్లు మాత్రమే తగ్గదని, కుటుంబ ఆర్థిక స్థితి, విద్యుత్ వ్యవస్థ స్థిరత్వం, సహజ వనరుల పరిరక్షణ, పర్యావరణం వంటి అనేక అంశాల్లో మేలైన ప్రయోజనం కలుగుతుందని కుమురం భీమ్ ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే తెలిపారు. ప్రతి ఇంటిలో అవసరం లేని విద్యుత్ వినియోగాన్ని కొంత మేర తగ్గించినా, లక్షలాది కుటుంబాలు అదే విధానాన్ని పాటిస్తే మొత్తం విద్యుత్ డిమాండ్‌పై గణనీయమైన ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల "విద్యుత్ పొదుపు అంటే కేవలం బిల్లు తగ్గించుకోవడం కాదు భవిష్యత్ విద్యుత్ అవసరాలకు సిద్ధం కావడం" అని తెలిపారు.

వినియోగదారుడికి నేరుగా ఆర్థిక ప్రయోజనం

విద్యుత్‌ను పొదుపుగా వినియోగిస్తే వినియోగించే యూనిట్లు తగ్గడంతో విద్యుత్ బిల్లులో గణనీయమైన తగ్గుదల కనపడుతుందని చెప్పారు. ఉదాహరణకు ఒక కుటుంబం రోజుకు 2 యూనిట్ల విద్యుత్‌ను పొదుపు చేస్తే, నెలలో సుమారు 60 యూనిట్లు, సంవత్సరానికి సుమారు 730 యూనిట్లు ఆదా చేయవచ్చు. రోజువారీ పొదుపు చిన్నదిగా కనిపించినా, నెలలు, సంవత్సరాలుగా కలిపితే గణనీయమైన ఆర్థిక ప్రయోజనం లభిస్తుందన్నారు. వాస్తవంగా రూపాయి ఆదా వినియోగదారుడి టారిఫ్, స్లాబ్, వినియోగ విధానం, పరికరాల సామర్థ్యం తదితర అంశాలపై ఆధారపడి ఉంటుంది.

ఏసీ వినియోగంలోనే పెద్ద అవకాశం

ఇళ్లలో విద్యుత్ వినియోగంలో ఏసీలు ముఖ్యమైన వాటిలో ఒకటి. ఏసీని అవసరానికి మించి తక్కువ ఉష్ణోగ్రత వద్ద నడపకుండా 24డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద వినియోగించడం ద్వారా విద్యుత్ వినియోగాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని వివరించారు. ఏసీ ఫిల్టర్లను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం, తలుపులు, కిటికీలు మూసి ఉంచడం, గది ఖాళీగా ఉన్నప్పుడు ఏసీని ఆపివేయడం వంటి చర్యలు కూడా విద్యుత్ పొదుపుకు సహాయపడతాయని చెప్పారు. అవసరం లేని లైట్లు వెంటనే ఆఫ్ చేయాలి. ఖాళీ గదుల్లో ఫ్యాన్లు నడపకూడదు. ఏసీని అవసరమైన సమయంలో మాత్రమే ఉపయోగించాలి. గీజర్లు, వాటర్ హీటర్లు , ఇస్త్రీ పెట్టెలు వంటి అధిక విద్యుత్ వినియోగ పరికరాలను అవసరమైన సమయానికి ఉపయోగించాలి. ఉపయోగంలో లేని పరికరాలను స్టాండ్‌బైలో ఉంచకుండా స్విచ్ ఆఫ్ చేయాలి. కొత్త పరికరాలు కొనుగోలు చేసేటప్పుడు బీఈఈ స్టార్ రేటింగ్‌ను పరిశీలించాలి. పగటిపూట సాధ్యమైనంత వరకు సహజ కాంతిని వినియోగించాలి. ఇళ్లలో సహజ గాలి ప్రసరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. విద్యుత్ వినియోగం తగ్గితే విద్యుత్ బిల్లులో తగ్గుదల ఆదాయం మొత్తాన్ని కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను నియంత్రించడంలో సహకారం ప్రతి కుటుంబం కొంత విద్యుత్ పొదుపు చేస్తే మొత్తం డిమాండ్ తగ్గుతుంది. దీంతో విద్యుత్ వ్యవస్థపై పీక్ సమయంలో ఉండే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. విద్యుత్ వ్యవస్థపై అనవసర భారం తగ్గుతుంది. అధిక డిమాండ్ సమయంలో అనవసర వినియోగాన్ని తగ్గించడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుంది.

భవిష్యత్ తరాలకు ప్రయోజనం

విద్యుత్‌ను వృథా చేయకుండా అవసరమైనంత మాత్రమే వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వనరులను బాధ్యతాయుతంగా వినియోగించవచ్చు.

పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు

విద్యుత్ అవసరాన్ని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా ఇంధన వనరులపై ఒత్తిడిని తగ్గించడంలో, పర్యావరణ పరిరక్షణలో వినియోగదారులు తమ వంతు పాత్ర పోషించవచ్చన్నారు. విద్యుత్ పరికరాలను సరైన విధంగా, అవసరమైన సమయంలో మాత్రమే ఉపయోగించడం, వాటిని క్రమం తప్పకుండా నిర్వహించడం వల్ల పరికరాల పనితీరు మెరుగుపడి వాటి జీవితకాలం పెరిగే అవకాశం ఉంటుంది. ఒక కుటుంబం రోజుకు కొద్దిగా విద్యుత్ పొదుపు చేయడం చిన్న విషయంగా కనిపించవచ్చు. కానీ అదే అలవాటును లక్షలాది కుటుంబాలు పాటిస్తే మొత్తం విద్యుత్ డిమాండ్‌పై గణనీయమైన ప్రభావం ఉంటుంది. విద్యుత్ పొదుపు ద్వారా కుటుంబానికి ఆర్థిక ప్రయోజనం, విద్యుత్ వ్యవస్థకు సహకారం, భవిష్యత్ తరాలకు మేలు కలుగుతుంది" అని సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. విద్యుత్ పొదుపును ఒకరోజు కార్యక్రమంగా కాకుండా రోజువారీ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం ప్రతి వినియోగదారుడి బాధ్యత అని ఎస్ ఈ అన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : కామారెడ్డి జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి మత్తు పదార్థాల నిర్మూలన కమిటీ నెలవారీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, అక్రమ రవాణా నివారణ, తనిఖీలు, దాడులు, ప్రజలకు మరియు విద్యార్థులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలపై సమీక్షించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు, దాడులను నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనుమానాస్పద ప్రాంతాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణాకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థులను పరిమితికి మించి ఆటోలు, ఇతర వాహనాల్లో తరలించే వారిపై రవాణా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఓవర్‌లోడింగ్‌కు పాల్పడే వాహనాలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్టీఓ అధికారిని ఆదేశించారు. జిల్లాలో మత్తు పదార్థాలకు బానిసైన వారికి అవసరమైన వైద్య చికిత్స, కౌన్సెలింగ్ అందించేందుకు డీ-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. డీ-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, దరఖాస్తులను స్వీకరించి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, కుటుంబపరమైన నష్టాలను విద్యార్థులకు వివరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టడం ఒక్క శాఖ బాధ్యత మాత్రమే కాదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్, ఎక్సైజ్, రవాణా, విద్య, మహిళా మరియు శిశు సంక్షేమ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి మత్తు పదార్థాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, అటవీ శాఖ అధికారి నిరజ్, ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుడిని దర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు





మల్కాజిగిరి, సెప్టెంబర్ 22, (విజన్ ఆంధ్ర): కృపా కాంప్లెక్స్ వరసిద్ది వినాయక (ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్స్ పిట్టల సాయికిరణ్, టిఎన్ఎస్ఎఫ్ సాయి, సతీష్ యాదవ్, వెంకట్ గౌడ్, భరత్ పటేల్, పరమేష్, చందు గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మంగళవారం మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమం లో ఆయన పాల్గొని, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని భక్తులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, పిట్టల శ్రీని వాస్, గడపే దేవేందర్, ఉపేందర్ రెడ్డి, బబ్లు, మేము, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్, గుండా నిరంజ న్, జివిఎన్ వి సతీష్ కుమా ర్, పిట్టల నాగరాజు, ఎస్ ఆర్ ప్రసాద్, రాందాస్ సంతోష్ ముది మరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, సురేష్ సింగ్, రాజు, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి: X @SCRailwayindia
ద.మ. రైల్వే టెండర్ నోటీసుల వివరాలు
వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in

ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నెంబరు: సి/ఇ.29/ఎలెక్/ఎం/ఎస్.సి./42/ఆర్.ఎస్.పి./ఓ.టి./2026-27 తేది: 21.09.2026 PUB/666/26

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి తరపున, కింద సంతకం చేసిన అధికారి ఈ క్రింది పనిని 16.10.2026న 15.00 గంటల వరకు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1, ఇ-టెండర్ నెం.: టెండర్ నెం. సి/ఇ.29/ఎలెక్/ఎం/ఎస్.సి./42/ఆర్.ఎస్.పి./ఓ.టి./2026-27 టెండర్ నెం. ఇ-ఎం-ఎస్.సి.-42-ఓ.టి.-2026-27, పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్: ఎం.పి.సి.టి./ఎం.సి.బి. ఇన్‌పుట్ వద్ద సింగిల్ కనెక్షన్ ఏర్పాటు, ఎల్.హెచ్.బి. టైప్ ఇ.ఓ.జి./హెచ్.ఓ.జి. కోచ్‌లు మరియు పవర్ కార్లలో ఉన్న లూపింగ్ ఏర్పాటుకు బదులుగా, ఆర్.డి.ఎస్.ఓ./పి.ఇ./ఎం.ఎస్./ఎ.సి./0097-2025 (రివిజన్.0) లేదా తదుపరి ప్రకారం. టెండర్ విలువ (రూ.): 2,39,08,000.00, ఇ.ఎం.డి. (రూ.): 4,78,200.00, సి.టి.ఎఫ్. (రూ.): 0.00, పూర్తి కాలవ్యవధి: 6 నెలలు

1. టెండర్ నిబంధనలు / ఇతర వివరాలు టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి. వాటిని ఐ.ఆర్.ఇ.పి.ఎస్. వెబ్‌సైట్ "www.ireps.gov.in" లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, పాల్గొనవచ్చు మరియు ఏవైనా సవరణలను చూడవచ్చు.
2. ఈ టెండర్ నోటీసు అన్ని పని దినాలలో చూడగలిగే విధంగా సీనియర్ డి.ఇ.ఇ. (మెయింటెనెన్స్), సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడింది.
3. ఎటువంటి కారణం చెప్పకుండా టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

శ్రీ. డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (మెయింటెనెన్స్) / సికింద్రాబాద్

నెం. ఎస్.డబ్ల్యూ./148/వి.ఐ.ఐ.ఐ./టెండర్ నోటీసు/2026-27 తేది: 17.09.2026 PUB/667/26

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి తరపున, కింద సంతకం చేసిన అధికారి ఈ క్రింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1, టెండర్ నెం.: టి-202627-3-052, అధికారం: కో-ఆర్డ్. టెండర్ విలువ (రూ.): 57,14,128.07, ఎర్నెస్ట్ మనీ (రూ.): 1,14,300.00, పూర్తి కాలవ్యవధి: పన్నెండు నెలలు, పని వివరణ: ఎన్.ఇ.డి. డివిజన్: జె.బి.డి.యు, డి.ఐ., జె.ఎస్., వి.డి., కె.ఓ.డి.ఐ., ఆర్.ఎస్.ఇ., పి.టి.యు., యు.పి.ఆర్., ఎస్.సి.ఓ., ఎస్.ఇ.ఎల్.యు., డి.జి.పి.పి., ఎం.వి.ఓ., డి.ఎ.వి. & పి.జి.: రైల్వే ఓ.హెచ్. ట్యాంకులకు ఒక సంవత్సరం కాలానికి, ఎ.డి.ఇ.ఎన్./జె. సెక్షన్‌లో, ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా త్రాగునీటిని రోడ్డు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడం మరియు పంపింగ్ చేయడం. టెండర్ ఫారం ఖరీదు (రూ.): 0.

క్ర.సం.: 1, టెండర్ నెం.: టి-202627-3-052

ఇదే విధమైన పని (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ పనులు / జోనల్ పనులు మినహా).

పై టెండర్లన్నీ 12.10.2026న 15:00 గంటలకు ముగుస్తాయి. పత్రాలు మరియు ఇతర వివరాల కోసం http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. ఏవైనా సవరణలు ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడతాయి.

A772 శ్రీ. డి.ఇ.ఎన్./కో-ఆర్డ్./నాందేడ్

మరిన్ని టెండర్ నిబంధనలు / వివరాలు మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను సందర్శించండి: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in


## డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్



మల్కాజిగిరి, సెప్టెంబర్ 22, విజన్ ఆంధ్ర): డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను మల్కాజిగిరి ఎస్ ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. ఈజీ మనీకి అలవాటు పడి డ్రగ్స్ విక్రయిస్తున్న రాజస్థాన్ కు చెందిన ముఠాను డ్రగ్స్ విక్రయిస్తున్న మహవీర్ సింగ్ తో పాటు వినియోగదారుడు లక్ష్మణ్ సింగ్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.రాజస్థాన్ రాష్ట్రం హరియాలి గ్రామానికి చెందిన మహవీర్ సింగ్ (28) రాపిడో డ్రైవర్. రాజస్థాన్ రాష్ట్రం జోధ్‌పూర్ కు చెందిన లక్ష్మణ్ సింగ్ రాజ్‌పురోహిత్ ( 45) క్యాటరింగ్ వర్కర్ . వీరిద్దరూ మంచి మిత్రులు. సులువుగా డబ్బు సంపాదించాలని భావించిన వీరు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడ్డారు. ఇందులో మహవీర్ సింగ్ రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ రాష్ట్రం నుండి కుల్దీప్ అనే వ్యక్తి ద్వారా ఎండిఎంఎ డ్రగ్స్‌ను కొనుగోలు చేసి, హైదరాబాద్‌లోని లక్ష్మణ్ సింగ్ ద్వారా ఇతర కొనుగోలుదారులకు సరఫరా చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న మల్కాజిగిరి పోలీసులు ఈ నెల 21వ తేది మధ్యాహ్నం మల్కాజిగిరి రైల్వేస్టేషన్ సమీపంలోని 'వేప చెట్టు' వద్ద ఈ ఇద్దరు నిందితులను అనుమానంతో విచారించి, వెతకగా, హ్యాండ్‌బ్యాగ్‌లో డ్రగ్స్ బయల్పడ్డాయి. వీరి వద్ద నుంచి ఎండిఎంఎ డ్రగ్ – 23 గ్రాములు, 2 మొబైల్ ఫోన్లు,రూ. 5,600/- నగదు, 2 హ్యాండ్ బ్యాగ్, మొత్తం రూ. 2,76,000 సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కుల్దీప్, ఇతనికి సహకరించిన మరో వినియోగదారుడు క్రైలాష్ లు పరారీలో ఉన్నారని, వారిరువురుని త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## దోమకొండ లో స్థానికంగా లేని అధికారులు?




కామారెడ్డి బ్యూరో( దోమకొండ) సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో అధికారులు స్థానికంగా ఉండకపోవడం ప్రజలకు ఇబ్బందిగా మారింది, మండల మేజిస్ట్రేట్ తాసిల్దార్, ఆర్ ఐ, ఎంపీడీవో, సిడిపిఓ ఐకెపి ఏపీఎం, ఎంఈఓ, ట్రాన్స్ కో ఏ ఈ, అప్పార్ సెర్ప్ ఎస్సై, ఎం ఏ ఓ, ఏ ఈ ఓ లు, టి ఏ, సీసీలు,, పంచాయతీరాజ్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, వివిధ శాఖల అధికారులు, ఎస్సై మినహా స్థానికంగా అధికారులు స్థానికంగా లేకపోవడం తో దోమకొండ మండలంతోపాటు జిల్లాలో 25 మండలాల ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులపై చర్య తీసుకోవాలని దోమకొండ మండల ప్రజల తో పాటు 25 మండల ప్రజలు కోరుతున్నారు. రాజకీయాలకు కి రావని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మండల స్థాయి అధికారులు స్థానికంగా ఉంటేనే స్థానిక సమస్యలు పరిష్కారం అవుతాయని మండల ప్రజల అభిప్రాయం? ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లాలో మండల స్థాయి అధికారులు ఎక్కడ స్థాయి అధికారులు అక్కడే ఉంటేనే బాగుంటుందని జిల్లా ప్రజలు భవిస్తున్నారు.?

# భక్తి పారవశ్యంతో పరవశింపజేసిన "సంగీత సుధ" కళాకారులు








హైదరాబాద్ సెప్టెంబర్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ, విశ్వనాథ్) : ప్రముఖ కర్ణాటక శాస్త్రీయ సంగీత, వాద్య శిక్షణా సంస్థ "సంగీత సుధ" వ్యవస్థాపకుడు ప్రముఖ "వయోలిన్" విద్వాంసుడు, గురువు పుప్పాల నాగరాజు నేతృత్వంలో శిష్య బృందం నిర్వహించిన శాస్త్రీయ సంగీత గాత్ర, వాద్య ప్రత్యేక కచేరీ ప్రేక్షకులను సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది, అలరించింది. శనివారం మధ్యాహ్నం రవీంద్రభారతి ప్రధాన మందిరం, లక్డీకాపూల్, హైదరాబాద్ లో సంగీత కళాకారుల సమక్షంలో సంగీత గురువు పుప్పాల నాగరాజు సారథ్యంలో శిష్య బృందం సుస్వరాలు, సుమధురంగా ఆలపించిన కర్ణాటక గాత్ర వాద్య కచేరీ దివ్య స్వరమాధుర్యం అందరి హృదయాలను దోచుకుంది. భక్తి పారవశ్యంలో మైమరపించింది, పరవశింపజేసింది. ఈ సంగీత స్వర వాద్య మాధుర్య కచేరీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి.వి. ఉమా మహేశ్వర్, ఎస్. రవి శంకర్ హాజరై సుస్వరాలతో మధురంగా ఆలపించిన గాత్ర కళాకారులను, సంగీత గురువు పుప్పాల నాగరాజు ను సంగీత కళాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంగీత గాత్ర కచేరీ లో పాల్గొన్న శిష్య బృందం గాయనీమణులు అనుపమ వుదారు, శివాని. పి, శ్రావణి. ఎస్, రాగేశ్వరి. పి, వర్షిణి. ఎ, యశస్విని.ఎ, జాన్విక శ్రవణానందకరంగా ఆలపించి ఆకట్టుకున్నారు. వయోలిన్ వాద్యం పై నిర్వాహకుడు గురువు పుప్పాల. నాగరాజు, కళాకారులు సహానా. జి, సాన్వి .కె, పి.వి. అభిలాష్, పి.వి. కార్తికేయ సహకరించగా, మృదంగం పైన పి.ఎస్.ఎల్.ఎన్. సాయి సారూప్ సహకరించారు. అందరు కళాకారులు ప్రేక్షకుల ప్రశంసలను అందుకున్నారు.


# విశేషంగా అలరించి ఆకట్టుకున్న " గ్రాండ్ తౌఫీఖ్ మ్యూజికల్ నైట్ "

హైదరాబాద్ సెప్టెంబర్ 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజర్, ప్రోగ్రామర్, "తౌఫీక్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ" వ్యవస్థాపకుడు, ప్రఖ్యాత గాయకుడు మొహమ్మద్ తౌఫీఖ్ నేతృత్వంలో అద్భుతంగా, నేత్రపర్వంగా నిర్వహించిన "తౌఫీఖ్ మ్యూజికల్ నైట్ " కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా అలరించింది, ఆకట్టుకుంది. సంగీత సాగరంలో విహరింపజేసింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో, ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజర్ నసీర్ మీర్జా సమన్వయం తో ఏర్పాటు చేసిన ఈ "తౌఫీఖ్ మ్యూజికల్ నైట్ " శనివారం సాయంత్రం రవీంద్రభారతి మెయిన్ ఆడిటోరియం హైదరాబాద్ లో కన్నుల పండుగగా జరిగింది. గాయకుడు మొహమ్మద్ తౌఫీఖ్ తన అమృతమైన కంఠంతో, 'మహా గాయకుడు మొహమ్మద్ రఫీ' పాటలను సంగీతానికి అనుగుణంగా ఎంతో సుమధురంగా, అద్భుతంగా ఇతర ప్రముఖ గాయనీ గాయకులతో కలిసి పాడిన హిందీ హిట్ పాటలు ప్రేక్షకులను సమ్మోహితులను చేశాయి, పాటల పల్లకీలో విహరింప జేశాయి. ఈ గ్రాండ్ తౌఫీఖ్ మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్.హెచ్. రౌనక్ యార్ ఖాన్, హైదరాబాద్ 9వ నిజాం, ఆసఫ్ జాహీ వంశానికి చెందినవారు హాజరై మధుర గాయకుడు తౌఫీఖ్ ను ప్రశంసించి గౌరవించారు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా నగరానికి చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై మాట్లాడుతూ, ఈ మ్యూజికల్ నైట్ కార్యక్రమంలో తమను కూడా భాగస్వామ్యులను చేసినందుకు అలాగే, తన మధుర గాత్రంతో హిందీ హిట్స్ పాటలను పాడి సంగీత ప్రియులను, ప్రేక్షకులను విశేషంగా సమ్మోహితులను చేసిన గాయకుడు తౌఫీఖ్ ను అభినందించారు. పాటల పల్లకిలో విహరింప జేసిన ఈ కార్యక్రమంలో గాయకుడు తౌఫీఖ్ అతిథులకు అవార్డ్స్ ప్రదానం చేసి వారిని ఘనంగా సత్కరించారు. సంగీత ప్రియులు, ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని మొహమ్మద్ తౌఫీఖ్ పాటలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమానికి యాంకర్ గా ఫిరోజ్ ఖాన్ వ్యవహరించారు.












# డీజేలపై ఉక్కుపాదం మోపిన పోలీసులు.

**- నిబంధనలు బేఖాతర్.. ఆరుగురిపై కేసులు**



ఊట్కూర్ సెప్టెంబర్ 22 ( విజన్ ఆంధ్ర) : గణేష్ నిమజ్జన వేడుకల్లో డీజేల వినియోగంపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలను ఏర్పాటు చేసిన ఆరుగురు డీజేల యజమానులుఆర్గనైజర్లపై ఊట్కూర్ పోలీసులు మంగళవారం కేసులునమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ఇప్పటికే డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేసినప్పటికీ వాటిని వినియోగించడంపై పోలీసులు చర్యలు చేపట్టారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు ముందస్తు సూచనలు చేసినప్పటికీ. ఈ మేరకు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ కొందరు నిబంధనలను ఉల్లంఘించి డీజేలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో మోగ్దుంపూర్‌కు చెందిన జంజర్ల ఉదయ్, అమీన్‌పూర్‌కు చెందిన సింగారం అనిల్‌కుమార్, తీప్రాస్‌పల్లికి చెందిన పూజారి నరసింహ, అప్పిరెడ్డిపల్లికి చెందిన బొక్క నరసింహ, ఊటకుంట తండాకు చెందిన మేగావాత్ నరేష్, కర్ణాటకలోని యాద్గిర్ జిల్లా కొంకల్‌కు చెందిన జజనూర్ మాలప్పపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐతెలిపారు. డీజే యజమానులు, నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# తల్లిపాలే శిశువులకు సంపూర్ణ పోషణకు పునాది

**- బాలింతలు, చిన్నారుల పోషణపై అవగాహన కల్పించాలి.**

**- జిల్లా కలెక్టర్ సిహెచ్. ప్రియాంక.**



నారాయణపేట, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : పోషణ మాసం సందర్భంగా తల్లులు, బాలింతలు, చిన్నారుల కుటుంబ సభ్యులకు ఉత్తమ ఆహార పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మంగళ వారం నర్వ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం నిర్వహించే పోషణ మాసం ద్వారా ప్రజలకు ఇప్పటికే తెలిసిన అంశాలను మరోసారి స్పష్టంగా తెలియజేయడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై కుటుంబాలకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పోషణ మాసం కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది కార్యక్రమంలో భాగంగా 'బెస్ట్ ఫీడింగ్ ప్రాక్టీసెస్'పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. శిశువు పుట్టిన వెంటనే తల్లి ఇచ్చే మొదటి పాలను (కొలస్ట్రం) తప్పనిసరిగా అందించాలని, అది శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని అందించే అమూల్యమైన ఆహారమని తెలిపారు. శిశువు పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. బాలింతలు కూడా పోషకాహారం తీసుకోవాలని, పప్పులు, కూరగాయలు, పండ్లు, అవసరమైన ప్రోటీన్‌తో కూడిన ఆహారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆరు నెలల అనంతరం వయస్సుకు తగిన పోషక విలువలతో కూడిన కాంప్లిమెంటరీ ఫుడ్‌ను క్రమంగా అందించాలన్నారు. ఆరు నెలలకు ముందే ఇతర ఆహారం లేదా ద్రవ పదార్థాలు ఇవ్వడం వంటి అనవసర పద్ధతులను నివారించాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో విజయవంతం కావడంలో వారి కృషి ప్రధానమన్నారు. ప్రతిరోజూ కుటుంబాలను కలుసుకునే అవకాశం ఉన్నందున, తల్లులు, పిల్లలకు సరైన పోషణ, పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, సురక్షితమైన ఆహారం వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటి పర్యటనల సమయంలో చిన్నారులకు అందిస్తున్న ఆహారం, ఆహారం తయారీ విధానం, పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం వంటి అంశాలను గమనించాలని సూచించారు. పిల్లల్లో ఇన్ఫెక్షన్లు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. స్థానికంగా లభించే, ఇంటి వద్ద పండించుకునే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పులు వంటి సహజమైన పోషకాహారాన్ని ఎక్కువగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ప్యాకెట్ ఫుడ్స్, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, సంప్రదాయంగా తీసుకునే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. బాల్య వివాహాల సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న వయస్సులో గర్భధారణ జరిగే సందర్భాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి, అవసరమైన వైద్య పరీక్షలు, స్కానింగ్, ప్రసవ ప్రణాళిక తదితర అంశాలపై వైద్యుల సూచనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల నుంచి అర్హులైన తల్లులు, పిల్లలు తప్పనిసరిగా స్వీకరించి వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. పోషణ మాసం లక్ష్యాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ అక్కడికి వచ్చిన గర్భిణులకు శ్రీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో నర్వ సర్పంచి హనుమంత్ రెడ్డి, డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఇన్ ఛార్జ్ సీ డీ పీ వో మమత,యాస్పరేషన్ బ్లాక్ సమన్వయ కర్త బాలాజీ, అంగన్ వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పారదర్శకంగా భూముల రీసర్వే

**- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి**

*హసన్ పర్తి మండలం జయగిరిలో భూముల రీసర్వే పై గ్రామసభ- పాల్గొన్న అదనపు కలెక్టర్, సర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు, స్థానికులు*



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలోని గ్రామాలలో చేపట్టిన భూముల రీసర్వేను పారదర్శ కంగా నిర్వహి స్తున్నట్లు హనుమ కొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో భూముల రీసర్వే పై అవగాహనకు భూములు కొలతల శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా భూములు కొలతల శాఖ అధికారులు, సర్వేయర్లు భూముల రీసర్వే కి సంబంధించిన అంశాలపై గ్రామసభలో రైతులు, స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వే అవకాశాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలకు తావులేకుండా భూముల రీ సర్వే జరుగుతుందన్నారు. భూముల రీ సర్వే చేపడుతుండగా గ్రామ రైతు లు, స్థానిక ప్రజా ప్రతినిధులు సర్వేయర్లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, భూములు కొలతలు శాఖ ఏడీ నూర్ సింగ్, తహసిల్దార్ కిరణ్ కుమార్, డీఐ సారంగపాణి, ఇతర అధికారులు, వార్డు సభ్యులు, రైతులు, స్థానికులు పాల్గొన్నారు. ఎంజేపీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ జయగిరి శివారులో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను హనుమ కొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి తనిఖీ చేశారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, మౌలిక వసతులను గురించి అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంటగదిని సందర్శించి కూరగాయలు, ఇతర నిత్యావసరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిరణ్ కుమార్, గురుకుల పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**- పరకాల లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి, ఆయా విభాగాల్లో మౌలిక వసతులు, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 ( విజన్ ఆంధ్ర ) : పరకాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం పరకాల నూతన ఏరియా ఆసుపత్రి భవనంలో కల్పించిన మౌలిక సదుపాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో రేడియాలజీ విభాగం, లేబర్ రూములు, బ్లడ్ బ్యాంక్, ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ విభాగాలను ఏర్పాటు చేయగా, మొదటి అంతస్తులో ఓపీ బ్లాక్, సూపరింటెండెంట్ కార్యాలయం, పరిపాలనా విభాగంతో పాటు నియోనాటల్ కేర్ యూనిట్, ఐసోలేషన్ వార్డులు, ఐసీటిసి క్లినికల్ సేవలకు సంబంధించిన కేంద్రాల ఏర్పాటు, రెండో అంతస్తులో పీడియాట్రిక్, ప్రసవానంతర (పోస్ట్‌నేటల్), గర్భిణీల (యాంటీనేటల్), ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, ఆప్తాల్మాజీ,, జనరల్ మెడిసిన్, పురుషులు, మహిళలకు సంబంధించిన వార్డులు, పెయింగ్ రూమ్స్, పాథాలజీ విభాగానికి సంబంధించిన గదులను, మూడో అంతస్తులో ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూ, జనరల్ సర్జరీ పురుషులు, మహిళల వార్డులను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలు, వైద్య సేవలకు సంబంధించిన మౌలిక వసతులను పరిశీలించారు. ఆయా విభాగాలను కలెక్టర్ సందర్శించి వాటి వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పాత ఆసుపత్రి నుంచి నూతన ఆసుపత్రిలోకి అన్ని విభాగాలను తరలించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో విద్యుత్ పనులు నాణ్యతతో ఉండాలని, ఆక్సిజన్ పైప్ లైన్స్ పనులు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ పవన్, టీజీఎంఎస్ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నందు పటేల్, పరకాల ఆర్డీవో డివిఎస్. వెంకన్న, తహసీల్దార్ విజయలక్ష్మి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోగుల సహాయకులకు వసతిగృహము ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి




హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 ( విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వ మెటర్నిటీ హాస్పిటల్ దగ్గర, రోగుల సహాయకుల (అటెండన్స్ ) కోసం వసతి గృహం నిర్మించడం అయినది. పేషెంట్ల తో వచ్చే బంధువులు బయట చెట్ల కింద, రోడ్డు మీద పడుకోకుండా, ఇక్కడ ఉచితంగా ఉండటానికి, స్నానాలు, టాయిలెట్స్, తాగునీరు వసతులతో ఈ షెల్టర్ ఏర్పాటు చేశారు. వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పై , మేటర్నటీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి , జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య , మెటర్నటీ హాస్పిటల్ ఆర్ఎం మోలు, పిపిపి యూనిట్ సిబ్బంది, బ్లడ్ బ్యాంక్,మదర్ మిల్క్ బ్యాంక్ సిబ్బంది పేషంట్ల అటెండెంట్ లు ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపడతాం

**- ఏఐఎస్ఎఫ్ మేడిపల్లి మండల మహాసభలో నూతన కౌన్సిల్ ఎన్నిక**




మేడిపల్లి, సెప్టెంబరు 22 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బోడుప్పల్ సర్కిల్ ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ మేడిపల్లి మండల మహాసభను నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్, సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా రంగంలో నెలకొన్న పరిస్థితులు, విద్యార్థి హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఫీజుల భారాన్ని తగ్గించడం, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయడం, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని నాయకులు తెలిపారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ మేడిపల్లి మండల నూతన కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీకాంత్, కార్యదర్శిగా అరవింద్, ఉపాధ్యక్షుడిగా వెంకట్, సహాయ కార్యదర్శిగా హర్షవర్ధన్, కోశాధికారిగా శివమణి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులను నాయకులు అభినందించి, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పనిచేయాలని సూచించారు.

# డీజే మోతతో దడ....భక్తి పేరుతో శబ్ద హడల్ !

**- గణేష్ ఉత్సవాల్లో హద్దులు దాటుతున్న శబ్ద కాలుష్యం..**

**- ధ్వని పరిమితులు పాటించాలంటున్న పోలీసులు**



మేడ్చల్ జిల్లా/బోడుప్పల్, సెప్టెంబరు 22 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఉత్సవం భక్తితో జరుపుకోవాలి.. శబ్దంతో కాదు. గణపతి ఉత్సవాలు.. నిమజ్జన ఊరేగింపులు.. శుభకార్యాలు.. జాతరలు.. ఏ కార్యక్రమమైనా డీజే మోత మోగాల్సిందే అన్న పరిస్థితి నెలకొంది. గతంలో మేళతాళాలు, భక్తిగీతాలతో సంప్రదాయబద్ధంగా సాగిన వేడుకలు ప్రస్తుతం భారీ శబ్దాలతో హోరెత్తుతున్నాయి. పరిమితికి మించిన డీజే శబ్దాలతో వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వినికిడి సమస్యలతో పాటు గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి అధిక శబ్దం మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

***భక్తి పేరుతో హద్దులు దాటొద్దు***

వినాయక చవితి సందర్భంగా కాలనీలు, ప్రధాన రహదారులు, మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చేసి పెద్ద శబ్దాలతో పాటలు వినిపించడం సాధారణంగా మారింది. ముఖ్యంగా నిమజ్జన ఊరేగింపుల్లో శబ్ద తీవ్రత మరింత పెరుగుతోంది. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గుండె సంబంధిత సమస్యలు, రక్తపోటు, శబ్ద సున్నితత్వం ఉన్నవారిపై అధిక శబ్దం ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది.

***వినికిడి సామర్థ్యంపై ప్రభావం***

నిరంతరం అధిక డెసిబుల్స్ శబ్దానికి గురికావడం వల్ల చెవిలోని సున్నితమైన భాగాలు దెబ్బతిని వినికిడి శక్తి తగ్గే ప్రమాదం ఉంది. డీజేలు, భారీ సౌండ్ సిస్టమ్‌ల నుంచి వెలువడే శబ్దం సాధారణ పరిసర శబ్దాల కంటే అనేక రెట్లు ఎక్కువగా ఉంటుంది. శబ్ద తీవ్రత, దానికి గురయ్యే సమయం రెండూ పెరిగే కొద్దీ ఆరోగ్యంపై ప్రభావం కూడా పెరుగుతుంది.

***నిబంధనలు స్పష్టంగా....***

శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం ప్రాంతాలను బట్టి అనుమతించదగిన ధ్వని పరిమితులు నిర్ణయించారు. నివాస ప్రాంతాల్లో పగటిపూట 55 డెసిబుల్స్, రాత్రిపూట 45 డెసిబుల్స్ వరకు మాత్రమే పరిమితి ఉంది. వాణిజ్య ప్రాంతాల్లో పగటిపూట 65, రాత్రిపూట 55 డెసిబుల్స్; పారిశ్రామిక ప్రాంతాల్లో పగటిపూట 75, రాత్రిపూట 70 డెసిబుల్స్; నిశ్శబ్ద ప్రాంతాల్లో పగటిపూట 50, రాత్రిపూట 40 డెసిబుల్స్ పరిమితులు ఉన్నాయి.

***రాజకీయ జోక్యం వద్దు***

గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజేలు, ప్యాడ్ బ్యాండ్ల వినియోగంపై పోలీసులు నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే వాటిని నిలిపివేయడంతో పాటు చట్టప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అయితే కొన్నిచోట్ల అధికారులు చర్యలు తీసుకున్న తర్వాత రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తుల జోక్యంతో వ్యవహారం సద్దుమణగడం,తిరిగి అదే పరిస్థితి కొనసాగడం విమర్శలకు తావిస్తోంది.

## డీజే వాడితే కఠిన చర్యలు

**- మేడిపల్లి సీఐ డి. జలంధర్‌రెడ్డి**




గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో డీజే, ప్యాడ్ బ్యాండ్ ఆపరేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి నిబంధనలను వివరించారు. ఉత్సవాల సమయంలో డీజేల వినియోగానికి అనుమతులు లేవని స్పష్టం చేశారు.

# సింగరేణి కాలరీస్ హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ పోటీలకు ఎంపిక



భూపాలపల్లి జిల్లా : 22 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఎస్జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) మండల స్థాయి ఎంపికలలో సింగరేణి కాలరీస్ హైస్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మొత్తం ఐదుగురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. నాంచారయ్య గారు సంతోషంగా ప్రకటించారు.

ఎంపికైన విద్యార్థుల వివరాలు

- ఈ. సంధ్య అండర్-17 విభాగం ఖో ఖో
- ఎన్. కీర్తన అండర్-14 విభాగం ఖో ఖో
- బి. హారిణి అండర్-17 విభాగం కబడ్డీ
- సి. హెచ్. ధనుష్ కుమార్ అండర్-14 విభాగం కబడ్డీ
- సి. హెచ్. రీష్వంత్ అండర్-14 విభాగం ఖో ఖో,

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఏరియాజనరల్ మేనేజర్ ఏ. రాజేశ్వర్ రెడ్డి , పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ , పి.ఇ.టి. ఎం. శైలజ, ఉపాధ్యాయు లని ఇతర సిబ్బంది నీ అభినందించారు. విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# శ్వేతార్క గణపతి క్షేత్రంలో వైభవంగా విద్యా గణపతి పూజలు

**- ఘనంగా జరిగిన లక్ష గరికార్చన**

**- విద్యార్థుల జ్ఞానం, ఏకాగ్రత, విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక ఆరాధన**

**- శ్వేతార్క గణపతి నామస్మరణతో మార్మోగిన ఆలయం**



కాజీపేట న్యూస్ సెప్టెంబర్ 22 ( విజన్ ఆంధ్ర ) : కాజీపేటలోని స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి దేవాలయంలో జరుగుతున్న 16 రోజుల నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా గణపతి రూపంలో శ్వేతార్క గణపతికి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విద్యార్థులు, విద్యాభిలాషులు జ్ఞానం, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, విద్యాభివృద్ధి మరియు పరీక్షల్లో విజయసిద్ధి కోసం విద్యా గణపతిని ప్రత్యేకంగా ఆరాధించి లక్ష గరికార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో పుస్తకాలు, విద్యా సామగ్రిని ఉంచి ప్రత్యేక పూజలు, లక్షగరికార్చనలు, మంగళహారతులు నిర్వహించారు. విద్యకు అధిదేవతగా గణపతిని ఆరాధించే సంప్రదాయంలో భాగంగా, విద్యను ప్రారంభించే ముందు విఘ్నేశ్వరుని స్మరించడం, పుస్తకాలు మరియు విద్యా సామగ్రిని స్వామివారి సన్నిధిలో ఉంచి ఆశీస్సులు పొందడం విశిష్టమైన ఆచారమని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారిని గరికతో పుస్తకాలతో ప్రత్యేక అలంకరించగా భక్తులు దర్శించుకున్నారు, పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తదుపరి విద్యార్థులకు పుస్తకాలను స్వామివారి సన్నిధిలో అందించారు. అనంతరం ఆలయ వేదపండితులు మహేష్ శర్మ మాట్లాడుతూ, విద్యా గణపతి ఆరాధన ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, జ్ఞానార్జన పట్ల ఆసక్తి పెరగాలని, వారి విద్యాభ్యాసం సాఫీగా సాగాలని ప్రార్థించినట్లు తెలిపారు. విద్యార్థులు విద్య పట్ల భక్తిని కలిగి ఉండాలని క్రమశిక్షణ, కృషిని అలవర్చుకుని విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# కాగజ్‌నగర్ పట్టణంలోని గణపతి నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించిన కాళేశ్వరం జోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్,జిల్లా ఎస్పీ నితికా పంత్.



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(విజన్ ఆంధ్ర) : వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా,సురక్షితంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను కాళేశ్వరం జోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్, జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జన రూట్ మ్యాప్స్,నిమజ్జన పాయింట్లు,ఆయా ప్రాంతాల నుంచి నిమజ్జనానికి తరలించే వినాయక విగ్రహాల సంఖ్య తదితర వివరాలను పోలీస్ అధికారులు,సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద ఏర్పాటు చేయాల్సిన బారికేడింగ్,లైటింగ్,ట్రాఫిక్ నియంత్రణ,పోలీస్ బందోబస్తు,క్రేన్లు,అత్యవసర సేవలు తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు, అవసరాలు,ఎదురయ్యే సమస్యలు,నిర్వాహకుల సూచనలను తెలుసుకున్నారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా పోలీస్ శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని, వాహనాల రాకపోకలను సమర్థవంతంగా నియంత్రిస్తూ భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి, అధికారులకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు,ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని కాళేశ్వరం జోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్ తెలిపారు.

# జిల్లా అంతటప్రశాంత వాతావరణంలో గణేశ నిమజ్జనం నిర్వహించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

### హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద సిద్దిపేటలో కోమటి చెరువు నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

### భద్రత, లైటింగ్, ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

### నిమజ్జన ప్రాంతాల్లో రక్షణ సిబ్బంది, ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలి



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై సెప్టెంబర్ 23న నిర్వహించనున్న గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నిమజ్జన ప్రాంతాల్లో భద్రత, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, తాగునీటి వసతి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదకర పరిస్థితులు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, ఈతగాళు ,, రక్షణ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.రాత్రివేళల్లో కూడా నిమజ్జన కార్యక్రమాలు జరిగే అవకాశం ఉన్నందున తగినంత లైటింగ్, భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా పకడ్బందీగా నిమజ్జన ఏర్పాట్లుసెప్టెంబర్ 23న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవాల ఆధ్వర్యంలో నిర్వహించే నిమజ్జనంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు.నిమజ్జన ఏర్పాట్లపై నిన్న ఇరిగేషన్ శాఖ మంత్రి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి శాంతిభద్రతలు, పోలీస్ బందోబస్తు, నీటి లభ్యత, పారిశుద్ధ్యం, రక్షణ చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో జరిగే గణేశ్ నిమజ్జన కార్యక్రమాలకు కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు.రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖంతోషాలతో ఉండాలని కోరుకుంటూ గణేశ్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని మంత్రి తెలిపారు. గత నెలలో జరిగిన బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు కూడా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారని, అదే ఆకాంక్షతో గణేశ్ ఉత్సవాల సందర్భంగా ప్రజలు ప్రార్థిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రజలందరూ భక్తిపారవశ్యంతో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గణేశ్ నిమజ్జన లిఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నాంహుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువుకు కాకతీయుల కాలం నాటి చారిత్రక ప్రాధాన్యత ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎల్లమ్మ చెరువు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తాను ఎన్నికైన అనంతరం అభివృద్ధి పనులను ప్రారంభించామని చెప్పారు. ఇప్పటికే ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులు ముగింపు దశకు చేరుకున్నాయని, త్వరలోనే గౌరవ రాష్ట్ర పెద్దలను తీసుకువచ్చి ప్రజలకుఅందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిగిలిన చిన్నచిన్న పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు. ఎల్లమ్మ చెరువు కట్టపై జరుగుతున్న సుందరీకరణ పనులతో పాటు చెరువులో ఏర్పాటు చేస్తున్న గ్లాస్ బ్రిడ్జి పనులను మంత్రి పరిశీలించారు. ఎల్లమ్మ చెరువు ప్రాంతానికి ప్రజలు, పర్యాటకులు సులభంగా చేరుకునేలా రహదారి సౌకర్యాలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. పల్లె చెరువు నుంచి ఎల్లమ్మ చెరువు వరకు రహదారి అభివృద్ధితో పాటు అవసరమైన ప్రాంతాల్లో నాలుగు లైన్ల రహదారి అభివృద్ధికి అనుమతులు తీసుకువచ్చేందుకు చర్యలుచేపడుతున్నామని తెలిపారు. అనబేరి స్టాచ్యూ నుంచి నాగన్నమ్మ దారి వరకు రహదారి అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. హుస్నాబాద్ పట్టణంలోని పోచమ్మ గుడి, ఎల్లమ్మ గుడి ప్రాంతాలను కూడా మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. లిహుస్నాబాద్ సమగ్ర అభివృద్ధే లక్ష్యంలిహుస్నాబాద్ పట్టణంలో ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు కూరగాయల మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్, చిల్డ్రన్స్ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్, అర్బన్ పార్క్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని మంత్రి తెలిపారు. కొత్త చెరువు, పల్లె చెరువు అభివృద్ధితో పాటు పట్టణ ప్రజల శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు కూడా చర్యలుతీసుకుంటున్నామనిచెప్పారు. హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, పర్యాటక అభివృద్ధి, శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీసీ మహిళలకు 1.19 లక్షల కుట్టు మిషన్లుగౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బీసీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో 1.19 లక్షల కుట్టు మిషన్లను 100 శాతం సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తుల గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. అర్హత కలిగిన మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ఎంపిక ప్రక్రియలో అర్హతతో పాటు మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు, కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు కుట్టు మిషన్లు ఉపయోగపడతాయని తెలిపారు. బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల ద్వారా ఆయా వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఎంపిక, మంజూరు ప్రక్రియలను కూడా వేగవంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలుతీసుకుంటోందన్నారు. సంక్షేమంతో పాటు విద్య, ఉపాధి, వ్యవసాయం, మౌలిక వసతులు, అభివృద్ధి వంటి అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల జిల్లా ప్రజలు,గణేష్ మండలి నిర్వాహకులు వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని ఏం కన్వెన్షన్ హాల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన ఉత్సవాల సదస్సు ను వివిధ శాఖల అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహణ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్, మంచిర్యాల తహసీల్దార్ రఫతుల్లా, కాంగ్రెస్ నగర అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్,మంచిర్యాల జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు పూదరి తిరుపతి, చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ గుండ సుధాకర్, గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు,వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'పూటకూళ్ళవ్వ' నవల ఆవిష్కరణ

### -ప్రముఖ రచయిత్రి మాదారపు వాణిశ్రీకి అభినందనల వెల్లువ



హైదరాబాద్, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : ప్రముఖ రచయిత్రి మాదారపు వాణిశ్రీ రచించిన 'పూటకూళ్ళవ్వ' నవలను దక్కన్ హెరిటేజ్ అకాడమి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో ఆవిష్కరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎస్.రఘు అధ్యక్షత వహించగా, నవతెలంగాణ అసోసియేట్ ఎడిటర్ కె.ఆనందాచారి నవలను ఆవిష్కరించారు. మణికొండ వేదకుమార్ ఆత్మీయ వాక్యాలు అందించగా, ప్రముఖ కవయిత్రి, విమర్శకురాలు డా.కొండపల్లి నిహారిణి నవలపై సమీక్ష చేశారు. సాధారణ జీవితం, మానవ సంబంధాలు, అనుబంధాలు, సంఘర్షణలను సహజంగా చిత్రించిన ఈ నవల తనకు ఆర్.కె. నారాయణ్ 'మాల్గుడి డేస్'ను గుర్తు చేసిందని డా.ఎస్.రఘు పేర్కొన్నారు. కె.ఆనందాచారి మాట్లాడుతూ పుస్తకాలు సమాజాన్ని ప్రతిబింబించడంతో పాటు దానితో సంభాషిస్తాయని 'పూటకూళ్ళవ్వ'లో జీవన వాస్తవికత, మానవ సంబంధాలకు ప్రాధాన్యం కనిపిస్తుందని అన్నారు. రచయిత్రి మాదారపు వాణిశ్రీ తన చుట్టూ కనిపించిన జీవితం, సామాజిక పరిస్థితులు, అనుభవాలే నవల రచనకు ప్రేరణగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డా.ఇడికోజు శ్రీనివాసాచారి సమన్వయం చేశారు. పలువురు రచయితలు, సాహితీవేత్తలు, పరిశోధకులు పాల్గొని వాణిశ్రీని అభినందించారు.

## రాష్ట్ర స్థాయి స్కేటింగ్‌లో ప్రతిభ చూపిన చిన్నారులను అభినందించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర బ్యూరో)జిల్లాలోని క్రీడాకారుల ప్రతిభను మరింతగా ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ ఛాంబర్ నందు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన సోల్ స్పోర్ట్జ్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ -2026 రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన చిన్నారులు అద్భుత ప్రతిభ కనబరిచిన విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు తమ తల్లిదండ్రులు, కోచ్ రాజుతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ను మర్యాదపూర్వకంగా కలిసి తమ విజయాలను తెలియజేశారు. అండర్-6, అండర్-8, అండర్-10 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో షేక్ అతిక సామీన్ కాంస్య పతకం,హన్విక,సాంధిత్య,అయ్యోరు అభిమన్యు వెండి పతకాలు సాధించి జిల్లాకు పేరు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రతిభను అభినందించిన జిల్లా కలెక్టర్,చిన్న వయస్సులోనే స్కేటింగ్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చినందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల ప్రతిభను మరింతగా ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని



జిల్లా కలెక్టర్ తెలిపారు. స్కేటింగ్ క్రీడకు అవసరమైన రింక్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను తీర్చిదిద్దిన కోచ్ రాజు,తల్లిదండ్రులను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. చిన్న వయస్సులోనే క్రీడలపై ఆసక్తి పెంపొందించి, క్రీడాకారులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కోచ్ రాజు,తల్లితండ్రులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు

### జల వనరుల హద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా గుర్తించాలి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లాలోని చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, జల వనరుల హద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు డిఎఫ్ వో నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ మధు మోహన్ తో కలిసి కలెక్టర్ జిల్లా స్థాయి చిత్తడి నేలల సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న కుంటలు, చెరువులు, రిజర్వాయర్స్ వంటి జల వనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి విస్తీర్ణం, హద్దులకు సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఇలాంటి చిత్తడి నేలలను 101 గుర్తించామని, వాటి సరిహద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా కొలిచి రికార్డుల్లో నమోదు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే జిల్లాలోని పలు గ్రామాల్లో రీ సర్వే పనులు జరుగుతున్నందున వీటి పరిధిలో చిత్తడి నేలలు ఉంటే సర్వే కొంత సులభతరం అవుతుందన్నారు. చిత్తడి నేలల ఆవాసాల పరిధిలోని ప్రజలతో గ్రామసభలు కూడా నిర్వహించి అభ్యంతరాలు స్వీకరించడమే కాక ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుకెళ్లాలన్నారు. సర్వే, హద్దుల నిర్ధారణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ప్రతి జల వనరును స్వయంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే సంబంధిత శాఖల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని తెలిపారు. చిత్తడి నేలల సంరక్షణతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడమే కాక అవసరమైన చోట పర్యాటక అభివృద్ధి కూడా సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, జిల్లా ఇన్చార్జి అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస రావు, నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు, సర్వే ఏడి నూకరాజు, డిపిఓ శ్రీకాంత్, మత్స్య శాఖ అధికారి షకీలా భాను, ఫారెస్ట్ రేంజ్ అధికారి పర్వీజ్ అహ్మద్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వీడాలి

### జూరాల ఆయకట్టు రైతుల ఆందోళనపై ప్రభుత్వం స్పందించాలి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి

గద్వాల సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి, ముఖ్యంగా జూరాల ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు .రైతుల సమస్యలపై తక్షణమే స్పందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గత వారం, పది రోజులుగా జూరాల ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లోని రైతులు నీటి లభ్యత, ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించిన సమస్యలతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. అర్డిఎస్, నేటెంపాడు, జూరాల ప్రాజెక్టులపై ఆధారపడుతున్న నడిగడ్డ రైతాంగానికి సాగునీటి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. నడిగడ్డ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం తుంగభద్ర, కృష్ణ నదులు ప్రవహించే నడిగడ్డ ప్రాంతంలో సుమారు 4 లక్షల ఎకరాల ఆయకట్టు సాగునీటిపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఈ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులకు ఆశించిన ప్రాధాన్యత దక్కలేదని విమర్శించారు. ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలో చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు నీరు చేరేలా చర్యలు తీసుకుంటామని గతంలో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. సుంకేసుల రైట్ కెనాల్ ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందుతున్నప్పటికీ, లెఫ్ట్ కెనాల్ పరిధిలో తెలంగాణ రైతులకు అందాల్సిన నీటిపై నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆరోపించారు. అర్డిఎస్.సరైన ప్రాజెక్టు నిర్వహణ లేకపోవడంతో గతంలో పలుమార్లు చేతికి వచ్చిన పంటలు నీరందక ఎండిపోయాయని తెలిపారు. తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్‌కు మల్లమ్మ కుంట 3 టీఎంసీ లతో రిజర్వాయర్ నిర్మించాలి,తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తయినప్పటికీ, దానికి అనుబంధంగా అవసరమైన రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో రైతులకు ఆశించిన ప్రయోజనం అందడం లేదని పేర్కొన్నారు. జర్వాయర్ నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టి తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. 2013లో డి.కె. అరుణమ్మ ఆధ్వర్యంలో గట్టు ప్రాజెక్టుకు సంబంధించి శంకుస్థాపన జరిగినప్పటికీ, అనంతరం వచ్చిన ప్రభుత్వాలు రీ-డిజైన్ పేరుతో కాలయాపన చేశాయని విమర్శించారు. గట్టు ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి, ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నెట్టెంపాడు ప్రాజెక్టుకు సంబంధించి కూడా పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేసి, పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. జూరాల, సుంకేసుల, ఆర్డీఎస్, తుమ్మిళ్ల, గట్టు, నెట్టెంపాడు ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం సమగ్రంగా పరిష్కరించాలని కోరారు. ఆయకట్టు రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించేలా తక్షణ చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో రైతుల తరఫున పెద్దఎత్తున ఉద్యమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాసు ,మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, వెంకటేష్ ,మరియు రజక నరసింహ, తిమ్మా రెడ్డి ,గౌళ్ల నరసింహులు, తదితరులు పాల్గోన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం

### ధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి ›నల్లచెరువు ట్యాంక్‌బండ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

›వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(విజన్ ఆంధ్ర)వనపర్తి పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఆయన నల్లచెరువు ట్యాంక్‌బండ్‌ను సందర్శించి నిమజ్జన ఉత్సవాల కోసం చేపట్టిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.›ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మంగళ, బుధ, గురువారాల్లో పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, ముందస్తు ప్రణాళికతో అన్ని సౌకర్యాలు పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్, విద్యుత్ దీపాల ఏర్పాటు, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం మరియు వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. భక్తులు సురక్షితంగా వచ్చి తిరిగి వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. ›ట్యాంక్‌బండ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు వహించాలని, ప్రజలు నీటిలోకి వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విగ్రహాల నిమజ్జనానికి భారీ క్రేన్లను వినియోగించాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే తక్షణమే స్పందించేందుకు వీలుగా సిబ్బందిని, అవసరమైన పరికరాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.›పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, వైద్య, విద్యుత్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కోరారు. నిమజ్జనం పూర్తయిన వెంటనే ట్యాంక్‌బండ్ పరిసరాల్లో వ్యర్థాలను తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు అధికారులకు సహకరిస్తూ నిమజ్జనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.›ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్, తహసిల్దార్ రమేష్ రెడ్డితో పాటు పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

### స్లాబు నుంచి నుంచి నీరు మరి హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం మా డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాదవ్ రమేష్

లింగాపూర్ సెప్టెంబర్ 22(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండల కేంద్రంలోని రామునాయుక్ తాండ లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులుకు మంజూరు అవ్వడంతో కట్టుకునే స్తోమత లేకపోవడంతో గుత్తేదారునికి ఇవ్వడంతో నాసిరకం పనులు చేస్తూ ఇల్లు పూర్తి చేశారని. స్లాబ్ నుండి ఇల్లు లోపల మొతం నీరు కారుతుందని భారీ వర్షానికి ఇందిరమ్మ ఇల్లు నీళ్లలో నిల్వఅవ్వడంతో ఇది కాంట్రాక్టు నిర్లక్ష్యం అధికారుల నిర్లక్ష్యంని కుటుంబ సభ్యులు ఆరోపణ చేశారు, ఇప్పటికైనా అధికారులు ఆర్యవేక్షించి న్యాయం చేయాలని కోరుకుంటున్నా లబ్ధిదారులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాదవ్ రమేష్,ఆకస్మికంగా ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తే,ఇది కాంట్రాక్ట్ నిర్లక్ష్యం అవచ్చు,ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ఆదివాసీ గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేస్తే గుత్తేదారులు నాసిరకంతో పేరుకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కట్టుతున్నారని ఆరోపించారు.



## మహిళలు పరస్పరం సహకరించుకుంటూ ఆర్థికంగా ఎదగాలి

### కలెక్టర్ ఖుష్బూ గుప్తా

'మహబూబ్‌నగర్ ఫస్ట్' స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్

ఐదు విభాగాల్లో అందుతున్న ఉచిత శిక్షణ

రెడ్డి మహిళా హాస్టల్ ప్రాంగణంలో గణనాథునికి ప్రత్యేక పూజలు



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(విజన్ ఆంధ్ర) మహిళలు తమలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, ఒకరికొకరు తోడ్పాటునందించుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ లిఖుష్బూ గుప్తాలి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని 'మహబూబ్‌నగర్ ఫస్ట్' స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆమె సందర్శించి, మహిళలకు అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారులి ఉచితంగా నియోజకవర్గంలో అమలు చేస్తున్న యెన్నం హెల్త్ కిట్, హెల్త్ కార్డు, క్యూఆర్ కోడ్ డిజిటల్ బుక్స్, డిజిటల్ లర్నింగ్ సెంటర్లు, మెడికల్ మరియు ఈఏపీసెట్ (జూ్యాజజు) ప్రవేశ పరీక్షల కోసం నిర్వహిస్తున్న పయనీర్ (ా×ాచీజుజు=) ,చీవీమీ( చీూ×ాచీూా వీజూాచీూ వీూ=× ాఎ్రశీశ్రీుతీంప్రఅజూం) తో పాటు మహిళలకు మహబూబ్‌నగర్ ఫస్ట్' స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ఉచితంగా అందిస్తున్న నైపుణ్య శిక్షణ వంటి వినూత్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ విద్యార్థినులు రూపొందించిన పలు కళారూపాలను కలెక్టర్ తిలకించి అభినందించారు. అనంతరం వివిధ విభాగాలలో శిక్షణ పొందుతున్న మహిళలతో కలెక్టర్ ముచ్చటించారు. శిక్షణ తీరుతెన్నులు, శిక్షణ పూర్తయ్యాక లభించే ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో మహిళల కోసం టైలరింగ్ (కుట్టుమిషన్), కంప్యూటర్ బేసిక్స్, బ్యూటీషియన్, ఎంబ్రాయిడరీ సహా మొత్తం ఐదు విభాగాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. కోర్సు ముగిశాక స్వయం ఉపాధికి మాత్రమే కాకుండా, వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభించేలా నాణ్యమైన తర్ఫీదు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కేంద్రంలో విద్యార్థినులు ఏర్పాటు చేసిన వివిధ కోర్సుల ప్రాజెక్టులు, ఉత్పత్తులను ప్రదర్శనను సైతం కలెక్టర్ పరిశీలించి వారి నైపుణ్యాన్ని అభినందించారు. అనంతరం రెడ్డి మహిళల హాస్టల్ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథుని మండపాన్ని దర్శించుకుని కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మహిళలోనూ ఏదో ఒక విశిష్ట ప్రతిభ దాగి ఉంటుందన్నారు. "ఒకరికి కుట్టుపనిలో నైపుణ్యం ఉంటే, మరొకరికి మార్కెటింగ్ లేదా కంప్యూటర్ రంగంలో పట్టు ఉండవచ్చు. ఒకరితో ఒకరు అనవసర పోటీ పడటం కంటే, తమకున్న నైపుణ్యాలను పరస్పరం పంచుకుంటూ జట్టుగా ఏర్పడితే వ్యాపారాల్లో అద్భుత విజయాలు సాధించవచ్చు" అని దిశానిర్దేశం చేశారు. నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ, పొందిన శిక్షణను ఆర్థిక ఆదాయ మార్గాలుగా మలచుకోవాలని, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడటానికి ఇలాంటి శిక్షణా కేంద్రాలు చక్కటి వేదికలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎన్.పి. నేహా శ్రీ, 'మహబూబ్‌నగర్ ఫస్ట్' పర్యవేక్షకులు గుండా మనోహర్, ఇన్‌ఛార్జ నిజలింగప్ప, అనిల్, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.


## భూసేకరణ పనులను వేగవంతం చేయాలి:కుష్బూ గుప్తా



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 22(విజన్ ఆంధ్ర): జిల్లాలో వివిధ సాగునీటి ప్రాజెక్టులు, భారత్‌మాల జాతీయ రహదారి, రైల్వే లైన్ డబ్లింగ్, పారిశ్రామిక ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భారత్‌మాల, జాతీయ రహదారులు, రైల్వే లైన్ డబ్లింగ్, బ్రహ్మోస్ క్షిపణి తయారీ కర్మాగారం, కురుమూర్తి దేవాలయ అభివృద్ధి, ఎం.జి.కె.ఎల్.ఐ, లక్ష్మీదేవిపల్లి, అజిలాపూర్ ఎత్తిపోతల ప్రాజెక్టులతో పాటు ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ, పునరావాస కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. మహబూబ్‌నగర్ రూరల్, భూత్పూర్, దేవరకద్ర మండలాల్లో రైల్వే భూసేకరణకు సంబంధించిన అవార్డులు, పరిహారం చెల్లింపులు, ఖాతా ధ్రువీకరణ, న్యాయస్థాన కేసులు, వివాదాస్పద భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని, కోర్టు కేసులు, ఇతర వివాదాలను స్పష్టంగా వర్గీకరించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. భూత్పూర్ మండలంలో భారత్‌మాల జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి స్థానికుల సమస్యలను పరిష్కరించేందుకు భూ యజమానులతో సమావేశం నిర్వహించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

బ్రహ్మోస్ క్షిపణి తయారీ కర్మాగారానికి సంబంధించిన ప్రైవేట్ భూముల సర్వేను అదను సర్వేయర్లను నియమించి పది రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కురుమూర్తి దేవాలయ అభివృద్ధి, అమర్‌రాజా పరిశ్రమ రహదారి, లక్ష్మీదేవిపల్లి, అజిలాపూర్ ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం చెల్లింపులను కూడా వేగవంతం చేయాలని సూచించారు.భూసేకరణ ప్రక్రియలో ఏ దశలోనూ జాప్యం జరగకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి, ఆర్‌డీఓ నవీన్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు



మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 22(విజన్ ఆంధ్ర : ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వెబెక్స్ ద్వారా మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా విభాగాల ఈఈలు, డీఈలు, ఏఈలతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలో తాగునీటి సరఫరా, పైపులైన్ల నిర్వహణ, లీకేజీల పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణాలు, గ్రామాల్లో తాగునీటి సరఫరా పైపులైన్లను క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. పైపులైన్లలో లీకేజీలు గుర్తించిన వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు నిరంతరాయంగా, సక్రమంగా తాగునీరు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ అన్నారు. తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు.

## నల్లకుంటలో ఘనంగా సామూహిక కుంకుమార్చన, అన్నదానం



హైదరాబాద్, సెప్టెంబర్ 22: నల్లకుంటలో శ్రీ శివ శంకర యూత్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడి సన్నిధిలో సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలు, నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్యక్రమానికి హాజరై గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి కుంకుమార్చనలో పాల్గొన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆకాంక్షించారు. కాలేరు శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో భక్తుల కోసం ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, కాలేరు శ్రీనివాస్, క్యాస శ్రీనివాస్, దివాకర్ రావు, శరత్ పంపరి, అర్జున్, దిలీప్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## లొంగిపోయిన వ్యక్తులకు పునరావాస ప్రయోజనాలపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం - కలెక్టర్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర): తెలంగాణ గడ్డపై జన్మించి, దేశ ప్రధానమంత్రిగా విశిష్ట సేవలందించిన భారతరత్న పాములపర్తి వెంకట నరసింహారావు (పీవీ) పేరును వరంగల్ మామునూరు విమానాశ్రయానికి పెట్టాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. దేశ ఆర్థిక సంస్కరణలు, పరిపాలన, విదేశాంగ విధానాల్లో పీవీ నరసింహారావు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణలో జన్మించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన పీవీకి 2024లో భారతరత్న లభించడం ఆయన సేవలకు దక్కిన జాతీయ గౌరవానికి నిదర్శనమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లక్నేపల్లిలో జన్మించిన పీవీ నరసింహారావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కూడా సేవలందించారని గుర్తుచేశారు. ఆయన జన్మించిన ప్రాంతంలోని విమానాశ్రయానికి పీవీ పేరు పెట్టడం ద్వారా ఆయన సేవలను భవిష్యత్ తరాలకు గుర్తుచేసేలా ఉంటుందని కృష్ణమోహన్ పేర్కొన్నారు. వరంగల్ మామునూరు విమానాశ్రయానికి లి"భారతరత్న శ్రీ పి.వి. నరసింహారావు విమానాశ్రయం, వరంగల్"లిగా నామకరణం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## హెలెన్ కెల్లర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో.. ఘనంగా 'ఇంటర్నేషనల్ డెఫ్ డే'




మల్కాజిగిరి, సెప్టెంబర్ 22,(విజన్ ఆంధ్ర) : నేరేడ్ మెట్ లోని హెలెన్ కెల్లర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో మంగళవారం ఇంటర్నేషనల్ డెఫ్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి, మేడ్చల్ మల్కాజ్గిరి లీగల్ అవేర్నెస్ సెల్ చైర్మన్‌వి. బాల భాస్కర్ సూచన మేరకు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మల్కాజిగిరి సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి జి.ఎస్.ఎల్. ప్రియాంక హాజరై మాట్లాడుతూ, విద్యార్థులకు పిల్లల హక్కులు, దివ్యాంగుల హక్కులు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, విద్యార్థుల భద్రత, వేధింపుల నివారణ, ఉచిత న్యాయ సహాయం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అంతకు ముందు ఇన్‌స్టిట్యూట్ ఫౌండర్ చైర్మన్ పటాన్ ఉమ్మర్ ఖాన్ మాట్లాడు తూ, తమ వద్ద విద్యను అభ్యసిస్తున్న 1000 మంది డెఫ్ విద్యార్థుల హక్కులు, భద్రతకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ముఖ్యంగా ఈ కార్యక్ర మంలో ఎల్‌ఎల్బి నామినేటెడ్ మెంబర్ ఇంప్లిమెంటేషన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ స్కీమ్స్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లావి.సురేష్ కుమార్, డైరెక్టర్ డా. ఆర్ముగం, బీకాం ప్రిన్సిపాల్ జాజుల అంజయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ విమానాశ్రయానికి పీవీ నరసింహారావు పేరు పెట్టాలి!

**సీఎం రేవంత్‌రెడ్డికి గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ విజ్ఞప్తి**

**తెలంగాణ బిడ్డకు భారతరత్న.. విమానాశ్రయానికి నామకరణం సముచితం**

**ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర): తెలంగాణ గడ్డపై జన్మించి, దేశ ప్రధానమంత్రిగా విశిష్ట సేవలందించిన భారతరత్న పాములపర్తి వెంకట నరసింహారావు (పీవీ) పేరును వరంగల్ మామునూరు విమానాశ్రయానికి పెట్టాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. దేశ ఆర్థిక సంస్కరణలు, పరిపాలన, విదేశాంగ విధానాల్లో పీవీ నరసింహారావు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణలో జన్మించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన పీవీకి 2024లో భారతరత్న లభించడం ఆయన సేవలకు దక్కిన జాతీయ గౌరవానికి నిదర్శనమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లక్నేపల్లిలో జన్మించిన పీవీ నరసింహారావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కూడా సేవలందించారని గుర్తుచేశారు. ఆయన జన్మించిన ప్రాంతంలోని విమానాశ్రయానికి పీవీ పేరు పెట్టడం ద్వారా ఆయన సేవలను భవిష్యత్ తరాలకు గుర్తుచేసేలా ఉంటుందని కృష్ణమోహన్ పేర్కొన్నారు. వరంగల్ మామునూరు విమానాశ్రయానికి లి"భారతరత్న శ్రీ పి.వి. నరసింహారావు విమానాశ్రయం, వరంగల్"లిగా నామకరణం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు

## నేడే గణపతి మహా నిమజ్జనం - ఈదుల చెరువులో భారీ ఏర్పాట్లు

**నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ - అధికారులకు కీలక ఆదేశాలు**



తెలంగాణ స్టేట్ బ్యూరో, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధమైంది. నేడు జరగనున్న వినాయక నిమజ్జన వేడుకల కోసం అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. పట్టణంలోని సిలార్ పెల్లి ఈదుల చెరువులో నిమజ్జనం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మంగళవారం ఈదుల చెరువును సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. చెరువు వద్ద నిర్మించిన నిమజ్జన ఘాట్, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చేసిన బారికేడ్లు, లైటింగ్, క్రేన్లు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నిమజ్జనం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ శాఖ పారిశుద్ధ్యం, లైటింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, ఎమ్మార్వో ఇబ్రహీం, సీఐ భీమ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ శాన్వాజ్ ఖాన్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. కల్వకుర్తి పట్టణంలోని అన్ని వినాయక మండపాల నుండి నేడు భారీ ఊరేగింపుతో గణనాథులు ఏదుల చెరువుకు తరలిరానున్నారు. దీంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గణపతికి వీడ్కోలు పలకనున్నారు.

## ఆదిలాబాద్ రిమ్స్‌లో ఘోర విషాదం.. అగ్నిప్రమాదంలో ఇద్దరు పసికందుల మృతి

ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో సోమవారం అర్ధరాత్రి ఘోర విషాదం చోటుచేసుకుంది. ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ)లో అగ్నిప్రమాదం జరగడంతో ఇద్దరు నవజాత శిశువులు మరణించారు. అప్రమత్తమైన సిబ్బంది వార్డులోని మరో 28 మంది చిన్నారులను సురక్షితంగా బయటకు తరలించడంతో పెను ప్రమాదం తప్పింది.సోమవారం రాత్రి సుమారు 11:50 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఎయిర్ కండిషనర్ (ఏసీ)లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు. కొద్దిసేపట్లోనే వార్డు మొత్తం దట్టమైన పొగ, అగ్నికీలలతో నిండిపోయింది.

## మూడు రోజులపాటు ఉత్తరాంధ్రలో వర్ష సూచన

విశాఖపట్నంఉత్తరాంధ్ర జిల్లాల్లో సెప్టెంబర్ 22 నుంచి 25 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. బంగాళాఖా తంలో కొనసాగుతున్న అల్పపీడనం పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడనుంది.సెప్టెంబర్ 21న వాయు గుండంగా, 22న తీవ్ర వాయు గుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. సెప్టెంబర్ 23 ఉద యం ఉత్తరాంధ్ర?దక్షిణ ఒడిశా తీరానికి సమీపించే అవకాశం ఉంది.

## 325 లో భూ వివరాల సేకరణ - 224 మందికి నోటీసులు



సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 22:-సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామ పరిధిలోని 325 సర్వే నంబర్ భూములపై రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి పరిశీలనలో అనేక విషయాలు వెల్లడయ్యాయి. ఈ సర్వే నంబర్ పరిధిలో మొత్తం 244 మంది రైతులు, భూ యజమానులు ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు 224 మందికి అధికారికంగా నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. భూముల వాస్తవ పరిస్థితులను నిర్ధారించేందుకు చేపట్టిన సర్వేలో భాగంగా మంగళవారం నాటికి 125 మంది రైతులకు చెందిన సుమారు 225 ఎకరాల భూములను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు సమాచారం. ఆయా భూముల విస్తీర్ణం, హద్దులు, సాగు పరిస్థితులు, యాజమాన్యానికి సంబంధించిన వివరాలను అధికారులు నమోదు చేస్తున్నట్లు సమాచారం. పట్టా భూములు, ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ రికార్డులు పరిశీలిస్తున్న టాగ్లు,క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని సంబంధిత దస్తావేజులతో ధ్రువీకరించే ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. మిగిలిన భూముల విషయంలో పరిశీలనను కూడా పూర్తి చేసి, సేకరింస్తున్నట్లు అధికారులు తెలిపారు. పై అధికారులకు నివేదిక అందిస్తున్న ట్లురెవెన్యూ యంత్రాంగం అధికారులు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ సర్వేపై ప్రభుత్వం పట్టు పట్టడం జరుగుతుంది దీంతో రాజకీయ వర్గాల్లో ప్రజల్లో రెవెన్యూ యంత్రాంగం ఎలాంటి నిజాలను బయటపడుతుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మొత్తం సర్వే పూర్తి అయితే అసలు విషయం బైరగటం అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

# సారా తయారు చేసేవారికి బెల్లం అమ్మితే బైండోవర్ కేసులు

## వనపర్తి ఎక్సైజ్ సీఐ మల్లికార్జున్ బాబు హెచ్చరిక




వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) నాటుసారా తయారు చేసే వారికి బెల్లం విక్రయిస్తే బైండోవర్ కేసులు నమోదు చేస్తామని వనపర్తి ఎక్సైజ్ సీఐ మల్లికార్జున్ బాబు హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంబంధిత అధికారుల అనుమతి లేకుండా కిరాణం, హోల్‌సేల్ వ్యాపారులు బెల్లం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటిక, నవసాగరం వంటి పదార్థాలను విక్రయించే వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కొనుగోలుకు వస్తే వెంటనే ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇవ్వాలనుకునే ప్రజలు 8712658881 సెల్ నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సారా తయారీపై పూర్తిగా నిషేధం విధించిందని, నాటుసారా తయారు చేసినా, విక్రయించినా చట్టపరంగా తీవ్రమైన చర్యలు ఉంటాయని సీఐ మల్లికార్జున్ బాబు స్పష్టం చేశారు.

# జూరాల ఆయకట్టు రైతులు అధైర్యపడొద్దు

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
ఒక్క ఎకరం ఎండకుండా నీరిందిస్తాం
-కర్ణాటకకు బయలుదేరిన మంత్రులు, ఎమ్మెల్యేల బృందం
-రోజుకు 5 వేల క్యూసెక్కులు విడుదల చేయాలని ఉత్తమ్ లేఖ



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(విజన్ ఆంధ్ర)జూరాల ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగు చేస్తున్న రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఒక్క ఎకరం భూమి కూడా ఎండిపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం పంటలు అత్యంత కీలకమైన దశలో ఉన్నందున సాగునీరు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖతెలంగాణలోని జూరాల, భీమా, నెట్టెంపాడు, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పరిధిలోని పంటలను కాపాడేందుకు రోజుకు 5,000 క్యూసెక్కుల చొప్పున 15 రోజుల పాటు కృష్ణా నీటిని విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇప్పటికే కర్ణాటక ప్రభుత్వానికి లేఖ రాసినట్లు మేఘారెడ్డి వెల్లడించారు. ఈ నాలుగు సాగునీటి పథకాల ద్వారా తెలంగాణలో సుమారు 4 లక్షల ఎకరాల ఆయకట్టు కృష్ణా జలాలపై ఆధారపడి ఉందనీ, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.కర్ణాటకకు ప్రతినిధుల బృందంసాగునీటి విడుదలపై కర్ణాటక ప్రభుత్వంతో నేరుగా చర్చించేందుకు తెలంగాణ ప్రజాప్రతినిధుల బృందం రంగంలోకి దిగింది. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలతో పాటు ఎమ్మెల్యేలు తూడి మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిల బృందం హైదరాబాద్ నుంచి కర్ణాటక బయలుదేరింది. అక్కడ ముఖ్యనేతలతో సమావేశమై తెలంగాణ రైతుల సాగునీటి అవసరాలను క్షేత్రస్థాయి పరిస్థితులతో సహా వివరించనున్నారు.ఈ చర్చల ద్వారా సాగునీటి సమస్యకు సానుకూల పరిష్కారం లభించి, రాత్రికి లేదా రేపు ఉదయానికి అన్నదాతలందరికీ శుభవార్త అందుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. పంటలు చేతికొచ్చే వరకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాల్లో నీటిని సమకూర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లి ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడిగా మీయాపురం సుధాకర్ కు మహిళల ఘన సన్మానం



శేరిలింగంపల్లి. సెప్టెంబర్ 21: (విజన్ ఆంధ్ర)శేరిలింగంపల్లి ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మీయాపురం సుధాకర్ ను సోమవారం ఖాజాగూడ గ్రామ మహిళలు, అక్కాచెల్లెళ్లు ఘనంగా సన్మానించారు. శేరిలింగంపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంఆర్పీఎస్ మహిళా నాయకులు ఆయన నివాసానికి వచ్చి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీయాపురం సుదర్శన్ మాట్లాడుతూ.. తనను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మందా కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తానని, అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం అన్న పిలుపు మేరకు నిరంతరం కృషి చేస్తానని మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళా నాయకులు పారిజాత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు బలమైన పునాది వేయడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి

## పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి .సెప్టెంబర్ 22: ( విజన్ ఆంధ్ర) పిఏసి చైర్మన్ స్వంత డబ్బులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 105 అంగన్వాడీ కేంద్రాలకు ప్రెషర్ కుకర్లు పంపిణీ అంగన్వాడీ కేంద్రాలకు పిఏ సీ చైర్మన్ చేయూత శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 105 అంగన్వాడీ కేంద్రాలకు ప్రెషర్ కుకర్లు పిఏసీ చైర్మన్ స్వంత డబ్బులతో ఏర్పాటు చేసిన ప్రెషర్ కుక్కర్ల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాస రావు ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి తో కలిసి అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యంలో విద్యకు బలమైన పునాది వేయడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్రప పోషిస్తున్నాయని , వారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో అంగన్వాడీ నిర్వాహకులకు చేయుతనివ్వలనే ఉద్దేశ్యంతో స్వంత డబ్బులతో 105 అంగన్వాడీ కేంద్రాలకు ప్రెషర్ కుక్కర్ల ను పంపిణీ చేయడం జరిగినది అని, ఎంతో ఉపయోగకరమైనవి అని, సమయం ఆదా అవునని, శ్రమ తగ్గునని, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించడానికి దోహదపడుతాయి అని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో నాయకులు శోభన్ సూపర్ వైజర్లు ,నాగమణి, శ్రీలత, ప్రతిభఅనురాధ లవకుమారి మరియు నాయకులు,కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొనారు.

# జపా మైడ్స్ కోర్సులో మహిళలకు ఉచిత శిక్షణ

-వనపర్తి ఆర్‌సేటి ఆధ్వర్యంలో 'మదర్ అండ్ బేబీ కేర్ టేకర్' శిక్షణ
10వ తరగతి అర్హత.. 18 నుండి 50 ఏళ్ల వారికి అవకాశం
-సద్వినియోగం చేసుకోవాలని
జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపు



వనపర్తి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 22(విజన్ ఆంధ్ర)వనపర్తి జిల్లాలోని మహిళల స్వయం ఉపాధి కోసం గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ సేటి) ఆధ్వర్యంలో సరికొత్త ఉచిత కోర్సును అందుబాటులోకి తెచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ప్రసవానంతరం తల్లి, నవజాత శిశువుల సంరక్షకులుగా (జపా మైడ్స్ / మదర్ అండ్ బేబీ కేర్ టేకర్) ఉపాధి పొందేందుకు మహిళలకు ఇది మంచి అవకాశమని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 10వ తరగతి ఉత్తీర్ణులై, 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల మహిళలు ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చు. పట్టణ, నగర ప్రాంతాలకు వెళ్లి బాధ్యతాయుతంగా పనిచేయడానికి ఆసక్తి, సంసిద్ధత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 20 రోజుల పాటు ఉచితంగా థియరీ, ప్రాక్టికల్ శిక్షణ అందిస్తారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచితంగా మౌలిక వసతులు కల్పిస్తారు. నవజాత శిశువుల రోజువారీ సంరక్షణ, అవసరాల నిర్వహణ, పరిశుభ్రత, సరైన ఆహారం అందించడం, భద్రతా ప్రమాణాలపై ప్రాక్టికల్ శిక్షణ ఇస్తారు. ప్రసవానంతరం తల్లి ఆరోగ్యం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రాథమిక సంరక్షణ అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఆస్పత్రులకు తీసుకెళ్లి ఫీల్డ్ ఎక్స్‌పోజర్ విజిట్ ద్వారా ప్రాక్టికల్‌గా నైపుణ్యాలను పెంపొందిస్తారు. కోర్సు పూర్తయ్యాక అందుబాటులో ఉండే ఉపాధి అవకాశాలపై మార్గదర్శకత్వం వహిస్తారు. రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్,
వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవనం, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎదురుగా, మర్రికుంట, వనపర్తి 9885940945, 8522088978, 7981684174

# ఆదిలాబాద్ రిమ్స్ లో పెను విషాదం

## చిన్నారుల వార్డులో ఏసీ పేలడంతో 5 రోజుల శిశువు మృతి

ఆందోళనకరంగా మరో 24 మంది చిన్నారుల పరిస్థితి ముగ్గురు చిన్నారుల పరిస్థితి విషమంఅదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి ఎస్ఎన్సీయూ వార్డులో సోమవారం అర్ధరాత్రి షార్ట్సర్క్యూట్ ఘటన కలకలం రేపింది. చిన్నారుల వార్డులో ఏసీ పేలిపోయింది. దాంతో వార్డు అంతటా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. భయాందోళనకు గురైన తల్లిదండ్రులు పిల్లలను తీసుకుని బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో 5 రోజుల శిశువు మృతి చెందగా మరో 24 మంది చిన్నారులను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అప్రమత్తయిన ఆసుపత్రి సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేసారు. చిన్నారులను పక్క వార్డుకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

# భూ రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి

గడువులోగా, నాణ్యతతో పూర్తి చేయాలి

వనపర్తి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశం



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 22 (విజన్ ఆంధ్ర)జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాలోని సర్వేయర్లతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రీ-సర్వే పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ దరఖాస్తులు, భూ సరిహద్దు వివాదాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో సర్వే పూర్తి చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో రైతులు, భూ యజమానుల నుంచి వచ్చే వినతులు, అభ్యంతరాలను క్షేత్రస్థాయిలోనే పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. భూ సరిహద్దు వివాదాల విషయంలో పారదర్శకంగా వ్యవహరించి, వాస్తవాలను పరిశీలించిన తర్వాతే స్పష్టమైన నివేదికలు అందించాలన్నారు.వివిధ సర్వే విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సర్వే ఏడీ శ్రీనివాస్, వివిధ విభాగాల సర్వే అధికారులు, మండల స్థాయి సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ న్యూ కాలనీ మార్కెట్‌లో జూట్ బ్యాగుల పంపిణీ

శేరిలింగంపల్లి. సెప్టెంబర్ 21: (విజన్ ఆంధ్ర)ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చిన....చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని తగ్గించి ,క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగుల వాడకాన్ని పెంచాలని కోరిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్"ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం" అనే నినాదంతో మియాపూర్ న్యూ కాలనీ మార్కెట్‌లో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలోభారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ స్థానిక వ్యాపారులకు, ప్రజలకు జూట్ (జనపనార) బ్యాగులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలనే సంకల్పంతో ఈ పర్యావరణహిత ప్రత్యామ్నాయ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ భూమిలో కరిగిపోవడానికి వందల ఏళ్లు పడుతుందని, ఇది భూగర్భ జలాలు, పర్యావరణం మరియు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్య జీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా మానివేసి, పర్యావరణ అనుకూలమైన జూట్ మరియు గుడ్డ సంచులను



వాడే అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మార్కెట్ వ్యాపారులు కూడా వినియోగదారులకు ప్లాస్టిక్ కవర్లు ఇవ్వకుండా, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నాగులు గౌడ్ ,లక్ష్మణ్, గణేష్ ,శివబాష,రాము, వేణుగోపాల్ రెడ్డి పవన్ యాదవ్ ,కృష్ణ, మొదలగు వారు పాల్గొన్నారు.

# జూరాలపై రాజకీయ రాద్ధాంతం కాదు.. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం-మంత్రి వాకిటి శ్రీహరి

## నీటి పరిస్థితిపై వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు: మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ ,సెప్టెంబర్ 22,విజన్ ఆంధ్ర జూరాల ప్రాజెక్టు నీటి విడుదల అంశాన్ని బీఆర్ఎస్ నాయకులు రాజకీయంగా వాడుకుంటూ ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి విమర్శించారు. నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, భవిష్యత్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం శాస్త్రీయంగా, బాధ్యతాయుతంగా నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. జూరాల నీటి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ఉద్దేశాలతో చేస్తున్నవేనని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం, దక్షిణ భారతదేశంలోని వర్షపాత పరిస్థితులు, కర్ణాటక నుంచి వచ్చే ప్రవాహం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని నీటి నిర్వహణ చేస్తున్నామని చెప్పారు. "రైతులకు నీరు ఇవ్వడం మా బాధ్యత. అదే సమయంలో ప్రజల తాగునీటి అవసరాలను కూడా రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రస్తుతం ఉన్న నీటినంతా ఒక్కసారిగా విడుదల చేసి రాబోయే నెలల్లో తాగునీటి కోసం ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టడం బాధ్యతాయుతమైన ప్రభుత్వ విధానం కాదు" అని మంత్రి స్పష్టం చేశారు. కర్ణాటక ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులుజూరాలకు నీటి ప్రవాహం పెంచే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు, ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజాప్రతినిధులు కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి తెలిపారు. "ఫ్లో ప్రారంభమైన వెంటనే రైతులకు అవసరమైన నీటిని దశలవారీగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని భరోసా ఇచ్చారు. రైతులకు వాస్తవ పరిస్థితిని వివరించి




సంయమనం పాటించాలని ప్రభుత్వం కోరుతుంటే, బీఆర్ఎస్ నాయకులు కావాలనే రైతులను రెచ్చగొడుతున్నారని శ్రీహరి ఆరోపించారు. జూరాలపై భయాందోళనలు సృష్టించడం ఎందుకు?జూరాల డ్యామ్‌కు ప్రమాదం ఉందని, గేట్లు ఎత్తిపోతాయని, డ్యామ్ కింద ఉన్న గ్రామాలకు ముప్పు ఉందని ప్రజల్లో భయాందోళనలు సృష్టించే విధంగా మాట్లాడటం సరికాదని మంత్రి అన్నారు. జూరాల ప్రాజెక్టు గతంలో భారీ వరద ప్రవాహాలను ఎదుర్కొన్న ప్రాజెక్టు అని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు నీటి నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. "డ్యామ్ భద్రతపై ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉంది. ప్రజలను భయపెట్టడం కాదు.. వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించడం మా బాధ్యత" అన్నారు. ఒక్కొక్కరు ఒక్కో నీటి లెక్క చెబుతున్నారు-మంత్రి వాకిటి శ్రీహరిజూరాలలో ఉన్న నీటి నిల్వల విషయంలో బీఆర్ఎస్ నాయకులే ఒక్కొక్కరు ఒక్కో సంఖ్య చెబుతున్నారని మంత్రి విమర్శించారు. "జూరాలలో ప్రస్తుతం ఎంత నీరు ఉంది? అందులో తాగునీటి అవసరాలకు ఎంత కేటాయించాలి? సాగునీటికి ఎంత అందుబాటులో ఉంది? సెప్టెంబర్ నుంచి వచ్చే వేసవి వరకు పాలమూరు ప్రాంతానికి ఎంత నీరు అవసరం?" అనే ప్రశ్నలకు స్పష్టమైన లెక్కలతో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్, దేవరకద్ర, గద్వాల, కొల్లాపూర్, నారాయణపేట తదితర ప్రాంతాల్లో తాగునీటి అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. "నీటి విషయంలో రాజకీయ ప్రకటనలు కాదు.. లెక్కలు మాట్లాడాలి. రికార్డులు మాట్లాడాలి. వాస్తవాలు మాట్లాడాలి" అని శ్రీహరి అన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతుల పరిస్థితి గుర్తుందా? -మంత్రి వాకిటి శ్రీహరిరైతులపై ఇప్పుడు అకస్మాత్తుగా ప్రేమ పుట్టినట్లు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందని మంత్రి అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పాలమూరు రైతులు నీటి కోసం ఆందోళనలు చేసిన సందర్భాలను గుర్తు చేశారు. "అప్పుడు నీటి లభ్యత తక్కువగా ఉందని, పరిస్థితిని అర్థం చేసుకోవాలని రైతులకు చెప్పినవారే ఇప్పుడు అదే పరిస్థితిని రాజకీయంగా ఉపయోగించుకోవడం ఎందుకు?" అని ప్రశ్నించారు. "రైతు సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి. ఏదైనా లోపం ఉంటే సూచించాలి. అవసరమైతే సహకరించాలి. కానీ రైతుల అవసరాన్ని రాజకీయ అవకాశంగా మార్చుకుని భయాందోళనలు సృష్టించడం సరికాదు" అన్నారు. గత నీటి నిర్ణయాలపై బీఆర్ఎస్ సమాధానం చెప్పాలి-మంత్రి వాకిటి శ్రీహరికృష్ణా జలాల వినియోగం, కేటాయింపులకు సంబంధించి గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలపై కూడా బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. 2015లో కృష్ణా జలాల వినియోగానికి సంబంధించి అప్పటి ప్రభుత్వాల మధ్య జరిగిన చర్చలు, ప్రతిపాదనలు, ఒప్పందాలు, అధికారిక పత్రాలపై బహిరంగ చర్చకు సిద్ధమని తెలిపారు. "ఎవరు ఏ సమయంలో ఏ నిర్ణయం తీసుకున్నారు? ఎవరు ఏ పత్రాలపై సంతకాలు చేశారు? తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఎవరి వైఖరి ఏమిటి? అన్నది రికార్డులతో ప్రజల ముందుంచుదాం. లెక్కలతో మాట్లాడుదాం" అని శ్రీహరి అన్నారు. గత నిర్ణయాలను పక్కనపెట్టి ఇప్పుడు రైతుల కోసం తామే పోరాడుతున్నట్లు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు.

జూరాల నిర్మాణ చరిత్రను తెలుసుకుని మాట్లాడాలి

జూరాల ప్రాజెక్టు చరిత్ర గురించి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి అన్నారు. జూరాల ప్రాజెక్టు నిర్మాణం, దాని గేట్లు, మట్టి కట్టలు, ప్రాజెక్టు సామర్థ్యం, గతంలో వచ్చిన వరద ప్రవాహాలు వంటి అంశాలపై పూర్తి అవగాహనతో మాట్లాడాలని సూచించారు.

"జూరాల గురించి మాట్లాడే ముందు జూరాల చరిత్ర తెలుసుకోండి. ప్రాజెక్టు నిర్మాణం నుంచి ఇప్పటివరకు దాని పనితీరు, వరదల సమయంలో నీటి నిర్వహణ ఎలా జరిగిందో తెలుసుకోండి. ఆ తర్వాత రాజకీయాలు చేయండి" అని అన్నారు.

కాంగ్రెస్‌కు రైతు ప్రయోజనాలే ప్రాధాన్యం

జూరాల, నాగార్జునసాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్రను మంత్రి గుర్తు చేశారు. రైతు ప్రయోజనాలను కేంద్రంగా చేసుకుని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. "రైతును కాపాడటం మా ప్రభుత్వ బాధ్యత. రైతు పంటను కాపాడటం మా లక్ష్యం. పాలమూరు రైతుకు అన్యాయం జరగకుండా చూడటం మా బాధ్యత" అని స్పష్టం చేశారు. ప్రస్తుతం నీటి లభ్యత, రాబోయే ప్రవాహాలు, తాగునీటి అవసరాలు, సాగునీటి అవసరాలు అన్నింటినీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. నాయకత్వం అంటే ప్రజలను భయపెట్టడం కాదుముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులపై నోటికొచ్చినట్లు మాట్లాడటం నాయకత్వం కాదని మంత్రి అన్నారు.

"ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం నాయకత్వం. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడటం నాయకత్వం. రైతు సమస్యకు పరిష్కారం చూపించడం నాయకత్వం. ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం నాయకత్వం కాదు" అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా రాజకీయ రాద్ధాంతాన్ని పక్కనపెట్టి రైతులకు ఉపయోగపడే సూచనలు చేయాలని సూచించారు. "రైతులను రెచ్చగొట్టడం కాదు.. రైతులకు భరోసా ఇవ్వాలి. నీళ్లపై రాజకీయాలు కాదు.. నీటికి శాశ్వత పరిష్కారం కోసం పనిచేయాలి. జూరాలపై భయాందోళనలు కాదు.. వాస్తవ పరిస్థితులపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలి" అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. పాలమూరు రైతుల ప్రయోజనాల విషయంలో ప్రజా ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గదని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ రైతులకు అవసరమైన సాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

## ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులుగా పూదరి తిరుపతి నియామకం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22,(విజన్ ఆంధ్ర)కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐన ఐఎన్టియుసి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా పూదరి తిరుపతిని అల్ ఇండియా ఐ ఎన్ టి యూ సి అధ్యక్షులు సంజీవ రెడ్డి నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామక పత్రాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పూదరి తిరుపతి కి అందజేశారు. ఈ సందర్భంగా పూదరి తిరుపతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మంచిర్యాల ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షునిగా నియమించిన ఐ ఎన్ టి సి జాతియ అధ్యక్షులు సంజీవరెడ్డి, మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, ఐఎన్టీయూసీ స్టేట్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్మికుల హక్కుల కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్మిక సంఘం ఐనటువంటి ఐఎన్టియుసి బలోపేతం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని అన్నారు.

## మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

### కూరగాయల సాగుతో రైతులకు నిరంతర ఆదాయం

### పెద్ద బోనాలలో కూరగాయల సాగును పరిశీలించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర బ్యూరో):రైతులు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు సాగు చేసి అధిక ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాలలో రైతు కాశెట్టి మల్లయ్య సుమారు నాలుగు ఎకరాల్లో వరికి బదులుగా వంకాయ, మిరప, కాకరకాయ సాగు చేస్తున్న పంటలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. వంకాయ దిగుబడి ప్రారంభమైన నేపథ్యంలో రైతును అభినందించారు.వంకాయ సాగులో మొక్కలు నాటిన 45 రోజుల నుంచే దిగుబడి ప్రారంభమై సుమారు ఆరు నెలల పాటు ప్రతి వారం పంట చేతికి వస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా ఉద్యాన శాఖ అధికారుల సూచనలతో కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్‌బాబు, తహసీల్దార్ మహేష్ తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవడంతో పాటు ఉద్యోగ అవకాశాలు త్వరగా లభిస్తాయి: మంత్రి పొన్నం ప్రభాకర్

### రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిద్దిపేట జిల్లా జట్టు సిద్ధం

### కబడ్డీ క్రీడాకారులకు జెర్సీలు అందజేసి అభినందించిన మంత్రి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర)హుస్నాబాద్‌లో గత పది రోజులుగా శిక్షణ పొందుతున్న సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టును రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నంప్రభాకర్బుధవారంఅభినందించారు.ఈ నెల 26వ తేదీ నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీపోటీల్లోపాల్గొనేందుకు సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టు హుస్నాబాద్‌లో గత పది రోజులుగా ప్రత్యేక శిక్షణ పొందుతోంది.రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి, వారికి జట్టు జెర్సీలను అందజేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి సిద్దిపేట జిల్లాకు,తమతల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకుఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు కూడా యువత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలకుచేరుకోవడంతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను త్వరగా సాధించేందుకు క్రీడా ప్రతిభఉపయోగపడుతుందనిపేర్కొన్నారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని మంత్రి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనిప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు.సిద్దిపేట జిల్లా జట్టు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# రవాణా శాఖ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### రికార్డులు, సిబ్బంది హాజరు పరిశీలన..

### దరఖాస్తుదారులతో నేరుగా వివరాల సేకరణ,

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్,

నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): సెప్టెంబర్ 22 జిల్లా కేంద్రం, మల్కాపూర్ గేట్ సమీపంలో జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్, అక్కడి పరిపాలనా వ్యవహారాలు, ప్రజలకు అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను కలెక్టర్ సందర్శించి, ఆయా విభాగాల్లో నిర్వహిస్తున్న పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులు, దరఖాస్తుల వివరాలు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాలను కూడా పరిశీలించారు.సిబ్బంది విధులకు సకాలంలో హాజరై, సమయపాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలను అనవసరంగా వేచి ఉండేలా చేయకుండా, వారి దరఖాస్తులను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో జాప్యం, నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.తనిఖీలో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ కోసం కార్యాలయానికి వచ్చిన ఓ దరఖాస్తుదారుడితో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న తేదీ, దరఖాస్తు ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు, రుసుముల చెల్లింపు తదితర అంశాలపై ఆరా తీశారు.ఆన్‌లైన్‌లో నిర్దేశించిన దరఖాస్తు రుసుము మాత్రమే వసూలు చేస్తున్నారా? అదనంగా ఎలాంటి డబ్బులు చెల్లించాల్సి వస్తుందా? దరఖాస్తు చేసుకుని ఎన్ని రోజులు అయింది? దరఖాస్తు ప్రక్రియలో అధికారులు లేదా సిబ్బంది నుంచి ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? వంటి అంశాలనుదరఖాస్తుదారుడిని అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన రుసుములు మాత్రమే వసూలు చేయాలని అధికారులకు సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తుదారుడికి అవసరమైన సమాచారం స్పష్టంగా అందించి, సేవలను సులభతరం చేయాలని పేర్కొన్నారు.రవాణా శాఖ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా, నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో సేవలు అందించాలనిసూచించారు.ప్రభుత్వ కార్యాలయాల పనితీరు ప్రజలకు అందించే సేవల ఆధారంగానే అంచనావేయబడుతుందని, అందువల్ల ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యాలయ నిర్వహణ, రికార్డుల పరిరక్షణ, సిబ్బంది హాజరు, ప్రజలకు సేవలందించే విధానం వంటి అంశాల్లో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.తనిఖీ సందర్భంగా గుర్తించిన అంశాలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పారదర్శకంగా, సమయపాలనతో సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట.. జిల్లా రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22,(విజన్ ఆంధ్ర)జిల్లాలో చేపట్టిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ లో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్, సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటి వరకు జరిగిన పురోగతిని సమీక్షించి, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందించిన ఓటర్లకు హియరింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో సంబంధిత ఓటర్ల క్లెయిమ్స్, అభ్యంతరాలు త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం ,అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి నిఘా..



కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర)తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం ,అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి పాల్గొన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ పాల్గొన్నారు.ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళి నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సివి ఆనంద్, ఎస్సీ ఎస్టీ కమిషన్స్ చైర్మన్లు, సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న ముఖ్యమంత్రి అధ్యక్షతన చట్టం అమలుపై స్టేట్ లెవల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి అధ్యక్షతన స్టేట్ లెవల్ హైపవర్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి.రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు, విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న సహాయం, పునరావాసంపై సమీక్షలో చర్చ.చట్టంపై అవగాహన కార్యక్రమాలు, కేసుల విచారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులు, మొబైల్ కోర్టుల పనితీరుపై చర్చ చర్చించారు,

## అభివృద్ధి పేరుతో ప్రజాధనం వృధా మాణిక్ గుడలో రైట్ కెనాల్ మరమ్మత్తుల పనులపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలి

### మాణిక్ గూడ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించాలిeÖJ MP TAGS రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాపూరావు డిమాండ్.



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర)కొమరం భీం జిల్లా కేంద్రానికి కుత వేటు దూరంలో గల మాణిక్ గుడా గ్రామంలో కొమరం భీం ప్రాజెక్ట్ రైట్ కెనాల్ మరమ్మత్తుల పేరుతో లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయినట్లు మాజీ పీ మీడియం బాబూరావు అన్నారు,

ఈరోజు మాణిక్ గుడా గ్రామంలో మరమ్మత్తులు చేసిన కాల్వ పనులను ప్రజా సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.. కుడి కాలువ మరమ్మత్తుల పేరుతో ప్రజా ధనం దుర్వినియోగం అయినట్లు వారు ఆరోపించారు అంతేకాకుండా ఇంజనీర్ అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరించడం ద్వారా అతి తక్కువ వర్షం కురవడం వల్ల ఆ కాలువ మట్టి అనేది పూర్తిస్థాయిలో కొట్టుకుపోవడం వలన ఆ గ్రామానికి అంతేకాకుండా సిసి రోడ్డు సైతం పూర్తిస్థాయిలో కొట్టుకుపోయింది, దీనివలన చిన్న పిల్లలు బయటకు రావాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టి బయటకు రావాల్సిన పరిస్థితి ఎవరు జేబులు నింపడానికి అభివృద్ధి పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారో జిల్లా అధికారులు సమాధానం చెప్పాలని వారు అన్నారు ఏదైనా అభివృద్ధి చేపట్టిన మంటే ఆ గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలి కానీ కేవలం జేబులు నింపుకోవడానికి ఒక పనిని చేపట్టి ఆ గ్రామ ప్రజలకు అసౌకర్యం కల్పించడం ఎంతవరకు సమంజసం ఇప్పటికైనా జరిగిన పనులపై పూర్తిస్థాయిలో విజయం జరిపి చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (ఖ్నస్త్రం ) గా డిమాండ్ చేస్తా అన్నాం అంతేకాకుండా ఆ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ గారు వెంటనే సందర్శించి ఆ కాలువ మరో మత్తులకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతా ఉన్నాం.. ఈ కార్యక్రమంలో జ౫ఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ఖ్నస్త్రం జిల్లా కార్యదర్శి నేర్పల్లి అశోక్, ఖపూూ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు కె రాజన్న తదితరులు ఉన్నారు..

## సామరస్యంతో వినాయక పండుగను సంతోషంగా జరుపుకోవాలని

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22,(విజన్ ఆంధ్ర) మంచిర్యాల పట్టణంలో అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయక మండలిని మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని కుల, మతాలకు అతీతంగా సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా అందరూ కలిసి జరుపుకోవాలని, నిమజ్జన ప్రాంతాలలో జాగ్రత్తలు వహించాలని తెలిపారు.అనంతరం అంజనీ పుత్ర ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, డైరెక్టర్లు జిల్లా కలెక్టర్ ను సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర ఎస్టేట్ డైరెక్టర్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మారుతీనగర్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

### సాంస్కృతిక కార్యక్రమాలు,అన్నప్రసాద వితరణ చేసిన అసోసియేషన్



బోడుప్పల్,సెప్టెంబర్22(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి డివిజన్ పరిదిలోనిమారుతీనగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్కు స్థలంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల 25వ వార్షికోత్సవం సందర్భంగా వినాయక మండపం వద్ద ప్రతిరోజూ దీపాలంకరణోత్సవం 81 రకాల ప్రసాదాలతో చెప్పన్ భోగ్ కార్యక్రమం,మహా హారతి నిర్వహిస్తున్నారు.సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీ మాతృశ్రీ అకాడమీ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు,శ్రీ నృత్యాంజలి కూచిపూడి నాట్యాలయం కళాకారుల ప్రత్యేక నాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.అదేవిధంగా మహిళలు, చిన్నారులు, కాలనీవాసుల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తున్నారు.బహుమతుల స్పాన్సర్ గా శుభశ్రీ జువెలరీస్‌కు చెందిన నాగేశ్వర్,మలబార్ గోల్డ్,రాచకొండ ఫ్యాషన్స్ సంస్థలు అందజేశాయి.ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా కాలనీ అసోసియేషన్ ఘనంగా నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గూడూరు పాండురంగారెడ్డి, కార్యదర్శి ముత్తినేని రాజు,ఉపాధ్యక్షులు నన్నపనేని సృజన,సంజీవరెడ్డి,ముఖ్య సలహదారులు కాశిరెడ్డి నారాయణరెడ్డి, దుబ్బాక యాదగిరిరెడ్డి,కోశాధికారి సతీష్,సభ్యులు వెంకటేశ్వరరావు,సత్యనారాయణ,నాగేశ్వరరావు,సంతోష్ నాయక్,సీ హెచ్ శ్రీనివాస్‌తో పాటు అధిక సంఖ్యలో మహిళలు,కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి మండలం నర్సంపల్లి గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన తీరును పరిశీలించిన కలెక్టర్, ఇంటి లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా అందిన సహాయం, ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణ సమయంలో ఎదురైన ఇబ్బందులు, ప్రభుత్వం నుంచి అందిన ప్రోత్సాహం తదితర అంశాలపై లబ్ధిదారులతో మాట్లాడారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హిమబిందు, ఎంపీడీవో హెప్సిబా రాణి, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ రవి, తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మాత శిశు మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22,(విజన్ ఆంధ్ర)జిల్లాలో మాత శిశు మరణాలు జరగకుండా వైద్యులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఎ.ఎన్.ఎం.లు, ఆశా కార్యకర్తలు, మాతా మరణాలు జరిగిన కుటుంబ సభ్యుల సమక్షంలో గత సంవత్సరం 5 మాత మరణాలపై సమీక్ష నిర్వహించి మాత మరణాలు సంభవించిన కారణాలపై వైద్య అధికారులు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాత శిశు మరణాల నివారణకు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. గర్భం దాల్చిన మహిళకు ప్రతినెల వైద్య పరీక్షలు, స్కానింగ్ చేయించాలని, పోషకాహారం అందించాలని, రక్తహీనతతో బాధపడే వారిని గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భం దాల్చిన మహిళలకు సుఖ ప్రసవం జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సురక్షిత ప్రాంతానికి తరలించాలని తెలిపారు. వైద్యులు అందించే సూచనలను ప్రతి గర్భిణీ పాటించేలా వైద్య సిబ్బంది వారికి అవగాహన కల్పించాలని, హై రిస్క్ కలిగిన గర్భిణులను ముందే ఆసుపత్రులకు తరలించాలని తెలిపారు. ప్రసవం జరిగిన తర్వాత బాలింతలు పాటించవలసిన అంశాలపై అవగాహన కల్పించి, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఎ. ఎన్. ఎం.లు, ఆశా కార్యకర్తలు, మాత మరణాలు జరిగిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారానికి సామాజిక విప్లవమే ధ్యేయంగా పోరాడుదాం

**సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

**బీసీ హక్కుల సాధన సమితి జిల్లా బాధ్యులు తోట బిక్షపతి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 ( విజన్ ఆంధ్ర ) : దేశానికి స్వరాజ్యం వచ్చి 79 సంవత్సరాలు గడిచినప్పటికీ బహుజనుల బతుకులు బాగుపడలేదని, అగ్రకుల ఆధిపత్య పాలకవర్గాలను కూల్చడానికి సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని, బహుజన ప్రజాస్వామిక విప్లవమే బహుజనులకు రాజ్యాధికారాన్ని కల్పించగలదని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా బాధ్యులు తోట బిక్షపతి అన్నారు. మంగళవారం బాలసముద్రంలో సిపిఐ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి హనుమకొండ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని సదానందం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, బీసీ హక్కుల సాధన సమితి బాధ్యులు తోట బిక్షపతి హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఏర్పడి 70 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రాజ్యాంగ ఫలాలు అగ్రకులాలే అందుకున్నాయని, బహుజనులకు రాజ్యాంగ పలాలు అందని ద్రాక్ష చేశారనితెలిపారు. అరకొర రిజర్వేషన్లు సంక్షేమ పథకాలు బహుజన పేదలకు వెనుకబడిన వర్గాలకు ఇస్తూ దేశ సంపదను భూమిని పరిపాలన పగ్గాలను ఎగువ కులాల అధిపత్యంలో బందీ కావడాన్ని చేదించడానికి క్రియాశీలమైన ప్రజాస్వామిక పోరాటాలకు బహుజనులు సిద్ధం కావాలని, దానికి బీసీ హక్కుల సాధన సమితి వేదిక కావాలని తెలిపారు. జన గణనలో కుల గణన చేసి జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయింపులు ఉ ండాలని, చట్టసభలలో స్థానిక సంస్థలలో బీసీ జనాభా ఆధారంగా సీట్ల కేటాయింపు ఉండాలని డిమాండ్ చేశారు. విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో 56% రిజర్వేషన్లు కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం ఇస్తామని, ఆచరణలో 27% మాత్రమే ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి వెనుకబడిన బహుజన కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇవ్వాలని, సెంటు గుంట భూమిలేని బహుజనులకు ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సాధన సమితి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ సంఘాన్ని నిర్మాణం చేసుకొనుటకు సభ్యత్వము నిర్వహించి మండల, జిల్లా మహాసభలు చేసుకొని నవంబర్ ఆఖరిలో రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర మహాసభకు సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, బీసీ హక్కుల సాధన సమితి సభ్యులు నాంపల్లి లక్ష్మయ్య, గోపరాజు కుమారస్వామి, కంచెర్ల కుమారస్వామి, అలకుంట యాకయ్య, పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, బైరి భాస్కర్ ఏం.చంద్రశేఖర్, తాటికంటి మమత, గుంటీ రజిత, జెట్టి కృష్ణ, పెనుకుల మధు, తురుక శోభన్, కొత్తపల్లి శ్రీకాంత్, గాండ్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - పాఠశాల విద్యార్థులను తరలించే ఆటోలపై కఠిన నిఘాఅక్రమ ధాబాల తొలగింపునకు చర్యలు



కామారెడ్డి, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, ప్రవదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అటవీ శాఖ జిల్లా అధికారి నీరజ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లాలో రహదారి ప్రమాదాలను నియంత్రించడం, ప్రమాదాల సంఖ్యను తగ్గించడం, వాహనదారులు, పాదచారుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం తదితర అంశాలపై నమావేశంలో సమీక్షించారు.-ఎన్‌హెచ్-44పై ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, యానిమల్ అండర్‌పాస్‌లుఎన్‌హెచ్-44పై పాదచారుల భద్రత కోసం అవసరమైన ప్రాంతాలను గుర్తించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వన్యప్రాణులు, ఇతర జంతువులు రహదారిని సురక్షితంగా దాటేందుకు అవసరమైన ప్రాంతాల్లో యానిమల్ అండర్‌పాస్‌ల ఏర్పాటుపై చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ అవసరమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ... రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి, వాటి నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అనారు. విద్యార్థులను తరలించే ఆటోలపై కఠిన నిఘాపాఠశాల విద్యార్థులను పరిమితికి మించి ఆటోల్లో తరలిస్తున్న ఘటనలపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. నిబంధనలు విరుద్ధంగా ఓవర్‌లోడింగ్‌కు పాల్పడుతున్న ఆటోలపై రవాణా శాఖ అధికారులు ఇప్పటికే జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు.పాఠశాల సమయాల్లో విద్యార్థులను తరలించే ఆటోలపై నిరంతరం నిఘా కొనసాగించాలని, పరిమితికి మించి విద్యార్థులను తరలించే వాహనాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరిమితికి మించి విద్యార్థులను తరలించే ఆటోల్లో తమ పిల్లలను పంపకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.-ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-161పై అక్రమ ధాబాల తొలగింపుజాతీయ రహదారుల వెంట అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అక్రమ ధాబాలపై కూడా సమావేశంలో సమీక్షించారు. ముఖ్యంగా ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-161 వెంట ఉన్న అక్రమ ధాబాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.- ఎన్‌హెచ్-161పై ఇప్పటివరకు 42 అక్రమ ధాబాలకు నోటీసులు జారీ చేయగా, 7 ధాబాలకు రహదారి ప్రవేశ మార్గాలను (యాక్సెస్) తొలగించినట్లు అధికారులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.రహదారి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి వాటిపై తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అన్ని సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# పేషెంట్ల సహాయకుల సౌకర్యార్థం వెయిటింగ్ హాల్

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో పేషంట్ల సహాయకుల వెయిటింగ్ హాలును జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అధికారుల సమక్షంలో ప్రారంభించిన ఎమ్మెల్యే**



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వెయిటింగ్ హాల్‌ను అన్ని వసతులతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.మంగళవారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలో పేషంట్ల సహాయకుల వెయిటింగ్ హాలును జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తదితరుల సమక్షంలో ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మెప్మా, జీడబ్ల్యూఎంసి ఆధ్వర్యంలో వెయిటింగ్ హాల్‌ను నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే పేషంట్లు, వారి సహాయకులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా వెయిటింగ్ హాలు ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఆసుపత్రితో తనకు ఎంతో అనుబంధం ఉందని, తాను కూడా ఇక్కడే జన్మించానని తెలిపారు.ఈ ఆసుపత్రికి చారిత్రక ప్రాధాన్యం ఉందని, ఎంతోమంది ప్రముఖులు, మేధావులు ఇక్కడే జన్మించారని గుర్తుచేశారు. అందువల్ల ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ ఎం ఓ లు, పి పిపి యూనిట్ సిబ్బంది, బ్లడ్ బ్యాంక్, మదర్ మిల్క్ బ్యాంకు సిబ్బంది, పేషంట్ల అటెండెంట్లు,ప్రజలు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో సంచలన మలుపు - అధికారుల నిర్లక్ష్యంతో 113 ఎకరాలు విలీనం

## పాత నక్షా మార్చి అన్యాయం చేశారు - శివారు వెంకటాపూర్ రైతుల ఆందోళన



సిద్దిపేట జిల్లా ప్రతినిధి/ములుగు సెప్టెంబర్22,(విజన్ఆంధ్ర ):మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని సర్వే నంబర్ 325లో గల 388 ఎకరాల భూమిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ పరిధిలో రెవెన్యూ అధికారులు ఐదవ రోజు సర్వేను ముమ్మరం చేశారు.ఏడీ సుదర్శన్ రాథోడ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సేవ్య నాయక్ సమక్షంలో, మర్కుక్ ఎమ్మార్వో సరిత పర్యవేక్షణలో సర్వేయర్లు నాలుగు బృందాలుగా విడిపోయి క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు.ఈ సర్వేలో సంచలన విషయం బయటపడింది. ఫీల్డ్ లో సర్వే జరుగుతుండగానే శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతులు అక్కడికి చేరుకుని తమ ఆవేదనను అధికారుల ముందు వెల్లబుచ్చారు.బిఅధికారుల నిర్లక్ష్యమే కారణం - 113 ఎకరాలు 325లో విలీనంశివారు వెంకటాపూర్ గ్రామ రైతులు ఆరోపిస్తూ అప్పట్లో ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్లే మా గ్రామానికి చెందిన 113 ఎకరాల భూమిని ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో విలీనం చేశారు. దీంతో మా గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు.పాత నక్షా ప్రకారం తమ భూమి సర్వే నంబర్లు 38, 41, 47, 48, 85, 86, 88, 89, 100, 101, 162 ఈ సర్వే నంబర్లు ఉండేవని, ఈ సర్వే నంబర్ల భూమిని ఎర్రవల్లి 325లో కలపడం వల్లే 388 ఎకరాలు అయిందని, నిజానికి ఎర్రవల్లికి ఉండాల్సింది 250 ఎకరాలు మాత్రమేనని రైతులు స్పష్టం చేశారు.బిపాత రికార్డులు మాయం - న్యాయం చేయాలని డిమాండ్బిఅంతకు ముందున్న తమ గ్రామ సర్వే నంబర్లు కూడా ఇప్పుడు రికార్డుల్లో లేవని, పాత నక్షాలు, రికార్డులను మార్చి తమకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు. తమ వద్ద ఉన్న పాత రికార్డులను, పాత నక్షాను మీడియా ముందు చూపించి ఆధారాలుగా చూపారు.తాజాగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో తాము కోల్పోయిన సర్వే నంబర్లను తిరిగి తమ గ్రామమైన శివారు వెంకటాపూర్ శివారులో విలీనం చేయాలని, తమకు న్యాయం చేయాలని శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వాన్ని, రెవెన్యూ అధికారులను వేడుకున్నారు

# 31 రకాల ప్రసాదాలతో శ్రీ సూర్య గణేష్ మండలి ప్రత్యేకత నౌగాం



కాగజ్ నగర్, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర): కొమరం భీం జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని నౌగాం బస్తి వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని నౌగాం బస్తిలోని శ్రీ సూర్య గణేష్ మండలి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి ఏకంగా 31 రకాల వెరైటీ ప్రసాదాలను తయారు చేసి నైవేద్యంగా సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ రకాల సంప్రదాయ పిండి వంటలు, మిఠాయిలు, తీపి పదార్థాలతో పాటు ఇతర ప్రసాదాలను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో సిద్ధం చేసి స్వామివారికి సమర్పించారు. 31 రకాల ప్రసాదాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి గణపతి విగ్రహం ముందు అలంకరించి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఒకే వేదికపై 31 రకాల ప్రసాదాలను ఏర్పాటు చేయడంతో నౌగాం బస్తి ప్రజలు, భక్తులు ఆసక్తిగా వీక్షించారు. చిన్నారులు, మహిళలు, యువతతో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల రాకతో మండలి ప్రాంగణం సందడిగా మారింది. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని మండలి సభ్యులు ఆకాంక్షించారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత కొనసాగాలని కోరుకున్నారు. వినాయక చవితి ఉ త్సవాలను భక్తి, సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించడమే తమ లక్ష్యమని మండలి సభ్యులు తెలిపారు. అందులో భాగంగానే ఈసారి 31 రకాల ప్రసాదాలను తయారు చేసి వినాయకుడికి నైవేద్యంగా సమర్పించినట్లు పేర్కొన్నారు. భక్తుల సహకారంతో ఉత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సూర్య గణేష్ మండలి సభ్యులు, యువత, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు 31 రకాల ప్రసాదాలను పంపిణీ చేశారు.

# జిల్లా మహిళా శక్తి భవన పనులు పరిశీలించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర బ్యూరో):సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న జిల్లా ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు.భవనం లోపల, బయట కార్యాలయాలు, డార్మిటరీ, కిచెన్, సమావేశ మందిరం తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భవన ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని, మిగిలిన పనులను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

## 1,000 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు.. డీజేలు, టపాసులకు అనుమతి లేదు




ా కొత్తగూడెం బ్యూరో, సెప్టెంబర్ 23(విజన్ ఆంధ్ర)జిల్లాలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు.జిల్లావ్యాప్తంగా సుమారు 1,000 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నిమజ్జన శోభాయాత్రలు జరిగే ప్రధాన మార్గాలు, నిమజ్జన ప్రదేశాలు, రద్దీ, సున్నిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భద్రాచలం నిమజ్జనం ఘాట్ వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ వెల్లడించారు. రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్, శోభాయాత్రల క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.శోభాయాత్రల్లో డీజేలు, అధిక శబ్దాన్ని కలిగించే సౌండ్ సిస్టమ్స్, టపాసులకు అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని, నిమజ్జన సమయంలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.నిమజ్జన ప్రదేశాల్లో గజ ఈతగాళ్లు, రెస్క్యూ సిబ్బంది, అత్యవసర సేవల బృందాలు, రక్షణ పరికరాలను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదకర నీటి ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.గణేష్ మండపాల నిర్వాహకులు, శోభాయాత్ర నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ కోరారు. గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# కాగజ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో డీఐజీ తనిఖీ గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ బందోబస్తు చేపట్టాలి

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను కాళేశ్వరం జోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, సిబ్బంది పనితీరును సమీక్షించారు. స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల వివరాలు, సీసీటీఎన్ఎస్ నిర్వహణ తీరును పరిశీలించారు. పట్టణంలో నమోదవుతున్న నేరాలు, శాంతిభద్రతల పరిస్థితిపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, వాటిపై సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ బాధితులకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్ వ్యక్తులు, నేరచరిత్ర కలిగిన వారిపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 25న నిర్వహించనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్ల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలు శాంతియుతంగా గణేష్ నిమజ్జనం నిర్వహించేలా పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఐజీ సూచించారు. ఈ తనిఖీలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకోవాలి -సర్పంచ్ భవానీ నవీన్ కుమార్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22: (విజన్ ఆంధ్ర)ప్రభుత్వపాఠశాలల్లోని పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియం చేసుకోవాలని సర్పంచ్ భవాని నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం రామంచ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన స్కూల్ డ్రెస్ లను ఎపిపిసి ఛైర్పర్సన్ ప్రేమలత,ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, కార్యదర్శి శేఖర్ ఆనంద చారిలతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా యూనిఫాంలు, నోట్ బుక్స్, మధ్యాహ్నం భోజనంలను అందిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టేందుకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను అలవర్చు కోవాలని అన్నారు. ఈకార్యక్రమంలోఉ పాధ్యాయులు సునీత, ఆబెద బేగం, నాగమణి , యాదయ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.పాఠశాలల్లోని పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియంచేసుకోవాలని సర్పంచ్ భవాని నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం రామంచ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన స్కూల్ డ్రెస్ లను ఎపిపిసి ఛైర్పర్సన్ ప్రేమలత,ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, కార్యదర్శి శేఖర్ ఆనంద చారిలతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా యూనిఫాంలు, నోట్ బుక్స్, మధ్యాహ్నం భోజనంలను అందిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టేందుకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను అలవర్చు కోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఉ పాధ్యాయులు సునీత, ఆబెద బేగం, నాగమణి , యాదయ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 4న జరిగే మాల విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగ సభను విజయవంతం చేయాలి



అడ్డగూడూరు, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర): రోస్టర్ సవరణ సాధనకై అక్టోబర్ 4న ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఠాగూర్ ఆడిటోరియంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, మాల సంఘాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ ఆధ్వర్యంలో నిర్వహించే మాల విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల సంఘం నేతలు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తక్కువ జనాభా కలిగిన మాలలను రాష్ట్ర ప్రభుత్వం వెనుకబాటుకు గురి చేస్తే సహించేది లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రసంగాలు మానుకొని మాలలకు జరుగుతున్న అన్యాయం పట్ల వెంటనే స్పందించి రోస్టర్ సవరణ విధానాన్ని తక్షణమే పరిష్కరించి మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు పిల్లి గంగయ్య, ఉ ప్పుల సైదులు, ఎలిజాల ప్రవీణ్, నీలం ప్రవీణ్ కుమార్, కరుణాకర్, శ్రీకాంత్, ప్రశాంత్, సతీష్, ప్రవీణ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : బెజ్జం కిక్మండలంలోని బేగంపేట, గూడెం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను మాజీ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడివారిపరిస్థితులను తెలుసుకున్నారు. రసమయి బాలకిషన్ వెంట మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, శ్రీనివాస్ గుప్తా, కనగండ్ల తిరుపతి, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, మానకొండూరు సోషల్ మీడియా ఇంచార్జ్ ఎల శేఖర్ బాబు, గూడెం ఉపసర్పంచ్ యాలాల పరుశురాం, కొరివి తిరుపతి, బుర్ర అంజయ్య గౌడ్, బెజ్జంకి శంకర్, పోచయ్య, శ్రీనివాస్ గౌడ్, జనగాం రాజ్ కుమార్, కనకయ్య గొడుగు, కనకయ్య, ముత్యాల వెంకటరెడ్డి, గౌరయ్య, తిరుపతి, సుధాకర్, మల్లేశం, బెజ్జంకి రఘు, బెజ్జంకి రాజమల్లు, బాబు, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటలను కాపాడేందుకు జూరాల డ్యామ్ నీటిని విడుదల చేయాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కి వినతి**

**- టిజిఎస్ జిడిసిఎఫ్ఎల్. చైర్మన్ సరిత తిరుపతయ్య**



గద్వాల సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ఎల్-నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి సమస్యను ఎదుర్కొంటున్న రైతుల పంటలను కాపాడేందుకు జూరాల డ్యామ్ నీటిని విడుదల చేయాలి గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, టిజిఎస్ జిడిసిఎఫ్ఎల్. చైర్మన్ సరిత తిరుపతయ్య జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గద్వాల ప్రాంతంలోని రైతులు ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పాటు, ఎల్-నినో ప్రభావం కారణంగా నీటి లభ్యత గణనీయంగా తగ్గిపోయింది. భూగర్భ జలాలు కూడా అడుగంటడంతో రైతులు తమ పంటలకు అవసరమైన సాగునీటిని అందించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో వందలాది మంది రైతులు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం పంటలు కీలక దశలో ఉన్నందున, సకాలంలో సాగునీరు అందకపోతే పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కావున రైతుల సామూహిక సమస్యను దృష్టిలో ఉంచుకొని, జూరాల డ్యామ్ (ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు) నుండి అవసరమైన నీటిని సాగునీటి కోసం విడుదల చేయడానికి సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేయవలసిందిగా మనవి చేశారు. అలాగే, నీటి విడుదల, పంపిణీ విషయంలో రైతుల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నీరు అందడం ద్వారా ఈ ప్రాంతంలోని వేలాది ఎకరాల పంటలను కాపాడుకోవడంతో పాటు, అనేక మంది రైతు కుటుంబాల జీవనోపాధిని రక్షించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలకు రాష్ట్ర స్థాయి ఎంపికలు

**- జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి టి. రామలింగేశ్వర్ గౌడ్**

గద్వాల సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జిల్లా స్థాయి ట్రయల్స్‌లో ఎంపికైన క్రీడాకారులకు రాష్ట్ర స్థాయి ఎంపిక ట్రయల్స్ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి టి. రామలింగేశ్వర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలు 202627కు సంబంధించి సెప్టెంబర్ 3,2026న గద్వాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. జిల్లా స్థాయి ఎంపిక ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులకు రాష్ట్ర స్థాయి ఎంపిక ట్రయల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి సెలక్షన్ ట్రయల్స్ సెప్టెంబర్ 24,25 తేదీలలో హైదరాబాద్‌లోని జిమ్‌ఖానా గ్రౌండ్స్, లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయి ట్రయల్స్‌లో ఎంపికైన అభ్యర్థులు నిర్ణీత తేదీల్లో రాష్ట్ర స్థాయి సెలక్షన్ ట్రయల్స్‌కు తప్పనిసరిగా హాజరు కావాలని, సంబంధిత క్రీడాకారులు ఈ విషయాన్ని గమనించి సకాలంలో అవసరమైన పత్రాలు, క్రీడా సామగ్రితో హాజరు కావాలని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి సూచించారు.

# పెంచికల్పేట్ మండలంలో విద్యార్థుల ధర్నా

- ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ రోడ్డుపై బైఠాయింపు



పెంచికల్పేట్, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర): పెంచికల్పేట్ మండలం నుంచి సలుగుపల్లి వరకు ఉన్న రహదారి గుంతలమయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆరోపిస్తూ లోడుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు మంగళవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. రహదారి అధ్వానంగా ఉండటంతో ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు కురిసిన సమయంలో రహదారిపై ఉన్న గుంతల్లో నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ద్విచక్ర వాహనదారులు, గ్రామస్థులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రహదారి సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని విద్యార్థులు ఆరోపించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి "ఎమ్మెల్యే డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. పెంచికల్పేట్‌సలుగుపల్లి రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారులు లేదా ప్రజాప్రతినిధులు సంఘటనా స్థలానికి చేరుకుని రహదారి సమస్యను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చే వరకు తమ ధర్నాను విరమించేది లేదని విద్యార్థులు స్పష్టం చేశారు. రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి విద్యార్థులు, గ్రామస్థుల ఇబ్బందులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

# అర్హులైన దివ్యాంగులందరికీ సదరం ధ్రువపత్రాలు.

**- దివ్యాంగుల ధ్రువీకరణకీ ప్రత్యేక వైద్య శిబిరం**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర బ్యూరో) : అర్హులైన దివ్యాంగులకు సదరం ధ్రువపత్రాలు మంజూరు చేసేందుకు, ధ్రువీకరణ ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు వైద్య పరీక్షల కోసం ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో మంగళవారం గద్వాలలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద మానసిక సమస్యలున్న దివ్యాంగులకు నిర్వహిస్తున్న ప్రత్యేక మెగా సదరం శిబిరంను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడి వైద్యులు, అధికారులతో మాట్లాడి తగు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ మానసిక వైకల్యంకు సంబంధించిన కేసులను ప్రత్యేకంగా మానసిక వైద్య నిపుణులు పరీక్షించి, సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. మానసిక వైకల్యానికి సంబంధం లేని ఇతర వైద్య సమస్యలతో వచ్చిన వారిని జనరల్ మెడిసిన్ విభాగానికి రిఫర్ చేసి, సంబంధిత వైద్యులు పరీక్షించి నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. పక్షవాతం, ఇతర శారీరక అనారోగ్యాలు వంటి సమస్యలకు మానసిక వైకల్య ధ్రువీకరణ ఇవ్వడం సాధ్యం కాదని, అటువంటి వారు సంబంధిత వైద్య విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రతి కేసును సంబంధిత వైద్యులు పూర్తిగా పరిశీలించిన అనంతరం మాత్రమే ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చిన దివ్యాంగులకు టోకెన్ నంబర్లు కేటాయించి, సీరియల్ నంబర్ ప్రకారం లోపలికి పంపించి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. శిబిరంలో అందుబాటులో ఉన్న స్లాట్లకు అనుగుణంగా లబ్ధిదారులను క్రమబద్ధీకరిస్తూ, రద్దీ లేకుండా ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశామన్నారు. శిబిరం వద్ద అనవసరమైన రద్దీ లేకుండా, మానసిక వైకల్యానికి సంబంధించిన వారు మాత్రమే సంబంధిత విభాగంలో నమోదు చేసుకునేలా సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న 92 మంది దివ్యాంగుల్లో 58 మంది చిన్నారులు ఉన్నారని ఈనెల 23వ తేదీన కూడా శిబిరం ఉంటుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో డిఆర్డిఓ ముషాహిదా బేగం, డిపిఎం అరుణ, ఏపిఎం భీమన్న, డా. హేమలత, డా. ప్రదీప్, తదితరులున్నారు.

# అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌కు శంకుస్థాపన



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 ( విజన్ ఆంధ్ర ) : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పెద్దమ్మగడ్డ కాలనీకి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రూ.1.43 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌కు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పెద్దమ్మగడ్డ ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని వెనుకబడిన ప్రాంతంగా ఉందన్నారు. గతంలో ఈ ప్రాంతాన్ని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నారే తప్ప, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలనే ఆలోచనతో ఎవరూ ముందుకు రాలేదని పేర్కొన్నారు. ప్రజలకు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఈ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు రూ.1.43 కోట్లతో నిర్మిస్తున్న ఈ ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండేలా, శాశ్వతంగా వైద్య సేవలు అందేలా సంబంధిత అధికారులతో ఇప్పటికే మాట్లాడినట్లు వెల్లడించారు. పెద్దమ్మగడ్డ అభివృద్ధికి హెల్త్ సెంటర్‌తో పాటు రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కూడా ప్రాధాన్యత ఇస్తామని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను కూడా పరిశీలించి, అందుకు అవసరమైన నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెద్దమ్మగడ్డ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో డిజిటల్ విద్యా వనరులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లాలోని 29 పాఠశాలలకు 190 ల్యాప్ టాప్ ల పంపిణీ.**

**- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక**



నారాయణపేట, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు అందిస్తున్న సహకారాన్ని పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు. మంగళవారం నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవా భారతి ఆధ్వర్యంలో సీఎస్ఆర్ ఇనిషియేటివ్ డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 29 ఉన్నత పాఠశాలలకు ల్యాప్‌టాప్‌లు, డిజిటల్ విద్యా సామగ్రిని జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలు, విద్యార్థుల సంఖ్యను పరిశీలిస్తే నారాయణపేట జిల్లాకు విద్యారంగంలో ప్రత్యేక అవసరాలు, విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు తమ చదువుల కోసం ప్రధానంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులపై ఆధారపడుతున్నందున, వారికి మెరుగైన విద్యా వనరులు అందించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. సేవా భారతి వంటి సంస్థలు, సీఎస్ఆర్ నిధుల ద్వారా విద్యారంగానికి అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. గతంలో ప్రారంభమైన ల్యాప్‌టాప్‌ల అందజేత కార్యక్రమం కొంతకాలం సమన్వయం లోపంతో ముందుకు సాగలేదని, ప్రస్తుతం సంస్థ ప్రతినిధులతో సమన్వయం పూర్తవడంతో కార్యక్రమం తిరిగి కొనసాగడం సంతోషకరమన్నారు. పాఠశాలలకు అందించిన ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, ఇతర డిజిటల్ వనరులను కేవలం భద్రపరచకుండా విద్యార్థుల అభ్యసనకు నిరంతరం వినియోగించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించేందుకు కొంత అదనపు సమయం కేటాయించాలని కోరారు. భవిష్యత్ విద్యా విధానాల్లో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధస్సు (ఏఐ) కీలక పాత్ర పోషించే అవకాశం ఉన్నందున విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించడం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు. కొత్త సాంకేతికతపై విద్యార్థులకు భయం లేకుండా, వాటిని స్వయంగా ఉపయోగించేలా పాఠశాల స్థాయి నుంచే ప్రోత్సహించాలని సూచించారు. నారాయణపేట జిల్లాలో విద్యారంగంలో ఇప్పటికే అనేక సీఎస్ఆర్ కార్యక్రమాలు అమలవుతున్నాయని, భవిష్యత్‌లోనూ మరిన్ని సంస్థల సహకారాన్ని జిల్లాకు తీసుకురావడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు నారాయణపేట జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి మరింతగా భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనలో చురుకుగా పనిచేస్తున్నారని, ప్రాథమిక విద్యా సామర్థ్యాల( ఎఫ్ ఎల్ ఎన్)తో పాటు పదో తరగతి ఫలితాల్లోనూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా కృషి చేస్తున్నారని తెలిపారు. సేవా భారతి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. అందించిన ల్యాప్‌టాప్‌లు, డిజిటల్ సామగ్రిని పూర్తిస్థాయిలో వినియోగించి విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, ఎంఈవో బాలాజీ, పాలమూరు సేవా భారతి సభ్యులు రాందేవ్ రెడ్డి, కిషన్ జీ, గ్రామ సర్పంచి సంగీత రాములు, ఉప సర్పంచి లక్ష్మణ్, పాఠశాల హెచ్ ఎం భారతీ, ఆర్ ఎస్ ఎస్ పాలమూరు కార్యవాహ మ్యాడమ్ ప్రభాకర్, ఆయా పాఠశాల హెచ్ ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేద్దాం

**- ఆదివాసీ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు కు దరఖాస్తులు స్వీకరణ**



నారాయణపేట , సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : ఆదివాసీ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు ఆదివాసీ సమాజంలో కొత్త నాయకత్వాన్ని తయారు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు శ్రీ కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులు గా రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ వి.లింగం నాయక్,రాష్ట్ర పరిశీలకులు శ్రీను నాయక్, పాల్గొన్నారు. ఆదివాసీ కాంగ్రెస్ కమిటీల నియామకానికి నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు శ్రీను నాయక్ మాట్లాడుతూ, సంఘటన్ సృజన్ అభియాన్ ఉద్దేశం కేవలం కమిటీల ఏర్పాటు మాత్రమే కాదని, పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను గుర్తించి వారికి అవకాశాలు కల్పిస్తామన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆదివాసీ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని, రాజ్యాంగం,ఆదివాసీ హక్కులు,పీసా, అటవీ హక్కుల చట్టాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించాలని సూచించారు. పదవి పొందడం కంటే బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడమే ముఖ్యమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ వంటి ప్రతిపక్షాల విమర్శలకు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ విధానాలు, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి వారికి గట్టిగా సమాధానం ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ వి. లింగం నాయక్ మాట్లాడుతూ, దీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి సంస్థాగతంగా తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పదవులు పొందిన నాయకులు గ్రామస్థాయిలో ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆదివాసీ మహిళలు, పేదలు,చిన్న వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఆదివాసీల హక్కులు, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయ విమర్శలను ఎదుర్కొంటూ ప్రజా సమస్యలపై కాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యంగా పనిచేయాలని అన్నారు. డీసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నారాయణపేట జిల్లాలో ఆదివాసీ కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పటిష్టంగా నిర్మించడమే లక్ష్యమన్నారు. ప్రతి గ్రామంలోని ఆదివాసీ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని మండల, జిల్లా స్థాయికి తీసుకెళ్లే వ్యవస్థను ఏర్పాటు చేయాయడం జరుగుతుందన్నారు. పదవులు పొందిన ప్రతి నాయకుడు బాధ్యతతో పనిచేస్తూ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆదివాసీలు, ఎస్సీలు,అట్టడుగు వర్గాల అభివృద్ధి, హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలకు ప్రజా సమస్యల పరిష్కారం,పార్టీ కార్యక్రమాల ద్వారా సమాధానం ఇవ్వాలని అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఆదివాసీ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు చేస్తామని,కమిటీల్లో బాధ్యతలు పొందే నాయకులు కేవలం హోదాలకు పరిమితం కాకుండా గ్రామస్థాయిలో ప్రజల మధ్య పనిచేసి సంస్థాగత నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తల నుంచి నాయకత్వాన్ని వెలికితీయడం, ఆదివాసీ హక్కులపై అవగాహన పెంచడం, ప్రజా సమస్యలను పరిష్కారం వైపు తీసుకెళ్లడం, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.సలీం, ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అనిల్ నాయక్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు శరణ్ నాయక్, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గాజుల శివకుమార్,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గొల్ల. కృష్ణయ్య, విజయ్ నాయక్, శ్రీధర్ నాయక్,సర్పంచ్ లు శ్రీధర్ నాయక్, సురేష్ నాయక్, కృష్ణ నాయక్, తిరుపతి నాయక్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# వినాయకుడిని పూజిస్తే సకల విఘ్నాలుతొలగుతాయి.

**- మాజీ ఎమ్మెల్యే సతీమణి స్వాతి రెడ్డి**



నారాయణపేట, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : శ్రీ వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల విఘ్నాలు తొలగి, ప్రజలకు శుభం కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మూడో వార్డులో నీ శ్రీనగర్ కాలనీలో వినాయకుని మండపం వద్ద స్వాతి రెడ్డి కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ ఏడవ వార్డు కౌన్సిలర్ భరత్ కౌన్సిలర్ సత్య రఘుపాల్ రెడ్డితో కలిసి గణనాధుని పూజలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా వినాయకుడికి పుష్పాలు, పత్రాలతో పూజలు చేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కాలనీవాసులు స్వాతి రెడ్డి కౌన్సిలర్లకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వాతి రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆమె నిర్వాహకులను కోరారు. అనంతరం వినాయక మంటపం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయసాగర్ సుదర్శన్ రెడ్డి ప్రతాపరెడ్డి అట్టు కన్నా జగదీష్ అమ్మపల్లి శిరీష అనంతరెడ్డి లక్ష్మారెడ్డి రాజేశ్వరి లక్ష్మి రమాదేవి రజిత లలిత లతోపాటు శ్రీనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# హిందీ ప్రచార సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు



నారాయణపేట, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర) : నారాయణ పేట జిల్లా కేంద్రంలోని హిందీ ప్రచార సమితి ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు హిందీ దినోత్సవం సందర్భంగా నిర్వహించారు. ఈ రోజు 6,7 తరగతుల విద్యార్థులకు చిత్రలేఖనం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రము, పదవ తరగతి విద్యార్థులకు సంస్కృతి దర్పణం - హిందీ భాష,ఇంటర్ విద్యార్థులకు దేశ అభివృద్ధి లో యువకుల పాత్ర మరియు బాధ్యత ,డిగ్రీ విద్యార్థులకు కృతిమ మేధస్సు యుగంలో హిందీ ప్రాసంగికత అనే అంశాలపై వ్యాస రచన మరియు పదవ తరగతి విద్యార్థులకు వాతావరణ కాలుష్యం - రాబోయే తరానికి హెచ్చరిక, ఇంటర్ విద్యార్థులకు మాదక ద్రవ్య రహిత సమాజాన్ని సృష్టించడానికి మీరు ఏ చర్యలు సూచిస్తారు, డిగ్రీ విద్యార్థులకు కృత్రిమ మేధా హిందీ భాషను ప్రపంచ భాషగా మార్చగలదా? అనే అంశాలపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. రేపు 8,9,10 తరగతి హిందీ పాఠ్యాంశాల నుండి ప్రతి పాఠశాల నుండి మూడు తరగతులకు ఒకరి చొప్పున ముగ్గురు విద్యార్థులు కలిపి ఒక టీం గా క్విజ్ పోటీలు, హిందీ భావాత్మక పాటల పోటీలు మరియు డిక్టేషన్ పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందచేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సమితి కార్యదర్శి అంబర్నాథ్ కాంబ్లే, సహ కార్యదర్శి సుకుదేవ్, ఉపాధ్యాయులు శంకర్, బల్వీర్, హెచ్. నర్సింహా, దీపక్ చిల్లాల్ , మోనప్ప, ఉజ్వల, రేఖా, ఇంద్రజా, పూర్ణిమ మరియు వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులు లింగాల కేదారి-పుష్పలత కుటుంబానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం..!



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 ( విజన్ ఆంధ్ర ) :హనుమకొండలో సాధారణ హోటల్ నడుపుతూ, వ్యాపార కోణంతో కాకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించి... ఉద్యమకారులకు ఉచితంగా ఆహారం అందించి, స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన గొప్ప మానవతావాదులు దివంగత లింగాల కేదారి-పుష్పలత దంపతులు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, దానిని వృథా చేయకూడదని అవగాహన కల్పించిన మహానుభావులు ఆ పుణ్యదంపతులు. లింగాల కేదారి-పుష్పలత దంపతుల అపూర్వమైన సేవలకు గుర్తింపుగా వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.10 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేయడం జరిగింది. వారు అందించిన గొప్ప సేవలకు గుర్తుగా ప్రభుత్వం అందించే చిరు నివాళిగా దీనిని భావిస్తున్నాను. లింగాల కేదారి వంటి వ్యక్తుల స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా తక్కువ ధరకు వీలైనంత ఎక్కువ మందికి భోజనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుంది.

# ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో సంచలన మలుపు

- అధికారుల నిర్లక్ష్యంతో 113 ఎకరాలు విలీనం
- పాత నక్షా మార్చి రైతులకు అన్యాయం
- శివారు వెంకటాపూర్ రైతుల ఆందోళన



సిద్దిపేట జిల్లా ప్రతినిధి/ములుగు సెప్టెంబర్22,(విజన్ఆంధ్ర ): మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని సర్వే నంబర్ 325లో గల 388 ఎకరాల భూమిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ పరిధిలో రెవెన్యూ అధికారులు ఐదవ రోజు సర్వేను ముమ్మరం చేశారు. ఏడీ సుదర్శన్ రాథోడ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సేవ్య నాయక్ సమక్షంలో, మర్కూక్ ఎమ్మార్వో సరిత పర్యవేక్షణలో సర్వేయర్లు నాలుగు బృందాలుగా విడిపోయి క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. ఈ సర్వేలో సంచలన విషయం బయటపడింది. ఫీల్డ్ లో సర్వే జరుగుతుండగానే శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతులు అక్కడికి చేరుకుని తమ ఆవేదనను అధికారుల ముందు వెల్లబుచ్చారు.

**అధికారుల నిర్లక్ష్యమే కారణం - 113 ఎకరాలు 325లో విలీనం**

శివారు వెంకటాపూర్ గ్రామ రైతులు ఆరోపన ప్రకారం.. అప్పట్లో ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్లే మా గ్రామానికి చెందిన 113 ఎకరాల భూమిని ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో విలీనం చేశారు. దీంతో మా గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పాత నక్షా ప్రకారం తమ భూమి సర్వే నంబర్లు 38, 41, 47, 48, 85, 86, 88, 89, 100, 101, 162 ఈ సర్వే నంబర్లు ఉండేవని, ఈ సర్వే నంబర్ల భూమిని ఎర్రవల్లి 325లో కలపడం వల్లే 388 ఎకరాలు అయిందని, నిజానికి ఎర్రవల్లికి ఉండాల్సింది 250 ఎకరాలు మాత్రమేనని రైతులు స్పష్టం చేశారు.

**పాత రికార్డులు మాయం న్యాయం చేయాలని డిమాండ్**

అంతకు ముందున్న తమ గ్రామ సర్వే నంబర్లు కూడా ఇప్పుడు రికార్డుల్లో లేవని, పాత నక్షాలు, రికార్డులను మార్చి తమకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు. తమ వద్ద ఉన్న పాత రికార్డులను, పాత నక్షాను మీడియా ముందు చూపించి ఆధారాలుగా చూపారు. తాజాగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో తాము కోల్పోయిన సర్వే నంబర్లను తిరిగి తమ గ్రామమైన శివారు వెంకటాపూర్ శివారులో విలీనం చేయాలని, తమకు న్యాయం చేయాలని శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వాన్ని, రెవెన్యూ అధికారులను వేడుకున్నారు.

# వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా,సెప్టెంబర్ 22,(విజన్ ఆంధ్ర); ఆదిలాబాద్ లో పర్యటించి, స్వల్ప విరామం కొరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టియానా జె. చోంగ్తూ లకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో మంత్రి సమావేశమయ్యి, వివిధ అంశాలపై చర్చించారు. మంత్రికి స్వాగతం పలికినవారిలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, వైద్యారోగ్య శాఖ అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు.

# మల్యాలపల్లి వద్ద అండర్‌పాస్‌కు గ్రీన్ సిగ్నల్!!

- రామగుండం వాసుల కల నెరవేరే వేళ
- గేటు కష్టాలకు శాశ్వత పరిష్కారం
- ఎంపీ వంశీ కృష్ణ చొరవ.. ఎన్టీపీసీ హామీ
- రెండు గ్రామాలకు మెరుగుకానున్న రోడ్డు కనెక్టివిటీ



పెద్దపల్లి బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర): ఏళ్ల తరబడి రైల్వే గేటు వద్ద నిత్యం నరకయాతన అనుభవిస్తున్న పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మల్యాలపల్లి, భద్రిపల్లి ప్రజల కష్టాలకు ఇక చెల్లు చీటీ పడనుంది. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో మల్యాలపల్లి వద్ద లైట్ హైట్స్ సబ్‌వే నిర్మాణానికి మార్గం సుగమమైంది. పారిశ్రామిక, నివాస ప్రాంతాల నడుమ ఉన్న ఈ మార్గంలో లెవెల్ క్రాసింగ్‌కు బదులు అండర్‌పాస్ నిర్మిస్తేనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ ప్రతిపాదనపై ఎన్టీపీసీ ఉన్నతాధికారులతో ఎంపీ ప్రత్యేకంగా చర్చించగా, నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామని జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ హామీ ఇచ్చారు. కేవలం సబ్‌వేనే కాకుండా, రెండు గ్రామాలకు కలిపేలా విశాలమైన అప్రోచ్ రోడ్డును కూడా నిర్మిస్తామని స్పష్టం చేశారు. దీంతో గేటు పడిన ప్రతిసారీ గంటల తరబడి నిరీక్షించే దుస్థితి తొలగి, రాకపోకలు సాఫీగా సాగనున్నాయి. గత దశాబ్ద కాలంగా నిధులకు నోచుకోని ఈ ప్రాంతంలో ఇప్పుడు అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రతి పనిని తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. వెంకటస్వామి ఆశయాల స్ఫూర్తితో, ప్రజల ఆశీర్వాదంతో రామగుండం రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# నిమజ్జనానికి నిఘా.. ట్రాఫిక్‌కు పకడ్బందీ ఏర్పాట్లు!

- కట్టమైసమ్మ (లింగం) చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ సీపీ
- రద్దీ నియంత్రణకు బారికేడ్లు, ట్రాఫిక్ మళ్లింపులు.. పార్కింగ్ ఏర్పాట్లు
- నిమజ్జన వాహనాలు, సాధారణ వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర): గణేష్ నిమజ్జనోత్సవాల నేపథ్యంలో సూరారం పరిధిలోని కట్టమైసమ్మ (లింగం) చెరువు వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చేపట్టిన ఏర్పాట్లను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిమజ్జన మార్గాల్లో వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ మళ్లింపులను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. నిమజ్జన విగ్రహాలతో వచ్చే వాహనాలకు అనువైన పార్కింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు సాధారణ వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భారీ వాహనాలను అవసరమైన ప్రాంతాల్లో మళ్లించి ట్రాఫిక్ రద్దీని నియంత్రించాలని తెలిపారు. నిమజ్జన వాహనాలు నిర్దేశిత మార్గాల్లో సజావుగా వెళ్లేలా చర్యలు చేపట్టడంతో పాటు అత్యవసర వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీసు, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిమజ్జన మార్గాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన మేరకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ×× ఎస్. శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్, ఏడీసీపీ ట్రాఫిక్×× వీరన్న, జీడిమెట్ల ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ వై. వెంకటేశ్వర్ రావు, సూరారం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ బాలరాజు, జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి. నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పని తక్కువ... బడ్జెట్ ఎక్కువ..!

- సూర్యాపేటలో నిమజ్జన ఖర్చులపై అనుమానాలు
- వినాయక నిమజ్జన ఏర్పాట్లలో రూ.16.50 లక్షల అంచనా..!
- పని ఖర్చు నిష్పత్తిపై ప్రజల్లో చర్చ
- బిల్లులు, వర్క్‌ఆర్డర్లు, కొలతలు బయటపెడితే అసలు లెక్క తేలేనా..?
- బడ్జెట్కు తగ్గట్టుగా పనులు జరుగుతున్నాయా..




సూర్యాపేట సెప్టెంబర్ 22:(విజన్ ఆంధ్ర) : వినాయక నిమజ్జన ఏర్పాట్ల పేరుతో సూర్యాపేట మున్సిపాలిటీలో చూపినట్లు పేర్కొంటున్న ఖర్చుల అంచనాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించి పనుల పరిమాణం,వాటికి ప్రతిపాదించిన వ్యయాల మధ్య వ్యత్యాసం




ఉందా..? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.సద్దలచెరువు కట్ట వద్ద మూడు భారీ క్రేన్ల ఏర్పాటుకు రూ.8 లక్షలు, లైటింగ్‌కు రూ.2 లక్షలు, తాగునీరు, సౌండ్ సిస్టం, టెంట్లు, కుర్చీలు, ఐడీ కార్డులు, బారికేడ్లకు రూ.2 లక్ష, మున్సిపల్ సిబ్బంది భోజనాలకు రూ.1 లక్ష, ప్రధాన రహదారుల్లో గుంతల పూడ్చివేతకు గ్రావెల్,స్టోన్ డస్ట్ కోసం రూ.3 లక్షలు, నిమజ్జనం అనంతరం తేలియాడే విగ్రహాల స్టాండ్లు, కర్రల తొలగింపునకు రూ.50 వేల వరకు ఖర్చు చూపినట్లు కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపినట్లు .సమాచారం..ఈ లెక్కల ప్రకారం మొత్తం అంచనా వ్యయం సుమారు రూ.16.50 లక్షలుగా ఉంది. అయితే ఇంత భారీ మొత్తంలో ఖర్చు ప్రతిపాదించినప్పుడు వాస్తవంగా ఎన్ని పనులు జరిగాయి..? ప్రతి పనికి ఎంత మొత్తం చెల్లించారు..? అంచనా మొత్తానికి, వాస్తవ బిల్లులకు మధ్య ఎంత తేడా ఉంది..? అనే అంశాలపై స్పష్టత అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మూడు క్రేన్ల ఏర్పాటుకు రూ.8 లక్షల అంచనా ఉండటంతో ఈ ఖర్చు ఎలా నిర్ణయించారు..? క్రేన్ల వినియోగ కాలం ఎంత..? అద్దె రేటు ఎంత..? అనే వివరాలు బయటకు వస్తే ఖర్చుపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.దకాగితాలపై చూపిన పనులు క్షేత్రస్థాయిలో పూర్తిగా జరిగాయా..? వాటి పరిమాణాన్ని ఎవరు కొలిచారు..? నాణ్యతను ఎవరు ధృవీకరించారు..? అనే ప్రశ్నలు కూడా ముందుకు వస్తున్నాయి. వర్క్‌ఆర్డర్లు, అంచనా పత్రాలు, కొలత పుస్తకాలు, బిల్లులు, చెల్లింపు వివరాలను మున్సిపాలిటీ వెల్లడిస్తే ఖర్చులపై నెలకొన్న చర్చకు స్పష్టత వచ్చే అవకాశం ఉంది.నిమజ్జన ఏర్పాట్లు ప్రజా ప్రయోజన కార్యక్రమమే అయినప్పటికీ, ప్రజాధనం



ఖర్చవుతున్నందున ప్రతి ఖర్చుకు సరైన రికార్డు, విధి విధానాలు, పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉంది. ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు పూర్తి వివరాలు వెల్లడిస్తారా..? అనేది వేచి చూడాలి.

**రూ.16.50 లక్షల అంచనా ఏ ప్రాతిపదికన..?**

నిమజ్జన ఏర్పాట్లకు రూ.16.50 లక్షల అంచనా ఎలా రూపొందించారు? పనుల వారీగా వ్యయ అంచనాలను ఎవరు సిద్ధం చేశారు?

**మూడు క్రేన్లకు రూ.8 లక్షలు ఎలా నిర్ణయించారు..?**

మూడు క్రేన్ల ఏర్పాటుకు రూ.8 లక్షలు కేటాయించినట్లు తెలుస్తోంది. క్రేన్ల అద్దె, వినియోగ సమయం, రవాణా తదితర వివరాల ఆధారంగా ఈ మొత్తం నిర్ణయించారా?

**టెండర్ ప్రక్రియ ఎలా జరిగింది..?**

నిమజ్జన ఏర్పాట్లలో ఏయే పనులకు టెండర్లు పిలిచారు..? ఏ పనులను వర్క్‌ఆర్డర్ లేదా ఇతర విధానంలో చేపట్టారు..?

**చివరగా వాస్తవ ఖర్చు ఎంత..?**

అంచనా వ్యయానికి, వాస్తవంగా చేసిన ఖర్చుకు మధ్య తేడా ఎంత ఉంది..? పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులు, చెల్లింపుల వివరాలు ఏమిటి..?

**ప్రజలకు లెక్కలు వెల్లడిస్తారా..?**

ప్రజాధనం వినియోగం నేపథ్యంలో పనుల అంచనాలు, టెండర్ వివరాలు, వర్క్‌ఆర్డర్లు, బిల్లులు, చెల్లింపుల వివరాలను మున్సిపాలిటీ అధికారికంగా వెల్లడిస్తుందా..?

# 'విజన్ ఆంధ్ర' కథనంపై కదిలిన రెవెన్యూ శాఖ!

## ప్రభుత్వ భూమిలో నిర్మాణమంటూ వచ్చిన ఫిర్యాదుపై నోటీసులు

- 329 సర్వే నంబర్‌లో నిర్మాణదారులకు నోటీసుల జారీ
- 309, 313, 316లో అనుమతులు.. 329లో నిర్మాణమంటూ ఫిర్యాదులు
- ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు: ఎమ్మార్వో

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర): 'అనుమతి ఒక సర్వే నంబర్‌లో.. నిర్మాణం మరో సర్వే నంబర్‌లోనా?' అనే శీర్షికతో సోమవారం 'విజన్ ఆంధ్ర'లో ప్రచురితమైన వార్తా కథనంపై రెవెన్యూ శాఖ స్పందించింది. కథనం ప్రచురితమైన మరుసటి రోజే 329 సర్వే నంబర్‌లో నిర్మాణం చేపడుతున్న వారికి నోటీసులు జారీ చేసినట్లు ఎమ్మార్వో వెల్లడించారు. ప్రభుత్వ భూమికి సంబంధించిన ఫిర్యాదుపై అధికారులు పరిశీలన చేపట్టినట్లు తెలిపారు.

**కథనంపై వెంటనే స్పందన**

కుత్బుల్లాపూర్ పరిధిలోని 309, 313, 316 సర్వే నంబర్లకు నిర్మాణ అనుమతులు ఉన్నప్పటికీ.. 329 సర్వే నంబర్‌లో నిర్మాణం చేపడుతున్నారంటూ ఫిర్యాదులు వచ్చిన విషయం తెలిసిందే. 329 సర్వే నంబర్ ప్రభుత్వ భూమికి సంబంధించినదని ఫిర్యాదుల్లో పేర్కొనడంతో ఈ అంశంపై 'విజన్ ఆంధ్ర' వార్తా కథనం ప్రచురించింది. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు మరుసటి రోజే సంబంధిత నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

**329 సర్వే నంబర్‌పై నోటీసులు**

329 సర్వే నంబర్‌లో జరుగుతున్న నిర్మాణానికి సంబంధించి భూమిపై హక్కులు, నిర్మాణ అనుమతులు, సర్వే వివరాలు, సంబంధిత పత్రాలను సమర్పించి వివరణ ఇవ్వాలని నోటీసుల్లో కోరినట్లు తెలిసింది. నిర్మాణానికి అనుమతులు ఏ సర్వే నంబర్‌కు మంజూరయ్యాయి? వాస్తవంగా నిర్మాణం జరుగుతున్న స్థలం ఏ సర్వే నంబర్‌లో ఉంది? అనే అంశాలపై అధికారులు పరిశీలన చేపట్టనున్నారు.

**అనుమతులు ఓ చోట.. నిర్మాణం మరోచోటా?**

309, 313, 316 సర్వే నంబర్లకు సంబంధించిన నిర్మాణ అనుమతులు, 329 సర్వే నంబర్‌లో నిర్మాణం జరుగుతోందంటూ వచ్చిన ఫిర్యాదు మధ్య ఉన్న వ్యత్యాసం ప్రస్తుతం ప్రధాన అంశంగా మారింది. అనుమతుల్లో పేర్కొన్న స్థలం, ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న స్థలం ఒకటేనా? సర్వే నంబర్లలో ఏమైనా తేడా ఉందా? అనే అంశాలపై రెవెన్యూ రికార్డులను అధికారులు పరిశీలించాల్సి ఉంది. అవసరమైతే క్షేత్రస్థాయిలో స్థలాన్ని పరిశీలించి రెవెన్యూ రికార్డులు, సర్వే వివరాలు, నిర్మాణ అనుమతులను సరిపోల్చే అవకాశం ఉంది.



విజన్ ఆంధ్ర

అనుమతి ఒక సర్వే నంబర్‌లో.. నిర్మాణం మరో సర్వే నంబర్‌లోనా?

ఈ పరిశీలన అనంతరమే ఫిర్యాదులోని అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.


**'ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు'**

ఈ వ్యవహారంపై 'విజన్ ఆంధ్ర' ప్రతినిధి ఎమ్మార్వోకు ఫోన్ చేసి వివరణ కోరగా, నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసిన మాట వాస్తవమేనని తెలిపారు. అయితే నోటీసుల ప్రతులను మీడియాకు పంపే అధికారం తమకు లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎమ్మార్వో హెచ్చరించారు. రికార్డుల పరిశీలనలో ప్రభుత్వ భూమిలో ఆక్రమణ లేదా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**నోటీసుల తర్వాత ఏం జరుగుతుందో?**

ప్రస్తుతం ఈ వ్యవహారం నోటీసుల దశలోనే ఉంది. సంబంధిత నిర్మాణదారులు సమర్పించే వివరణ, వారు చూపించే పత్రాలు, రెవెన్యూ రికార్డుల పరిశీలన, అవసరమైతే క్షేత్రస్థాయి తనిఖీ అనంతరం వాస్తవ పరిస్థితి తేలనుంది. 329 సర్వే నంబర్ భూమి స్వరూపం ఏమిటి? నిర్మాణానికి సంబంధించిన అనుమతులు అదే స్థలానికి ఉన్నాయా? 309, 313, 316 సర్వే నంబర్లకు ఉన్న అనుమతులతో 329లో నిర్మాణం చేపడుతున్నారన్న ఫిర్యాదులో వాస్తవమెంత? అనే అంశాలపై రెవెన్యూ శాఖ చేపట్టే తదుపరి చర్యలపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది.

# యూత్ ఫైర్ ఆన్ సిగరెట్!!




- పొగ తాగుతున్న భవిష్యత్తు
- పెద్దపల్లి కేఫ్‌లలో పెడదారి
- యువతే టార్గెట్...కాఫీ ముసుగులో కీడు
- పరదాల మాటున ఏం జరుగుతోంది?
- నిబంధనలకు తూట్లు
- కేఫ్‌లపై నిఘా ఏది?
- తనిఖీలు, చర్యలు ఎప్పుడు?

*కాఫీ,టీ కప్పుల ముసుగులో కరిగిపోతున్న లేత జీవితాలపై... చదువుకోవాల్సిన చేతుల్లో సిగరెట్లు పెడుతున్న మాయదారి కేఫ్‌లపై...తరతరాల భవిష్యత్తును కాపాడుకోవడానికి పౌర సమాజం గళమెత్తాల్సిన చారిత్రక బాధ్యతపై "విజన్ ఆంధ్ర" స్పెషల్ స్టోరీ*

**పెద్దపల్లి బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 22 (విజన్ ఆంధ్ర):**

అప్పుడే మీసాలు మొలుస్తున్న పెదవుల మధ్య సిగరెట్ వెలుగుతోంది. కన్నతండ్రి కష్టపడి కట్టించిన ఫీజులతో కాలేజీకి వెళ్లే యువత, ఇప్పుడు కాఫీ,టీ కప్పుల ముసుగులో కీడును కొనితెచ్చుకుంటోంది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిశ్శబ్దంగా జరుగుతున్న ఈ విష సంస్కృతిపై సమాజంలో తీవ్ర ఆందోళన కనిపిస్తోంది. తమ పిల్లల భవిష్యత్తుతో ఆడుకోవద్దు అంటూ అగ్గి మీద గుగ్గిలమవుతోంది తల్లిదండ్రుల లోకం.

**ఆకర్షణీయమైన ఏర్పాట్లు.. అసలు ఉచ్చు!**

విద్యార్థులే టార్గెట్‌గా వెలుస్తున్న కొన్ని కేఫ్‌లు, ఇప్పుడు యువతకు వ్యసన కేంద్రాలుగా మారుతున్నాయి. ఫ్యాన్సీ ఫెసిలిటీస్‌లి చక్కటి రూమ్‌లు, ప్రైవేట్ క్యాబిన్లు, సాఫ్ట్ మ్యూజిక్, చైర్లు, అంటూ యువతను ఆకర్షిస్తున్నారు. స్వేచ్ఛ పేరుతో వినాశనంలి చదువుకోవాల్సిన వయసులో, ఉత్సాహంగా ఉండాల్సిన వేళ.. కేఫ్ నిర్వాహకులు అందిస్తున్న ఈ విలాసవంతమైన వాతావరణం లేత




మనసులను తప్పుదోవ పట్టిస్తోంది.

**మొథకానికి అలవాటు**

కాఫీ, టీ లతో మొదలయ్యే సరదా, క్రమంగా నికోటిన్ పొగలకు, ఆపై ప్రమాదకర వ్యసనాలకు బాటలు వేస్తోంది.

**నిద్రమత్తులో యంత్రాంగం..?**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన సంస్కృతి పేరుతో జరుగుతున్న ఈ సామాజిక అపచారం అధికారులకు కనిపించడం లేదా? నిబంధనలకు విరుద్ధంగా కాలేజీల సమీపంలోనే ఇలాంటి కేంద్రాలు పుట్టగొడుగులా పుట్టుకొస్తున్నా, సంబంధిత శాఖల అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. మా తోటివారే కొందరు ఈ వ్యసనాల బారినపడి జీవితాన్ని నాశనం చేసుకుంటుంటే గుండె తరుక్కుపోతోంది. చదువుకోవాల్సిన చేతుల్లో సిగరెట్లు పెడుతున్న ఈ మాయదారి కేఫ్‌ల ఆట కట్టించాల్సిందే అని కొందరు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆక్రందనలో అంతులేని ఆవేదన ఉంది.

**సమాజానికి, యువత భవిష్యత్తుపై హెచ్చరిక**

ఇప్పటికైనా అధికార యంత్రాంగం 'లైట్' తీసుకునే ధోరణిని వీడాలి. తనిఖీలు ఎప్పుడు? చర్యలు ఎప్పుడూ? కేవలం నామమాత్రపు తూతూ మంత్రపు సోదాలు కాకుండా, నిబంధనలు ఉల్లంఘించే కేఫ్‌ల లైసెన్సులు రద్దు చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే, యువ సమాజం పొగ మత్తులో బూడిద అయ్యే ప్రమాదం పొంచి ఉంది.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.